RNI.No.TELTEL/2013/52694
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA.L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 || సంచిక : 205 || ఆదిలాబాద్ || గురువారం, డిసెంబర్ 04, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## మంత్రి కొండా సురేఖ తో టీటీడీ చైర్మన్ భేటీ

హైదరాబాద్ (డిసెంబర్ 03)...రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బుధవారం భేటీ అయ్యారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ లో గల మంత్రి సురేఖ నివాసంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.



## రాహుల్, ప్రియాంకలతో సీఎం భేటి

న్యూ ఢిల్లీ (డిసెంబరు 03)... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో రాష్ట్ర భేటీ అయ్యారు. హైదరాబాద్?లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్? గ్లోబల్? సమ్మిట్?కు రావాలంటూ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్? 2047 విజన్? డాక్యుమెంట్? గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ భేటీలో ఉన్నారు.




### కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను

# రెండేళ్లలో పునర్నిర్మించాం

- కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేళ్లలో పునర్నిర్మించాం
- భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల మార్పులు
- 2. 29 కోట్ల సర్వే నెంబర్లకు భూధార్ నెంబర్ కేటాయింపునకు చర్యలు
- 373 నక్షా గ్రామాల్లో రీసర్వేకు సన్నాహాలు
- వచ్చే జనవరి నాటికి మూడు శాఖల సమాచారంతో ప్రత్యేక యాప్
- అక్రమాలపై రెండు జిల్లాలో సాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్
- భూ సమస్యలపై త్వరలో ట్రిబ్యునల్స్ ఏర్పాటు
- ఒకే గొడుగు కిందకు ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్
- హిల్ట్ పాలసీపై బి ఆర్ ఎస్ ద్వంద్వవైఖరి
- ఆనాటి మున్సిపల్ మంత్రి ముడుపులు తీసుకొని ల్యాండ్ కన్వర్షన్ చేశారు*

--రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి





హైదరాబాద్ (డిసెంబరు 03) :- రాష్ట్రంలో రెండేళ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్వహించ ిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాలులోకి తీసుకువస్తామని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా వచ్చిన యాప్‌ను పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఎన్ఎసీ తగు కసరత్తు చేస్తోందని వివరించారు.

రాష్ట్రంలో నక్షాలు లేని 413 గ్రామాల్లో సరిహద్దుల, భూధార్ నెంబర్ల కేటాయింపు వంటి ప్రధాన అంశాలతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయోగాత్మకంగా ఐదు గ్రామాలను ఎంపిక చేసి పని పూర్తి చేశామని ఆయన వివరించారు. ఈ ఐదు గ్రామాలకు భూదార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగిలిన 408 గ్రామాల్లో పట్టణ ప్రాంతాలు మినహా 373 గ్రామాల్లో రెండవ విడత కింద సర్వే నిర్వహిస్తామన్నారు. మూడవ విడతగా అన్నిజిల్లాల్లోనూ జిల్లాకు 70 గ్రామాలను ఎంపిక చేసి భూదార్ కార్డులు అందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇంతవరకు భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో అర్హత కలిగిన వాటిని జనవరి నెలాఖరు కల్లా పరిష్కరిస్తామని, ఆ తర్వాత ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాం నుంచి చోటుచేసుకున్న అక్రమాలను వెలికితీసేందుకు గాను ఇంతవరకు రెండు జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతోందని, వాటి ఫలితాలను గమనించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి అక్రమార్కుల భరతం పడతామని హెచ్చరించారు.

గత పది సంవత్సరాలలో ఆనాటి పాలకుల స్వార్ధపూరిత నిర్ణయాల వల్ల విధ్వంసమైన , కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకంలో రెండేళ్లలో సామాన్యులకు రెవెన్యూ సేవలను చేరువ చేశామని పొంగులేటి తెలిపారు. భూ హక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు ప్రతి పౌరుడికి మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి అమలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ధరణీ దరఖాస్తులకు మోక్షం కల్పించాం. అధికారం చేపట్టిననాటికి 2.45 లక్షల ధరణీ దరఖాసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ తర్వాత మరో నాలుగు లక్షల దరఖ ాస్తులు వచ్చాయి. వీటన్నింటినీ పరిష్కరించి ప్రజల సంతృప్తికి తొలి అడుగు వేశాం. ధరణి పోర్టల్ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకు అప్పగిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ధరణి పోర్టల్ నిర్వహణను టెరాసిస్ అనే విదేశీ సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసికి అప్పగించడం జరిగింది. ఈ నిర్ణయం వల్ల తెలంగాణ రైతుల కోటీ 56 లక్షల ఎకరాల భూమి వివరాలు ఇప్పుడు సురక్షితమైన స్వదేశీ సంస్థ పరిధిలోకి వచ్చాయి.

## వీధి కుక్కల దాడి ఘటనపై స్పందించిన సీఎం

### –మెరుగైన వైద్యం.. తక్షణ సాయం అందించాలని ఆదేశం

హైదరాబాద్ (డిసెంబరు 03)...హైదరాబాద్ లోని హయత్ నగర్ లో మూగ బాలుడు ప్రేమ్ చంద్ పై వీధి కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో ఉన్న ఆయన ఉదయం పేపర్లలో ఈ ఘటన వార్త చూసి చలించిపోయారు. బాలుడి పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సీఎంఓ అధికారులతో మాట్లాడారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాలుడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. కమిషనర్ స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, కుటుంబాన్ని కూడా కలవాలని వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆదేశించారు. వీధికుక్కల దాడులు.. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాల ను దృష్టిలో పెట్టుకొని . . తక్షణం వీధి కుక్కల కట్టడిపై అధికారులు చర్యలు చేపట్టాలని అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

## కడ్తాల్‌లో ప్రమాదం.. మంటల్లో పూర్తిగా దగ్ధమైన కారు

కడ్తాల్ : రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారులో ఇవాళ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మక్తమాదారం గేటు వద్దకు రాగానే ఆ ప్రమాదం జరిగింది. సడెన్‌గా మంటలు వ్యాపించడంతో ఆ కారులో ప్రయాణిస్తున్న నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. తలకొండపల్లి మండలంలోని వెంటాపూర్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న

## తత్కాల్‌లో మరో మార్పు.. కౌంటర్ బుకింగ్స్‌కూ ఓటీపీ



తత్కాల్ టికెట్లకు సంబంధించి రైల్వే శాఖ (Ministry of Railways) మరో మార్పునకు సిద్ధమవుతోంది. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ఇకపై తీసుకునే తత్కాల్ టికెట్లకు వన్‌టైమ్ పాస్‌వర్డ్ (OTP)ని తప్పనిసరి చేయనుంది. తత్కాల్ టికెట్ బుకింగ్‌లో అక్రమాలను అరికట్టడంలో భాగంగా ఈ నిబంధనను అమలు చేయనుంది.రిజర్వేషన్ కౌంటర్ల వద్ద నవంబర్ 17 నుంచి ఓటీపీ ఆధారిత తత్కాల్ టికెట్ బుకింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. తొలుత కొన్ని ట్రైన్లతో మొదలుపెట్టి.. తర్వాత 52 ట్రైన్లకు విస్తరించింది. రాబోయే కొద్ది రోజుల్లో ఈ విధానాన్ని అన్ని రిజర్వేషన్ కార్యాలయాలకు విస్తరించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రైల్వే శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అంటే ఇకపై కౌంటర్ వద్ద రిజర్వేషన్ ఫారమ్ నింపిన తర్వాత బుకింగ్ సమయంలో మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేస్తేనే టికెట్ బుక్ అవుతుందన్నమాట.రైల్వే టికెట్ల విషయంలో ఇటీవల రైల్వేమంత్రిత్వ శాఖ పలు మార్పులు చేపట్టింది. అక్రమాలకు తావులేకుండా అసలైన ప్రయాణికులకు మేలు చేకూర్చేందుకు ఈ మార్పులు తీసుకొచ్చింది. ఇందులో భాగంగా జులై నుంచి ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ ఓటీపీ వెరిఫికేషన్‌ను తప్పనిసరి చేసింది. అక్టోబర్ నుంచి సాధారణ రిజర్వేషన్ టికెట్లకు సైతం తొలి 15 నిమిషాల బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ ఉన్న యూజర్లకు మాత్రమే అవకాశం కల్పిస్తోంది.



**హైదరాబాద్‌లో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి హైదరాబాద్‌లో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్రెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్**

# మోడీజీ.. గ్లోబల్ సమ్మిట్‌కు రండి...

- ప్రధానికి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం
- అభివృద్ధి పనులకు సహకరించాలంటూ విజ్ఞప్తి
- హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతినివ్వాలి
- డిప్యూటీ సీఎం భట్టితో కలిసి పలు అంశాలపై వినతిపత్రాలు




న్యూ ఢిల్లీ (డిసెంబరు 03)...ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌కు రావాలంటూ ప్రధాని మోడీని ప్రత్యేకంగా ఆహ్వానించారు. పార్లమెంట్‌లో ప్రధానితో జరిగిన ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముద్రించిన గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రికను సీఎం ప్రధానికి అందించారు. కేంద్ర ప్రభుత్వం ఎంచుకున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా .. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యంగా తెలంగాణ భవిష్యత్తు సంకల్పంతో ముందుకు సాగుతుందని సీఎం ప్రధానికి వివరించారు. దీనికి అనుగుణంగా అన్ని రంగాల వృద్ధి లక్ష్యాలు, అనుసరించే భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించేలా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. నీతి అయోగ్ సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల నిపుణుల మేథో మథనంతో తయారు చేసిన ఈ విజన్ డాక్యుమెంట్ ను గ్లోబల్ సమ్మిట్ లో ఆవిష్కరించనున్నట్లు సీఎం ప్రధానికి వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని సీఎం ప్రధానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు తగిన అనుమతులు ఇవ్వాలని కోరారు. మొత్తం 162.5 కిలోమీటర్ల పొడవునా విస్తరించే ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అందజేసింది. రూ.43,848 వేల కోట్ల అంచనా వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా చేపట్టేందుకు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్ ఆమోదంతో పాటు ఫైనాన్సియల్ అప్రూవల్ ఇవ్వాలని, దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్ట్ వరకు 12 లేన్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే, హైదరాబాద్ నుంచి బెంగుళూరు హై స్పీడ్ కారిడార్ ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం చేపట్టేలా కేంద్రం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి నిరంతరాయంగా రవాణా సదుపాయం ఉండేలా టైగర్ రిజర్వ్ మీదుగా మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఫోర్ లేన్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదనలను ఆమోదించాలని సీఎం ప్రధానికి వినతిపత్రం అందించారు.

# రెండేళ్ల ప్రజా ప్రభుత్వం ప్రగతి ప్రస్థానం

- ఆరోగ్యతెలంగాణేలక్ష్యంగా....
- ★ పెద్దసంఖ్యలోవైద్యులు,పారామెడికల్ సిబ్బందినియామకం
- ★ వైద్య,నర్సింగ్‌కళాశాలలు,సీట్లసంఖ్య పెంపు
- ★ 2వేలపడకలతోఉస్మానియానూతన ఆసుపత్రినిర్మాణం
- ★ జోరుగాటిమ్స్‌పనులు





హై దరాబాద్: ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం వైద్యారోగ్య శాఖపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రభుత్వాసుపత్రుల్లోని సేవలను బలోపేతం దిశగా పలు కార్యక్రమాలు చేపట్టారు. వాటి ఫలితాలు నేడు కళ్లకు కనిపిస్తున్నాయి. ప్రసవాలకు ఏజెన్సీ ప్రాంత గర్భిణులు ప్రభుత్వాసుపత్రులకు వస్తున్నారు. గర్భిణీలకు అందే వైద్యం నుంచి వృద్ధులకు వచ్చే సమస్యల వరకు ప్రతి రుగ్మతకు ప్రభుత్వాసుపత్రుల్లోనే సేవలు అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు నొక్కిచెప్పారు. ఈ క్రమంలోనే వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది నియామకం, ఆసుపత్రుల నిర్మాణం, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాల సంఖ్యను పెంచడంతో పాటు సీట్లను పెంచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక శ్రద్ధతో జూనియర్ డాకర్ల స్టైఫండ్ పెంపు మొదలు ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు వైద్యారోగ్య రంగాన్ని బలోపేతానికి కృషి చేస్తున్నారు.

★ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచింది. 1375 వైద్య చికిత్సల ధరలను సుమారు 22 నుంచి 25 శాతం వరకూ పెంచడంతో పాటు కొత్తగా 163 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఫలితంగా ఆరోగ్య శ్రీ కింద అందే చికిత్సల సంఖ్య 1835కి పెరగడంతో లక్షలాది మందికి ప్రయోజనం కలిగింది. ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటళ్ల సంఖ్యను క్రమంగా ప్రభుత్వం పెంచుకుంటూ పోతోంది. ములుగు, నారాయణపేట వంటి మారుమూల జిల్లాల్లోనూ ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి వస్తున్నాయి.

★ వైద్యులు... సిబ్బంది పెంపు...

ప్రభుత్వాసుపత్రులున్నా వైద్యులు లేక గతంలో అవి అలంకారప్రాయంగా ఉండేవి. ఆ స్థితిని మర్చి ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫిజియోథెరపిస్టులు, వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ల నియామకాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టంది. మొత్తంగా రెండేళ్ల కాలంలోనే వైద్యారోగ్యశాఖలో 9 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేసింది. మరో ఏడు వేల పైచిలుకు పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

★ వైద్య కళాశాలలు.. నర్సింగ్ కళాశాలలు... పారామెడికల్ కళాశాలలు

రాష్ట్రంలో కొత్తగా 9 ప్రభుత్వ వైద్య కళాశాలలను అందు బాటు లోకి తీసుకొచ్చింది. వీటిలో ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున మొత్తం 450 ఎంబీబీఎస్ సీట్లు రాష్ట్ర విద్యార్థులకు అదనంగా అందుబాటులోకి వచ్చాయి. మొత్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3,690 నుంచి 4,140కి పెరిగింది. ఉస్మానియా, గాంధీ, కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థుల సౌకర్యార్థం కొత్త హాస్టల్ బిల్డింగ్స్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటి నిర్మాణానికి రూ.204.85 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని(హనరోరియం) ప్రభుత్వం 15 శాతం పెంచింది. దేశంలోనే అత్యధిక స్టైఫండ్స్ ఇస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ తొలి అయిదు స్థానాల్లో ఉంది. తెలంగాణలో కొత్తగా 16 నర్సింగ్ కాలేజీలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఒక్కో నర్సింగ్ కాలేజీలో 60 సీట్లు చొప్పున అదనంగా 960 సీట్లు తెలంగాణ బిడ్డలకు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలో నర్సింగ్ కాలేజీల సంఖ్య 21 నుంచి 37కు పెరిగింది.

# భారత్‌తో యుద్ధానికి ఆసిమ్ మునీర్ తహతహ



పాకిస్థాన్ (Pakistan) మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ (India)తో యుద్ధం కోసం పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ (Asim Munir) తహతహలాడుతున్నారని పేర్కొన్నారు. అయితే, తన సోదరుడు మాత్రం పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు చేశారన్నారు.

ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలీమా (Aleema Khan) ఈ వ్యాఖ్యలు చేశారు. మునీర్‌ను ఇస్లామిక్ ఛాందసవాదిగా అభివర్ణించారు. ఇమ్రాన్ (Imran Khan) స్వేచ్ఛావాది అని అన్నారు. ఈ సందర్భంగా మేలో భారత్–పాక్ మధ్య యుద్ధానికి గల కారణం గురించి ప్రశ్న ఎదురవగా.. ఆమె మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఆసిమ్ మునీర్ ఇస్లామిక్ ఛాందసవాది. అందుకే అతడు భారత్‌తో యుద్ధం కోసం ఆరాటపడుతున్నాడు. ఇమ్రాన్‌ఖాన్ పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాలకు ప్రయత్నాలు చేశారు. సందర్భం వచ్చినప్పుడల్లా మునీర్ భారత్‌తో ఘర్షణలకు దిగుతాడు. ఇది భారత్‌తో పాటు దాని మిత్ర దేశాలకు కూడా నష్టమే' అని అన్నారు. ఏకాంత కారాగారవాసంలో ఇమ్రాన్‌ఖాన్‌మాజీ ప్రధాని జైల్లోనే మృతి చెందారంటూ పెద్దఎత్తున ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన మరో సోదరి ఉజ్మా ఖానుమ్ ఇమ్రాన్‌ను మంగళవారం కలిసిన సంగతి తెలిసిందే. సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఇమ్రాన్ జైల్లో సురక్షితంగానే ఉన్నారని, అయితే మానసికంగా వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాను జైలు శిక్ష అనుభవించడానికి ఆసిమ్ మునీర్ కారణమని ఇమ్రాన్ తనతో చెప్పాడని ఉజ్మా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాక్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. పాక్ ప్రజలను అణచివేసేందుకు వాళ్లు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

# ఏమి ఒరగబెట్టారని ఓట్లు అడుగుతున్నారు..?

## కేంద్రం నిధులతోనే పల్లెలు ప్రగతి



**గద్వాల, (వుదయం ప్రతినిధి)**

అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచాయనీ ప్రజలకు ఏమి ఒరగ బెట్టారాని పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడుగుతున్నారని జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు.పల్లెల ప్రగతి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నదని 22 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం పల్లెలకు నయా పైసా కేటాయించలేదని విమర్శించారు.చేసింది ఏమీ లేకుండానే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు ఎమ్మేల్యేలు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలలకే అన్ని రంగాల్లో విఫలం అయిందనిఅన్నారు.ఇంతవరకు ఏ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదని ప్రజల వ్యతిరేక త మూట కట్టుకున్నది అని అన్నారు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు పచ్చి అబద్దాల వాగ్దానాలతో ప్రజల ను మోసం అధికారంలోకి వచ్చి ప్రజలను చేసిందనీ అన్నారు.ప్రజలు 22 నెలలకే విసిగి పోయారని అన్నారు.దానిని బిజెపి పార్టీ కార్యకర్తలు సొమ్ము చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,పల్లెలకు కేటాయించిన నిధులను ప్రజలకు వివరిస్తూ జిల్లాలో అత్యధిక సర్పంచ్ స్థానాలను దక్కించుకోవాలని పిలుపునిచ్చారు.



# బిజ్వారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వై.శైలజ

**గద్వాల, (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజనామినేషన్ దాఖలు చేసి సర్పంచ్ పోటీలో ఉంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజ్వారం గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని జోగులాంబ గద్వాల జిల్లాలోని బిజ్వారం గ్రామాన్ని అన్ని రంగా ల్లో ముందు వరుసలో ఉంచుతానని తెలిపారు తనను గెలిపిస్తే గ్రామ పంచాయతీకి కేటాయించిన నిధుల గురించి గానీ మరే ఇతర విషయాల గురించి గానీ గ్రామ స్తులు అందరితో చర్చించి నిర్ణయం తీసు కుంటానని హామీ ఇస్తున్నానని తెలిపారు బిజ్వారంగ్రామ ప్రజలు మహిళలు యువత అందరూ తనకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. అనంతరం వార్డు మెంబర్ అభ్యర్థులు మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి చెందాలంటే, పెండింగ్లో ఉన్నపనులు పూర్తి కావాలంటే వై.శ్రీనివాస్ రెడ్డి సతీమణి వై.శైలజ అక్కకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజాఎంపీపీ రాజారెడ్డి వై.సత్యా రెడ్డి,కులమతాలకు తీతంగా బిజ్వారం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించడం అభినందనీయం

**మహబూబ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

ఇటీవలే జడ్చర్ల పట్టణంలో జరిగిన కరాటే చాలెంజర్ చాంపియన్ షిప్ లో ఆఫిఫా కౌసర్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించడం అభినందనీయమని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాదీ అన్నారు.

జిల్లా కేంద్రంలోని గ్లోబల్ స్టార్స్ హైస్కూల్లో 5వ తరగతి చదువుతున్న అఫిషా కౌసర్ కటాస్ వైట్ బెల్ట్ లో గ్రాండ్ చాంపియన్షిప్ సాధించిన సందర్భంగా పాఠశాలలో బుధవారం ఘనంగా సన్మానం చేశారు. పూల మాలలు, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా అబ్దుల్ హాదీ మాట్లాడుతూ ఆత్మ విశ్వాసం, ఆత్మ రక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ఎంతోముఖ్యమని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ మౌలానా మహ్మద్ నయీమ్ కౌసర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి కరాటేలో గ్రాండ్ చాంపియన్షిప్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభచాటాలని ఆకాంక్షించారు. విద్యార్థికి కరాటే శిక్షణ అందజేస్తున్న కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు. కార్యక్రమంలో మహ్మద్ అబ్దుల్ ఖుద్దూస్ రషాది, ముఫ్తి మహ్మద్ సమీఖ్ రషాది, కరాటే మాస్టర్ జహంగీర్ పాష ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



# ఎంసీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట (వుదయం ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం సందర్శించారు. ఎన్నికల సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను తనిఖీ చేశారు.

అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి ఎన్నికలతో ముడిపడిన అంశాలకు సంబంధించి ఫోన్ ద్వారా ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని ఆరా తీశారు.



# హాస్టల్ ను సందర్శించినచైల్డ్ వెల్ఫేర్ సహదేవుడు

**గద్వాల (వు దయం ప్రతినిధి)**

గద్వాల జిల్లా ఎస్టీ హాస్టల్ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ సహదేవుడు, డీసీపీయూ కౌన్సిలర్ సురేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్శనలో హాస్టల్లోని మౌలిక వసతులు, ఆహారపు మెనూ, ఆహార నాణ్యత, హాస్టల్ పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలను హాస్టల్ వార్డెన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఫుడ్ పాయిజనింగ్కు గురైన విద్యార్థులను వ్యక్తిగతంగా పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిని తెలుసుకున్నారు. అనంతరం వంటగది, స్టోర్రూమ్ను పరిశీలించి, అక్కడ నమోదైన ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రతను సమగ్రంగా పరిశీలించారు. పిల్లలతో సద్భావంగా మాట్లాడి, వారు తీసుకుంటున్న ఆహారాన్ని కూడా ప్రత్యక్షంగా పరీక్షిస్తూ పిల్లలతో కలిసి టిఫిన్ చేశారు.సందర్శన సందర్భంగా, పిల్లల ఆరోగ్యం, భద్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు ఛైర్పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్, హెల్త్ వర్కర్ ఉన్నారు.



# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి

## మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ క్రికెట్ పోటీలలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సూచించారు.బుధవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడలకు తరలి వెళ్ళారు. అంతకు ముందు అండర్ – 14 క్రికెటర్లు మక్తల్ లోని మంత్రి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మీకు అవసరమైన సదుపాయాలు అన్ని నేను కల్పిస్తానని రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరచాలని తెలిపారు. క్రికెటర్లకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, క్రీడా దుస్తువుల దాత లక్ష్మీనారాయణ, టీం మేనేజర్ విష్ణువర్ధన్, కోచ్ వలియోద్దీన్ పాల్గొన్నారు.



# ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ర్యాలీ

## దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షుడు చంటిబాబు

**గద్వాల (వు దయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ దివ్యాంగులు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లాలోని వివిధ మండలాల నుండిదివ్యాంగులు పాల్గొన్నారు. అలాగే ఈ ర్యాలీ పాత బస్టాండు, గాంధీ చౌక్, రాజీవ్ మార్క్, కొత్త బస్టాండు, కృష్ణవేణి చౌక్ మీదుగా నిర్వహించారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సంద ర్భంగా అధ్యక్షుడు చంటి బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు వికలాంగుల పట్ల చట్టసభలలో అన్ని అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. విద్యా, వైద్యం, నిరుద్యోగిత, జీవనోపాధి, ప్రభుత్వ పథకాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్, కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు. నేడు ప్రపంచంలో 193 దేశాలు వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 ను ప్రతి దేశం కూడా జరుపుకుంటారని తెలిపారు. దివ్యాంగులు అనేవారు సమాజంలో తక్కువ ఏం కాదని, అలాగే సకలాంగులతో, దివ్యాంగులు ఛాలెంజ్ చేస్తూ అన్ని రంగాల లో వికలాంగులు కూడా రాణిస్తున్నారని గుర్తు చేశారు. అలాగే దివ్యాంగులు అనేవారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో, పట్టుదల, శక్తి సామర్థ్యాలతో, సొంతంగా తమ పనులు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల దివ్యాంగులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆత్మవిశ్వాసంతో వైకల్యాన్ని జయించాలి

**మహబూబ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యాన్ని కూడా జయించవచ్చని జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి అన్నారు.

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ అర్బన్ భవిత కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.వైకల్యం అనేది శరీరానికి తప్ప మేధస్సు కాదని,ఎంతోమంది వైకల్యం కలిగి ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు సాధించారని గుర్తు చేశారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల తల్లిదండ్రులు వైకల్యం కలిగిన పిల్లలను ప్రోత్సహించి వారు కూడా సాధారణ పిల్లలవలే చదువుకునేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రానికి వచ్చే ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, సాధారణ పాఠశాలకు వచ్చే వైకల్యం కలిగిన బాలికలకు గర్ల్స్ స్టైఫండ్, ఇతరుల సహాయం తో బడికి వచ్చే వారికి ఎస్కార్ట్ అలవెన్స్, కంటిచూపు తక్కువగా ఉన్న విద్యార్థులకు రీడర్ అలవెన్స్ ఇచ్చి వారు కూడా చదువుకునేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. పూర్తిగా బడికి రాలేని వారికి ఇంటివద్దనే విద్య అందిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచితంగా ఉపకరణాలను అందిస్తూ వారిని రోజు వారి కార్యక్రమాలు చేసుకునేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, మరియు వారి తల్లిదండ్రులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ అర్బన్ మండల విద్యాధికారి లక్ష్మీణ్ సింగ్,ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాసులు,పావని,అశోక్ కుమార్, కృష్ణయ్య ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# అభ్యర్థుల జాబితాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ (వూదయం ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ బుధవారం మహబూబ్ నగర్ రూరల్ మండలం పరిధిలో అల్లీ పూర్ గ్రామ పంచాయతీ క్లస్టర్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపసంహరణ ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థులు తుది జాబితా రూపొందించి తెలుగు వర్ణమాల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న తప్పులు దొరలకుండా చూడాల్సిన బాధ్యత సంబదిత అధికారులపై పొందని ఆమె తెలిపారు



# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

## జిల్లా కలెక్టర్ విజయేంది రాబోయ

**మహబూబ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయ మాట్లాడుతూ నామినేషన్ పత్రాలను పరిశీలించే సందర్భంలో సరియైన, చట్టబద్ధమైన కారణాలు లేకుండా నామినేషన్ పత్రాలను తిరస్కరించరాదని, సరైన కారణం ఉన్నప్పుడే తిరస్కరణ చేపట్టవలసిందని స్పష్టం చేశారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ విషయంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులు స్వయంగా లేదా వారి రాత పూర్వక అధికారం పొందిన ప్రతినిధుల ద్వారా సమర్పించిన ఉపసంహరణ నోటీసులనే పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.ఉపసంహరణకు ఏడవ రోజు సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే గడువు ఉంటుందని, ఉపసంహరణ చేసిన తర్వాత తిరిగి ఉపసంహరణ రద్దు చేసుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు.ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత, పోటీ చేయు అభ్యర్థుల తుది జాబితాను నమూనా పత్రం–9 ప్రకారం రూపొందించవలసి ఉంటుందని సూచించారు.పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తెలుగు వర్ణమాల క్రమంలో నమోదు చేయడం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధన అని, అందుకోసం రిటర్నింగ్ అధికారుల పుస్తకం లోని సూచనలను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని సూచించారు.ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ నవీన్,ట్రైనీ డి.పి.ఓ నిఖిత , మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం అనేది శరీరానికే గాని మనసుకు కాదు

## చట్టాలపై అవగాహన అవసరం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి



**నారాయణపేట**

**టౌన్ (వుదయం ప్రతినిధి)**

జాతీయ న్యాయ సేవ సంస్థ ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంపై రొనాల్డో మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాల ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సును అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించబడుతుంది. మన సమాజంలో దివ్యాంగులకు ఎదురయ్యే సవాళ్లను, వైకల్యాలను మనం అర్థం చేసుకోని వారిని ప్రోత్సహించాలన్నారు. వైకల్యాము అనేది శారీరక, మానసిక, అభిజ్ఞా, లేదా ఇంద్రియ సంబంధితమైనవి కావచ్చు అన్నారు. వైకల్యాలని వారి జీవితాలకు, సామర్థ్యాలకు పరిమితం చేయకూడదన్నారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుందన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరా నిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జన జీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడం, వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరు సమాజ అభివృద్ధిలో భాగం అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి తమ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని, నాటు వైద్యం వద్దు ప్రభుత్వ వైద్యం ముద్దు, అని తెలిపారు. వైకల్యం అడ్డుకోని సామర్థ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. అది జోక్యం చేసుకునే విషయాలపై దృష్టి పెట్టరాదన్నారు.విజయం సాధించడానికి ఖచ్చితమైన మార్గం ఎల్లప్పుడూ ప్రయత్నించాలి అని తెలిపారు. వికలాంగుల పట్ల గౌరవం, సానుభూతి, అవగాహనతో వ్యవహరించాలి అన్నారు.వికలాంగులను ప్రోత్సహించేందుకు మనందరం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయి దివ్యాంగుల ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులని జడ్జి అబినంచించారు. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయని పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, లీగల్ ఎయిడ్ కౌన్సెల్ కే.లక్ష్మిపతి గౌడ్, డాక్టర్.బి.వెంకటయ్య (డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ మేనేజర్) , పాఠశాల ప్రిన్సిపాల్ నాగలక్షి , డిస్ట్రిక్ట్ మిషన్ కోర్డినేటర్ డి నర్సింహులు,ఏ.ఎస్.ఐ ఆంజనేయులు పారాలీగల్ వాలంటీర్లు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్( సిఐటియు)



**గద్వాల (వు దయం ప్రతినిధి)**

రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఈనెల 7,8,9తేదీలలో మూడు రోజుల పాటు సీఐటీయు రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని తెలిపారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి సీఐటీయు రాష్ట్ర మాజీ కార్యదర్శి బివి రాఘవులు, అఖిలభారత అధ్యక్షులు కే. హేమలత, కోశాధికారి ఎం. సాయిబాబా హాజరుకానున్నట్లు తెలిపారు. మొదటి రోజు మెదక్ జిల్లాలోని మార్కెట్ యార్డు నుండి కార్మిక ప్రదర్శన ఉంటుందని, రెండు రోజుల పాటు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సవాళ్ళపై మహాసభలలో సమగ్ర చర్చలు జరుగుతాయని తెలిపారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ రాష్ట్ర మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు, వాటి అమలు కోసం చేసిన పోరాటాలు, చర్చించుకుని భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనట్లు తెలిపారు. పని హక్కు పనికి తగ్గ కనీస వేతనం, ఉపాధికి భద్రత పని ప్రదేశాలలో కనీస సౌకర్యాల కల్పన, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామిక పోరాటాలు కార్మికుని హక్కులని కార్మికుని హక్కులపై కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల పేరుతో అణచివేస్తున్నదని విమర్శించారు. కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధ నిరంకుశ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. దేశంలో పెట్టుబడిదారి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మహాసభలలో సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటాలు చేస్తున్నదని, కార్మిక వర్గ ఉద్యమాలను సహించలేని ప్రభుత్వాలు సీఐటీయు సంఘం పై, నాయకత్వం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధాలు విధిస్తున్నాయని తెలిపారు. నిర్బంధాలు, నియంతృత్వాలతో కార్మిక వర్గ ఉద్యమాన్ని ఆపలేరని రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాల ధ్యేయంగా సిఐటియు నిరంతరం కార్మిక వర్గ పక్షాన ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఘట్టన్న, గ్రామ పంచాయతీ కార్మికుడు హనుమంతు, హమాలీ సంఘం నాయకులు దేవదాస్, శ్రీనివాస్, మున్సిపల్ కార్మికుడు వెంకటన్న, ఆనంద్ పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే ఏదైనా సాధించవచ్చు

## అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ



**గద్వాల, (వు దయం ప్రతినిధి)**

దివ్యాంగులు తమపై తమకు నమ్మకం, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చు అని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ (రెవిన్యూ) అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను పరిష్కరించుకొని గద్వాల ఇండోర్ మైదానంలో మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు (స్థానిక సంస్థలు) తో కలిసి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని, వారి హక్కులను కాపాడేందుకు వివిధ చట్టాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారికి ప్రత్యేక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతినెల చివరి రోజున ఆయా మండలాల్లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, అక్కడ దివ్యాంగుల హక్కుల గురించి కూడా వివరించేలా సంబంధిత తహసీల్దారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో మహిళ వికలాంగ సంఘాలు కూడా ఏర్పాటు చేసి సభ్యుల ఉపాధి నిమిత్తం ప్రత్యేక రుణాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేసే విషయం ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. ప్రతి నెల సదరన్ క్యాంపులకు వచ్చే దివ్యాంగులకు వారి గ్రామాల నుంచి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి సహకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అంతకుముందు పలువురు దివ్యాంగ సేవ సంఘం నేతలు మాట్లాడారు. అనంతరం దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేశారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు దివ్యాంగులను సన్మానించారు. అంతకుముందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గాంధీ చౌక్ నుంచి ఇండోర్ స్టేడియం వరకు నిర్వహించిన ర్యాలీలో దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సునంద, విద్యా శాఖ అధికారిని విజయలక్ష్మి , డివైఎస్ఓ కృష్ణయ్య, డిఆర్డిఏ పీడి శ్రీనివాసులు, డిసిపిఓ నరసింహా, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు శ్రీనివాసులు, లక్ష్మణ స్వామి, జిల్లా దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు చంటిబాబు, బీసమ్మ, లక్ష్మీ కాంతరెడ్డి, నరసింహులు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల సాధికారత లక్ష్యంగా ముందుకు సాగాలి

## జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్

**నారాయణపేట**

**టౌన్ (వుదయం ప్రతినిధి)**

దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం తో జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ( స్కిల్ డెవలప్మెంట్) లో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్/ జిల్లా సంక్షేమ అధికారి సంచిత్ గంగ్వర్ అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

వెనుకబడిన ఈ ప్రాంతంలో జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుంచి అన్ని రంగాల అభివృద్ధి కోసం పని చేస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఇక నుంచి ప్రతినెలా చివరి శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజావాణి తరహాలో దివ్యాంగుల సమస్యలపై వినతులు స్వీకరించడం జరుగుతుందని, దివ్యాంగులు కలెక్టరేట్ కు వచ్చి తమ సమస్యలు తెలిపితే అక్కడే ఉన్న సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కలెక్టర్ భరోసా ఇచ్చారు. చేయాల్సిన పనులు ఇంకా చాలా ఉన్నాయని, ప్రతీ శాఖలో ఉండే పథకాల గురించి వివరిస్తామని చెప్పారు. దివ్యాంగులు తమకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దివ్యాంగుల కోసం కొన్ని ప్రత్యేక పథకాలు ఉన్నాయని, కానీ వాటి గురించి అవగాహన లేకపోవడం వల్ల దివ్యాంగులు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న యూడీఐడీ కార్డులకు గాను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు నుంచి అందరం ప్రతిజ్ఞ తీసుకోవాలన్నారు. దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయనీ వాటిని వినియోగించుకొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సిడిపిఓ జయ, డి ఆర్ డి ఏ, డిపిఎం, ఏ పి డి లు, ఎఫ్ ఆర్ వో సాయి, డీసీపీఓ కరిష్మా, టి డబ్ల్యు ఓ సిబ్బంది భారతి, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నగేష్ గౌడ్, నాయకులు అజీజ్ ఖాన్, కాశప్ప, రాధా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# జైల్లో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నారు..కానీ..!



జైలులో ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగానే ఉన్నారని, అయితే మానసికంగా ఆయన తీవ్ర వేదన అనుభవిస్తున్నారని ఆయన సోదరి ఉజ్మా ఖాన్ వెల్లడించారు. రావల్పిండిలోని అడియాలా జైలులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆమె కలిశారు. సోదరుడ్ని పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇమ్రాన్ ఖాన్ మానసికంగా చాలా ధృఢంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విరుద్ధ పాలనకు వ్యతిరేకంగా ప్రజలకు, అలాగే పీటీఐ పార్టీకి ఆయన సందేశాన్నిచ్చారని తెలిపారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ జైలులో తనను మానసికంగా వేధిస్తున్నారని ఇమ్రాన్ ఖాన్ చెప్పినట్లు ఉజ్మా పేర్కొన్నారని స్థానిక మీడియా వెల్లడించింది. జైలులో తనకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఇమ్రాన్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. అయినప్పటికీ ఆయన మానసిక స్థైర్యం చెక్కుచెదరకుండా ఉందని అన్నారు. ఇమ్రాన్ ఖాన్‌ను చూసేందుకు ఆయన సోదరి ఉజ్మా ఖానుమ్‌కు ఇవాళ అనుమతి లభించడం తెలిసిందే. అంతకు ముందు ఆయనను కలిసేందుకు పార్టీ నేతలకు, కుటుంబ సభ్యులకు అనుమతి లభించకపోవడంతో పీటీఐ నిరసనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, మంగళవారం నాడు ఆయన సోదరిని జైలులోకి అనుమతించారు. పాకిస్థాన్ వార్తా వెబ్‌సైట్ డాన్ కథనం ప్రకారం, ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిని వెల్లడించాలని డిమాండ్ చేస్తూ జైలు ప్రాంగణం వెలుపల పీటీఐ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గుమికూడిన సమయంలో ఉజ్మా జైలులోకి ప్రవేశించారు.

# అడియాల జైలు పరిసరాల్లో 144 సెక్షన్

పాక్‌లోని అడియాల జైలు పరిసర ప్రాంతాల్లో పాక్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఆదేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను విడుదల చేయలంటూ పలు రోజుల నుంచి అడియాల జైలు ఎదుట తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ శ్రేణులు ఆందోళన ఉధృతం చేస్తున్నాయి. తమ నాయకుడి ఆరోగ్య వివరాలు వెల్లడించాలని, సంప్రదింపులకు అనుమతి ఇవ్వాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ సోదరీమణులు అడియాల జైలు వద్దకు వెళ్లి ఆయనను కలువడానికి ప్రయత్నించారు. ఈక్రమంలోని జైలు సిబ్బంది వారితో అనుచితంగా ప్రవర్తించారని సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పీటీఐ కార్యకర్తలు పెద్దయెత్తున అడియాల జైలు వద్దకు భారీగా చేరుకున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేస్తూ బైటాయించారు. దీంతో స్పందించిన పాక్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన మృతి పట్ల వస్తున్న వార్తలు అవాస్తవమని ఓ ప్రకటనలో వెల్లడించింది. సర్కార్ ప్రకటనపై నమ్మకంలేని పీటీఐ శ్రేణులు అడియాల జైలు వద్ద నిరసనలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి నిరసనలకు అనుమతి లేదని, 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించింది.

# వెనిజులాకు విమాన సర్వీసులను పునరుద్ధరిస్తాం



కొలంబియా, వెనిజులాల మధ్య విమాన సర్వీసులను పునరుద్ధరిస్తామని కొలంబియా అధ్యక్షుడు గుస్తావొ పెట్రో మంగళవారం పునరుద్ఘాటించారు. కరేబియన్ సముద్రతీరంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో వెనిజులా, దాని చుట్టుపక్కల గగనతలాన్ని పూర్తిగా మూసివేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ ఆదేశాలను పెట్రో సవాలు చేశారు. ''వెనిజులా వైమానిక ప్రాంతాన్ని మూసివేయడానికి అమెరికాకు హక్కులేదు. తన సొంత విమాన సంస్థలపై ఆధిపత్యాన్ని చెలాయించవచ్చుకానీ.. ప్రపంచంలోని ఇతర సంస్థలకు ఆదేశాలిచ్చే హక్కులేదు. కొలంబియా, వెనిజులాల మధ్య పౌరవిమాన సేవలను పునరుద్ధరిస్తోంది. ఇది చర్చలకు సమయం కానీ.. క్రూరత్వానికి కాదు'' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కమ్యూనిటీ ఆఫ్ లాటిన్ అమెరికా అండ్ కరేబియన్ స్టేట్స్ ' తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న పెట్రో.. అమెరికా అడ్వైజరీని పరిశీలించడానికి, ప్రతి దేశం తన సొంత గగనతల సార్వభౌమత్వాన్ని నిలుపుకుంటుందనే సూత్రానిన సమర్థించడానికి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థను అభ్యర్థిస్తానని పెట్రో పేర్కొన్నారు. మరో దేశ గగనతలాన్ని మూసివేయాలని మరో దేశ అధ్యక్షుడు ఏకపక్షంగా ఆదేశించడం అంతర్జాతీయ చట్టాన్ని దెబ్బతీయడం, సౌర్వభౌమాధికారాన్ని బలహీనపరచడమేనని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ నిబంధనలను గౌరవించాలని, దౌత్య ఉద్రిక్తతను పెంచే ఏకపక్ష చర్యలను నివారించాలని ఆయన అమెరికాను కోరారు. కొలంబియా రవాణా మంత్రి ఫెర్నాండా రోజాస్ మాంటిల్లా కూడా అమెరికా ఆదేశాలను ఖండించారు.

# రెండు దశల్లో 'జన గణన'

న్యూఢిల్లీ : దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2026 ఏప్రిల్ %-% సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన జరుగుతుందని మంగళవారం లోక్‌సభకు తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, హౌం వ్యవహారాల సహాయమంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానమిస్తూ జనగణన గురించి తెలిపారు. జనగణన మొదటి దశలో హౌస్ లిస్టింగ్, సెన్సెస్, రెండో దశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. 'మొదటి దశ జన గణన 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. అయితే ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్ నిర్వహణ ఉంటుందని' నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. ''2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో రెండో దశ జనగణన జరుగుతుంది. అయితే లద్దాక్, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పబడే నాన్-సింక్రోనస్ ప్రాంతాల్లో జనగణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 1 మధ్య జరుగుతుంది'' అని నిత్యానంద్ రాయ్ లోక్‌సభకు తెలిపారు. అయితే ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్టు మంత్రి చెప్పారు. మన దేశంలో జనగణనకు 150 ఏండ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాల ఆధారంగా తదుపరి జన గణనకు పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు.

# అత్యంత విషమంగా బంగ్లా మాజీ ప్రధాని ఖాలిదా జియా ఆరోగ్యం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ జాతీయ పార్టీ చైర్‌పర్సన్ బేగం ఖలీదా జియా (80) ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. ఛాతీలో తీవ్ర ఇన్‌ఫెక్షన్ కారణంగా గుండె, ఊపిరితిత్తులపై ప్రభావం పడటంతో ప్రస్తుతం ఆమెను వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఈ పరిస్థితిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆమెకు అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా ఎన్నికైన ఖలీదా జియా ఆ తర్వాత కూడా రెండుసార్లు ప్రధాని అయ్యారు. ఇలా మొత్తంగా ఆమె మూడుసార్లు బంగ్లాదేశ్‌కు ప్రధాన మంత్రిగా పని చేసి చరిత్ర సృష్టించారు. అయితే గత నెల నవంబర్ 23వ తేదీన ఖలీదా జియా అస్వస్థతకు గురయ్యారు. విషయం గుర్తించిన ఆమె కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను.. ఢాకాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అయితే చేరిన నాలుగు రోజుల తర్వాత ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో కరోనరీ కేర్ యూనిట్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు గుండె, ఊపిరితిత్తులకు సోకిన ఇన్‌ఫెక్షన్ కారణంగా పరిస్థితి విషమించడంతో సోమవారం వెంటిలేటర్‌పై ఉంచినట్లు బీఎన్‌పీ నేతలు తెలిపారు. ఖలీదా జియాకు స్థానిక వైద్యులతో పాటు అంతర్జాతీయ వైద్య నిపుణులు కూడా చికిత్స అంది స్తూ.. ఆమె ఆరోగ్య పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఖలీదా జియా కొన్నేళ్లుగా కాలేయం, మూత్రపిండాల సమస్యలు, మధు మేహం, కీళ్లనొప్పులు, కంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఇటీవలే అధునాతన చికిత్స కోసం నాలుగు నెలలు లండన్‌లో ఉండి.. మే 6వ తేదీనే ఆమె ఢాకాకు తిరిగి వచ్చారు. బీఎన్‌పీ నేతలు మాట్లాడుతూ.. ఖలీదా జియా ఆరోగ్యం ఏమాత్రం మెరుగుపడలేదని, చికిత్సలో వైద్యులు దాదాపు అన్ని అవకాశాలను వినియోగించుకున్నారని తెలిపారు. ''ఆమె పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఇప్పుడుయావత్ దేశం ప్రార్థించడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు'' అని బీఎన్‌పీ వైస్-ఛైర్మన్ అహ్మద్ ఆజామ్ ఖాన్ పేర్కొ న్నారు. ఆదివారం నాటికి కూడా ఆమె పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదని సీనియర్ జాయింట్ సెక్రటరీ జనరల్ రుహుల్ కబీర్ రిజ్వి తెలిపారు.

# ట్రంప్ ఎమ్ఆర్ఐ ఫలితాలను విడుదల చేసిన వైట్‌హౌస్ డాక్టర్



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై నెలకొన్న తీవ్ర అనుమానాలకు వైట్‌హౌస్ అధికారికంగా తెరదించింది. 79 ఏళ్ల వయసు కల్గిన ట్రంప్ ఆరోగ్యం 'పరిపూర్ణంగా అద్భుతంగా' ఉన్నట్లు వైట్‌హౌస్ ఫిజీషియన్, డాక్టర్ కెప్టెన్ సీన్ బార్బాబెల్లా తెలిపారు. ఎమ్ఆర్ఐ స్కానింగ్ నివేదిక చూసిన ఆయన.. ట్రంప్‌కు ఎలాంటి అనారోగ్యమూ లేదని.. ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని ప్రకటించారు. ముఖ్యంగా డెమోక్రాట్లు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ తాజా వైద్య ఫలితాలు కీలకంగా మారాయి. ట్రంప్ వయసున్న వ్యక్తుల్లో సాధారణంగా కార్డియోవాస్కులర్ (గుండె), ఉదర సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున. గత అక్టోబర్‌లో ఆయనకు సమగ్రమైన ఎంఆర్ఐ పరీక్ష నిర్వహించినట్లు డాక్టర్ బార్బాబెల్లా వెల్లడించారు. ఈ పరీక్ష ఫలితాలను ఇప్పుడు విడుదల చేశారు. ట్రంప్ గుండె పనితీరు భేషుగ్గా ఉందని.. ధమనుల్లో రక్త ప్రసరణ ఎటువంటి వైపరీత్యాలు లేకుండా సరిగ్గా జరుగుతోందని స్పష్టం చేశారు. అధ్యక్షుడి గుండె బలంగానే ఉందని.. ఆయన కార్డియోవాస్కులర్ సిస్టమ్ అద్భుతంగా పనిచేస్తోందని డాక్టర్ నివేదికలో పేర్కొన్నారు. ట్రంప్ గుండె, ఉదర భాగాల ఎమ్ఆర్ఐ ఫలితాలు సాధారణంగానే ఉన్నట్లు బార్బాబెల్లా ధృవీకరించారు. ఆరోగ్యంపై వస్తున్న ఊహాగానాలకు ఈ నివేదిక పూర్తి విరామం ఇస్తుందని వైట్‌హౌస్ భావిస్తోంది. ట్రంప్ ఆరోగ్యంపై డెమోక్రాట్లు గత కొంతకాలంగా తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అతడి ఆరోగ్య పరిస్థితిపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ.. మిన్నసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ వంటివారు ఆయన స్కాన్ నివేదికను విడుదల చేయాలని బహిరంగంగా డిమాండ్ చేశారు. ఈ ఒత్తిడి నేపథ్యంలోనే వైట్‌హౌస్ ఫిజీషియన్ తాజా ఫలితాలను రిలీజ్ చేశారు. అక్టోబర్‌లో జరిగిన స్కానింగ్ నివేదికల గురించి ప్రస్తావించగా.. ట్రంప్ ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకేమీ అభ్యంతరం లేదని పేర్కొన్న ట్రంప్.. తన శరీరంపై ఏ భాగానికి ఎమ్ఆర్ఐ చేశారని ఒక రిపోర్టర్ ప్రశ్నించగా... ''అది దేని గురించో తెలియదు. కానీ ఎమ్ఆర్ఐ చేశారు. అయితే అది మాత్రం బ్రెయిన్ కోసం కాదు'' అని నవ్వుతూ బదులిచ్చారు.

# శ్రీలంకకు గడువు ముగిసిన సహాయక సామగ్రిని పంపిన పాక్




తీవ్ర తుపాను వరదలతో విలవిలలాడుతున్న శ్రీలంకకు పాకిస్థాన్ పంపుతున్న సహాయక సామగ్రిపై సోషల్ మీడియాలో తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసరంగా పంపిన రిలీఫ్ మెటీరియల్స్ (సహాయక వస్తువులు) గడువు ముగిసినవని ఓ యూజర్ ఆరోపించడం అంతర్జాతీయ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ముఖ్యంగా ఇదే నిజమంటూ అతడు ఆధారాలతో సహా చూపించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. వాటిని చూసి ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. ఒక సోషల్ మీడియా యూజర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీలంకకు పంపుతున్న రిలీఫ్ మెటీరియల్స్ కాలపరిమితి ముగిసినట్లు తాము గమనించామని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన ఫొటోను కూడా షేర్ చేశారు. అందులో నిత్యావసర సరుకుల తయారీ తేదీ 2022 కాగా.. 2024 అక్టోబర్ నెలకే ముగిసినట్లు ఉంది. వాటిని రౌండ్ మార్కు చేసి మరీ.. సదరు యూజర్ అందరికీ సులువుగా కనిపించేలా చూపించాడు. అంతేకాకుండా ఆ బస్తాలపై పాకిస్థాన్ తయారు చేసినట్లుగా కూడా ఉంది. ఇది చూసిన ప్రతీ ఒక్కరూ పాకిస్థాన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాణాలు కాపాడేందుకు సాయంగా పంపుతున్న ఈ ఆహార పదార్థాలు, ఔషధాలు.. గడువు ముగిసినవి కావడంతో తమ ప్రాణాలకే ప్రమాదం అని వెల్లడిస్తున్నారు. మానవతా సాయం అందించే విషయంలో ఈ రకమైన నిర్లక్ష్యం అమానవీయం అని నెటిజన్లు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణల విషయంలో పాకిస్థాన్ ప్రభుత్వం లేదా శ్రీలంకలోని భారత రాయబార కార్యాలయం నుంచి ఇంకా ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. కానీ ఈ ఘటనపై పాక్ వెంటనే స్పందించాలని నెటిజెన్లు డిమాండ్ చేస్తున్నారు.

# కరూర్ తొక్కిసలాట కేసు సీబీఐ విచారణను రద్దు చేయండి

న్యూఢిల్లీ : కరూర్ తొక్కిసలాట కేసు విచారణను సీబీఐకు అప్పగించడాన్ని తమిళనాడు ప్రభుత్వం వ్యతిరేకించింది. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేయాలని సుప్రీంకోర్టును మంగళవారం కోరింది. రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసు విచారణను కొనసాగించడానికి అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ కేసును సీబీఐకి అప్పగించడానికి, లేదా రాష్ట్ర పోలీసులను అనుమానించడానికి ఒక్క కారణం లేదని తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో సినీనటుడు, టీవీకే అధ్యక్షులు విజరు రాజకీయ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ కోసం మద్రాస్ హైకోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని కూడా ఏర్పాటు చేసింది. అయితే ఈ దర్యాప్తు బృందాన్ని సిట్‌ను రద్దు చేయాలని, సీబీఐ చేత ఈ కేసు విచారణను జరిపించాలని టీవీకే జనరల్ సెక్రటరీ ఆదవ్ అర్జున, బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు జివిఎస్ మణి, మరికొంతమంది స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని విచారించిన సుప్రీంకోర్టు అక్టోబర్ 13న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఈ కేసును విచారణను సిబిఐకి అప్పగించాలని ఆదేశించింది. అయితే ఈ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఆదవ్ అర్జున, ఇతరులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ నిజానికి విచారణకు అర్హమైదని కాదనీ, ఇందులో అన్ని ఆధారాలు లేని ఆరోపణలు ఉన్నాయని విమర్శించింది. ఈ కేసులో రాష్ట్ర పోలీసుల దర్యాప్తు సక్రమంగా కొనసాగుతోందని, ఎలాంటి దురుద్దేశాలు, పక్షపాతాలు లేవని అఫిడవిట్‌లో తమిళనాడు ప్రభుత్వం పేర్కొంది.

# నిజమైన పౌరులకు వేధింపులా!




న్యూఢిల్లీ : బీహార్‌తో ప్రారంభించి దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్)ను చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 24న ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ ఆదేశాలకు సంబంధించిన ముసాయిదాపై ఎన్నికల కమిషనర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నోట్ పెట్టారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక తెలియజేసింది. 'నిజమైన ఓటర్లు/పౌరులు%*%ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వికలాంగులు, పేదలు, ఇతర బలహీన గ్రూపులు తాము వేధింపులకు గురవుతామేమోనని భావించకూడదు. వారికి సౌకర్యవంతంగా ఉండాలి' అని సంధు ముసాయిదా ఆదేశాల ఫైలుపై రాశారు. ప్రస్తుతం ఓటర్లుగా ఉన్న వారందరూ ఎన్యూమరేషన్ పత్రాలు పూర్తి చేయాలని, కొన్ని వర్గాల వారు తమ అర్హతను నిరూపించుకోవడానికి అదనపు పత్రాలు సమర్పించాలని ఎన్నికల సంఘం నిర్దేశించడాన్ని దృష్టిలో పెట్టుకొని సంధు ఈ నోట్ పెట్టారని తెలుస్తోంది. చివరికి ఆ ఫైలుపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సంతకం చేశారు. ఆదేశాలను అత్యవసరంగా జారీ చేయాల్సి ఉన్నందున ముసాయిదా ఆర్డర్‌ను అదేరోజు వాట్సప్‌లో ఆమోదించారు. జూన్ 24న తుది ఆదేశాలను బహిర్గతం చేసినప్పుడు అందులో ఓ సవరణను చేర్చారు. ముసాయిదా ఆదేశాలలో సర్‌ను పౌరసత్వ చట్టంతో ముడి పెట్టారు. అయితే తుది ఆదేశాలలో పౌరసత్వ చట్టం ప్రస్తావన తేలేదు. 2003లో ఆమోదించిన సవరణను 2004 నుంచి వర్తింపజేశారు. సంధు వ్యక్తం చేసిన ఆందోళనను పరిగణనలోకి తీసుకొని తుది ఆదేశాలు జారీ చేశారని అర్థమవుతోంది. ఆయన లేవనెత్తిన అంశాన్ని తుది ఆదేశాలలోని 13వ పారాగ్రాఫ్‌లో చేర్చారు. అయితే అందుకు ఆయనే కారకుడని చెప్పలేదు.

# ప్రతి పౌరుడినీ అనుమానంలోకి నెడుతున్నారు!

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ ఇటీవల చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను సుప్రీం కోర్టు మంగళవారం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది ఎ.ఎం.సింఘ్వి వాదనలు వినిపిస్తూ, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(3) కింద నిర్వహించే ప్రత్యేక సవరణలు అనేవి ఎవరికి వారికి వ్యక్తిగతంగా వుండాలి తప్పితే సామూహికంగా చేపట్టరాదని అన్నారు. అయినా వలస అనేది మానవుల లక్షణమని, దాన్ని సర్‌కు ఒక ప్రాతిపదికగా వాడుకోరాదని అన్నారు. పైగా సర్ పక్రియ పౌరులను 'ఊహాజనిత పౌరసత్వ జాబితా'లో వుంచుతోందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికింద ఈ దేశంలో నివసించే ప్రతి పౌరుడూ తాను నిజంగా భారతీయ పౌరుడినే అని నిరూపించుకోవాల్సి వుంటుందని అన్నారు. ముందస్తు నోటీసులేవీ పంపకుండానే ఒక పౌరుడిని 'గెస్ట్ లిస్ట్'లో పెడుతోందని అన్నారు. ఎన్నికల కమిషన్ తనకు తానుగా పౌరసత్వాన్ని పరిశీలించే అధికారాన్ని తీసుకుందని అన్నారు. ఈ నేపథ్యంలో జస్టిస్ బాగ్చి జోక్యం చేసుకుంటూ, ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 25 కింద పేర్కొన్న పద్ధతిలో సర్‌ను కచ్చితంగా నిర్వహించాలని ఏమైనా చట్టబద్ధమైన నిబంధనలు వున్నాయా లేదా మన అవసరాలు లేదా కారణాల ప్రాతిపదికన సర్ నిర్వహణకు ఈసీ చర్యలు తీసుకోవచ్చా అని ప్రశ్నించారు. వేగంగా పెరిగిపోతున్న పట్టణీకరణ, తరచుగా వలసలు వెళ్ళిపోవడం వల్లనే సర్ నిర్వహించాల్సిన పరిస్థితులు వచ్చాయని ఈసీ చెబుతోందని, కానీ ఇవన్నీ సర్వసాధారణమైనవని అన్నారు. వలసలనేవి మానవ జీవితంలో అత్యంత సాధారణమైన అంశమన్నారు. పైగా భారతదేశంలో ఎక్కడ గ్రామీణ ప్రాంతం ముగుస్తుందో, ఎక్కడ పట్టణ ప్రాంతం ప్రారంభమవుతుందో మనకు తెలియదని అన్నారు. ఇటువంటి అంశాన్ని సర్‌కు ప్రాతిపదికగా చేయలేమన్నారు.

# కొండగట్టు అగ్ని ప్రమాదంపై ఎన్‌హెచ్ఆర్‌సి లో ఫిర్యాదు



న్యూఢిల్లీ: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో జరిగిన అగ్ని ప్రమాదంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)లో ఫిర్యాదు దాఖలైంది. ఈ ఘటనలో తెలంగాణ ప్రభుత్వం, అగ్ని మాపకశాఖ నిర్లక్ష్యమే కారణమని మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని మంగళవారం ఫిర్యాదు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి దాదాపు 30 దుకాణాల్లో ప్లాస్టిక్ ఆటవస్తువులు, బొమ్మలు ఇతర సామగ్రి కాలిపోయాయని పేర్కొన్నారు. ఈ ఘటన తీవ్రతరం కావడానికి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం, అగ్నిమాపక శాఖ జాప్యమే కారణమని అన్నారు. తొలి షాపులో మంటలు ప్రారంభం కాగానే ఫైర్ స్టేషన్‌కు బాధితులు కాల్ చేశారని, కానీ రెండు ఫైరింజన్లు సకాలంలో రాలేదని, దూర ప్రాంతం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చే సరికి భారీ నష్టం జరిగిందని ఫిర్యాదులో వివరించారు. అందువల్ల బాధితులకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాత్కాలిక పరిహారం ఇవ్వాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌ను ఆదేశించాలని కోరారు. అలాగే.. జగిత్యాల జిల్లాకు ఫైర్ స్టేషన్, ఫైర్ ఇంజిన్, సిబ్బందిని కేటాయించాలని అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్ ను కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ త్వరలో విచారణ చేపట్టనున్నట్టు రామారావు తెలిపారు.

## భారత్ ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందని పాకిస్థాన్ ఆరోపణ ఖండించిన భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ



న్యూఢిల్లీ : శ్రీలంకకు మానవతా సహాయం అందజేస్తున్న పాకిస్థాన్ విమానాలకు భారత ప్రభుత్వం ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ నిరాకరించిందన్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ విదేశాంగ శాఖ కార్యాలయం విడుదల చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉందని, భారత్‌పై వ్యతిరేకతను వ్యాప్తి చేయడానికి, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడానికి చేస్తున్న మరో ప్రయత్నమని భారత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియాతో మాట్లాడారు.ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్‌పై పాకిస్థాన్ చేసిన ప్రకటన గురించి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు జైశ్వాల్ సమాధానమిస్తూ, పాకిస్థాన్ చేసిన అభ్యర్థనను భారత్ త్వరగా పరిశీలించి, ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసిందని వెల్లడించారు. పాకిస్థాన్ చేసిన ప్రకటనను ఆయన తీవ్రంగా ఖండించారు. పాక్ వాదనను ఆయన పూర్తిగా తిరస్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు.శ్రీలంకకు మానవతా సహాయం తీసుకువెళుతున్న పాకిస్థానీ విమానాలకు ఓవర్ ఫ్లైట్ క్లియరెన్స్ కోసం డిసెంబర్ 01న మధ్యాహ్నం 1.00 గంటలకు ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌కు దరఖాస్తు అందిందని తెలిపారు. మానవతా సహాయం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వం అదే రోజున అభ్యర్థనను వేగంగా పరిశీలించి అనుమతిని మంజూరు చేసిందని పేర్కొన్నారు. అదేరోజు సాయంత్రం 4.30 గంటలకు ఓవర్ ఫ్లైట్ అనుమతిని మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రజలకు సహాయం చేయడానికి భారతదేశం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు.

## వృదయం సంపాదకీయం

# బ్యాంకుల విలీనం అవసరమా?

కేంద్ర ప్రభుత్వం పెద్ద ప్లాన్‌తో ముందుకు వెళ్తోంది. మోడీ సర్కార్ ఒక ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ బ్యాంకు ఏకీకరణ ప్రణాళికపై పని చేస్తోంది. దీనివల్ల ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల సంఖ్య 2027 ఆర్థిక సంవత్సరానికి 12 నుంచి కేవలం నాలుగుకు తగ్గవచ్చు. ఇందుకు 2027 మార్చి 31ని డెడ్‌లైన్‌గా ఫిక్స్ చేసినట్లు సమాచారం.. దేశంలోని నాలుగు ప్రధాన బ్యాంకులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా కాగా, నాల్గవది కెనరా – యూనియన్ బ్యాంక్ విలీనం ద్వారా ఏర్పడే సంస్థ అవుతుంది.. దీని ప్రధాన లక్ష్యాలు బ్యాలెన్స్ షీట్‌లను బలోపేతం చేయడం, నిర్వహణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అంతర్జాతీయంగా పోటీ పడే సత్తా ఉన్న బ్యాంకింగ్ సంస్థలను సృష్టించడం. దీంట్లో భాగంగా ముందుగా చిన్న బ్యాంకులను పెద్ద బ్యాంకుల్లో విలీనం చేస్తారు. ఆ తర్వాత వాటిని మరింత ఏకీకృతం చేసి, భారత వృద్ధి అవసరాలకు మద్దతు ఇవ్వగల పెద్ద సంస్థలుగా రూపొందిస్తారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీలు) విలీనాన్ని బ్యాంక్ ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే తక్షణం శాఖల మిళితం వల్ల ఉద్యోగాల తగ్గింపు, బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం, మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో పెద్ద మౌలిక సదుపాయ ప్రాజెక్టులకు నిధులు అందుబాటు జరిగి, త్వరగా దేశం పారిశ్రామిక అభివృద్ధి, తద్వారా ఉద్యోగ లబ్ధి జరిగి, బలహీనమైన బ్యాంకులు పెద్దదైన బ్యాంకులతో విలీనమయి స్థిరత్వం పెరుగుతుందని ప్రభుత్వ ఆలోచన. ఈ ఏకీకరణ ప్రణాళికను ముందుగా ఆర్థిక మంత్రి ముందు ఆమోదం కోసం ఉంచుతారు.. ఆ తర్వాత కేబినెట్ సెక్రటేరియట్, ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి అభి ప్రాయాలు తీసుకుంటారు.. మార్కెట్‌పై దీని ప్రభావం ఉంటుంది కాబట్టి, సెబీ నుంచి కూడా పరిశీలనలు కోరతారు. పెరుగుతున్న రుణ డిమాండ్‌కు అనుగుణంగా బ్యాంకింగ్ రంగాన్ని సిద్ధం చేయడానికి ఈ పునర్నిర్మాణం కీలకం. బలమైన పబ్లిక్ సెక్టార్ బ్యాంకు పెద్ద రుణాలను అందించడానికి, మౌలిక సదుపాయాల ఆర్థిక సహాయానికి మెరుగ్గా సిద్ధంగా ఉంటాయి. ప్రైవేట్ బ్యాంకులతో పోటీ పడటానికి ఇవి ఉపయోగపడతాయి.

కేంద్రంలో మోడీ సర్కారు కొలువు దీరిన తరువాత 27గా ఉన్న (పీఎస్‌బీలు) ప్రభుత్వ రంగ బ్యాంకులు 12కు పరిమితమయ్యాయి. ఎస్‌బీఐలో భారతీయ మహిళా బ్యాంక్, ఎస్‌బీహెచ్ సహ మరో 4 అనుబంధ బ్యాంకులు విలీనమైపోయాయి. బీఓబీ (బ్యాంక్ ఆఫ్ బరోడా)లో దేనా, విజయా బ్యాంక్‌లు, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకు, ఇండియా బ్యాంక్‌లో.. అలహాబాద్ బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేషన్, ఆంధ్రా బ్యాంక్‌లు కలిసిపోయాయి. పై ఆరు బ్యాంకులు కాకుండా బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, యూసీఓ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ మొదలైన 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం ఉన్నాయి. కొన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ చిన్న చిన్న బ్యాంకులను కలిపితే పెద్ద బ్యాంకు ఏర్పడుతుంది. పెద్ద బ్యాంకు ఎక్కువ మూల ధనాన్ని సమీకరించగలదు, పెద్ద స్థాయి రుణాలను ఇవ్వగలదు, దేశానికి ఆర్థిక సంక్షోభాలు రాకుండా మెరుగ్గా ఎదుర్కోగలదు. పైగా బ్యాంకుల ఖర్చులు తగ్గుతాయి, సాంకేతికతను పంచుకుంటారు. దీంతో సేవలు వేగంగా, సమర్ధవంతంగా అందుబాటులో ఉంటాయి. రిస్క్‌లను పంచుకోవచ్చు. ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. భారతీయ బ్యాంకులు అంతర్జాతీయంగా పెద్ద బ్యాంకులతో పోటీ చేయాలంటే పెద్ద ఆస్తులు, బలమైన మూలధనం అవసరం, విలీనంలో మెగా బ్యాంకులు ఏర్పడి, ప్రపంచ స్థాయి పోటీ చేయగలరు. అనేక చిన్న బ్యాంకులను పర్య వేక్షించడం కంటే, పెద్ద బ్యాంక్‌లను కొన్నింటిని పర్యవేక్షించడం సులభం. పారదర్శకత పెరుగుతుంది, నిర్ణయాలు త్వరగా తీసుకోవచ్చు, డిజిటల్ సేవలు మెరుగుపడతాయి. రుణాలు తక్కువ ఖర్చుతో అందవచ్చు. నెట్‌వర్క్ విస్తరిస్తుంది. బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ వల్ల విదేశీ పెట్టుబడులకు ఆకర్షించబడి ఉంటుంది. ప్రభుత్వ పర్యవేక్షణ సులభం అవుతుంది. ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌కి మారడంతో ఖర్చు తగ్గుతుంది. ఋణాలు ఇచ్చే సామర్థ్యం పెరగడం, పెద్ద ప్రాజెక్టులకు ఫైనాన్స్ అందించడం సులభం. ప్రాంతీయ ఆర్థిక అంశాలలో సేవలు తగ్గే ప్రమాదం, తాత్కాలికంగా ఖాతా నెంబర్, బ్రాంచ్ కోడ్‌ల మార్పులు జరుగుతాయి.


అనేక శాఖలు ఒకటయి ఉద్యోగులకు బదిలీలు, ఉద్యోగ భద్రత, భయం కలుగుతుంది. ఉద్యోగంలో పని భారం, ఒత్తిడి పెరగతుంది. తక్షణం శాఖల మిళితం వల్ల బదిలీలు పెరగడం, సిబ్బందికి ఉద్యోగ భద్రతపై అనిశ్చితి, గ్రామీణ శాఖలు మూసివేసే ప్రమాదాలు, స్థానిక అవసరాలకు తగ్గ సేవలు లోపించడం మొదలైన ప్రతికూల పరిస్థితులు ఉంటాయి.. కానీ ప్రభుత్వం దేశ అభివృద్ధిని ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని, తన చర్యలు కఠినతరం చేసి, పన్ను ఎగవేతదారులకు అవకాశం లేకుండా బ్యాంకింగ్ వ్యవస్థను ఇంకా బలోపేతంగా తయారు చేసి, తద్వారా దేశాభివృద్ధి జరగాలని ఆశిద్దాం.



## బడ్జెట్ కూర్పులో సాటిలేని మేటి కొణిజేటి

ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు. అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వివిధ కీలక శాఖల మంత్రిగా, ముఖ్య మంత్రిగా, కర్ణాటక, తమిళ నాడు గవర్నర్ గా విధులు నిర్వర్తించిన అరుదైన అవకాశాలు పొందిన రాజకీయ దురంధరుడు. బడ్జెట్ తయారీ స్పెషలిస్టుగా, తన వాగ్ధాటితో శాసన సభ్యులను, మండలి సభ్యులను ఆకట్టుకున్న ప్రత్యేక శైలిని కలిగి ఉన్న ఘనుడు.విపక్షాలకు శాసనసభలో, మండలిలో ధీటైన సమాధానాలు చెప్పి ఒప్పించిన చతురుడు. 15సార్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన అరుదైన గౌరవం పొందిన మంత్రి. ఆయనే కొణిజేటి రోశయ్య. ఆచార్య ఎన్జీరంగా శిష్యుడిగా రాజకీయ రంగప్రవేశం చేసిన రోశయ్య అనేక పదవులు నిర్వహించారు. ఎమ్మెల్యేగా.. ఎమ్మెల్సీగా.. ఎంపీగా చట్ట సభల్లో సుదీర్ఘ కాలం పని చేసిన ఘనత ఆయనకే దక్కింది. 1968–85: శాసనమండలి సభ్యుడు గాబీ 1978–79: శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా, 1979–83: రాష్ట్ర మంత్రిగా, 1985–89: తెనాలి శాసన సభ్యునిగా, 1989–94: మంత్రిగా, 2004–09: చీరాల శాసన సభ్యునిగా, 2004 : మంత్రిగా, 2009 : రాష్ట్ర శాసన మండలి సభ్యునిగా, 2009, సెప్టెంబరు – 2010 నవంబరు 24: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 3 సెప్టెంబరు 2009 – 25 జూన్ 2011 వరకు, కర్ణాటక గవర్నర్‌గా 28 జూన్ 2014 – 31 ఆగస్టు 2014 వరకు, తమిళనాడు గవర్నర్ గా 31 ఆగస్టు 2011 – 30 ఆగస్టు 2016 వరకు పని చేశారు. వివిధ పదవులు అనుభవించిన, సమర్థ వంతంగా నిర్వహించిన సుధీర్ఘ రాజకీయ అనుభవ శాలి రోశయ్య. 1933, జూలై 4న గుంటూరు జిల్లా వేమూరు గ్రామములో జన్మించారు. గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు. రోశయ్య విద్యార్థి దశలోనే ఎన్జీ రంగా శిష్యుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసారు.

# శత వసంతాల మాలపల్లి నవల



గాంధేయ వాదిగా, న్యాయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధుడుగా, ఉద్యమ నాయకునిగా, స్త్రీ విద్య ప్రోత్సాహికునిగా, కాంగ్రెస్ నేతగా, దళిత జనోద్ధారకునిగా, ప్రధానంగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా ఉన్నవ లక్ష్మీ నారాయణ తెలుగు వారికి సుపరిచితుడే. ముఖ్యంగా నాటి సాంఘిక దురాచారాలను ప్రతి బింబించే, మాలపల్లి నవల నాడు ఒక సంచలనమే. సాంఘిక, ఆర్థిక అసమానతలను తొలగించి, కుల వ్యవస్థను నిరసించి, అందరూ సమానులే అన్న భావనతో, అగ్రవర్ణాలు, హరిజనులు అందరూ కలసి మెలసి ఉండాలని కోరుకుంటూ, ''మాల పల్లి'' అనే విప్లవాత్మకమైన నవలను రవించడం, తన దృక్పథానికి మద్దతుగా, ''సహ పంక్తి భోజనాలు'' నిర్వహించడం ఆ రోజులలో సాహసమే. మాలపల్లి తెలుగు సాహితీ చరిత్ర లోనూ, సామాజిక దృక్పథంలోనూ ఒక నూతన ఒరవడిని సృష్టికి, చర్చోప చర్చలకు కారణభూతమైంది. ఒక దళిత కుటుంబం సమా జంలో కలిసి మెలసి ఉండడానికి చేసే ప్రయత్నం, సదరు ప్రయత్నంలో ఎదురైన చేదు అనుభవాలు, ఆ అనుభవాలతో రాటుదేలిన వ్యక్తులు చైతన్యమై సంఘటితమై సమాజంలో నిర్లక్ష్యం చేయబడ్డ తమ ఉనికి కోసం, మెరుగైన స్థానం కోసం చేసే పోరాటాలు వంటి అంశాలతో మాలపల్లి నవలలోని పాత్రలు ఉదాత్తంగా చిత్రీకరించ బడ్డాయి. సామాజిక మార్పు కోసం బలహీన దళిత, పీడిత వర్గాలు చైతన్యంతో సుసంఘటితం కావాలని, పోరాటాలకు సిద్ధపడాలని మాలపల్లి ప్రబోధించింది. 1922లో పల్నాడు పుల్లరి సత్యాగ్రహంలో పాల్గొని అరెస్టయి రాయ వెల్లురు జైలుకు ఉన్నవ లక్ష్మీనారాయణ తరలించ బడిన సమయం లోనే అక్కడే తన లక్ష్య సాధనకై విప్లవాత్మకమైన తెలుగు నవలా సాహిత్యంలో చిరస్మరణీయమైన 'మాలపల్లి' నవలను ఆయన రచించారు. మాలపల్లి నవల దళిత కుటుంబాన్ని ప్రధాన కథాశంగా రచించిన తొలి రాజకీయ నవల.1922 లో మాలపల్లి నవలను బెల్లంకొండ రాఘవరావు ముద్రించగా, మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై నిషేధం విధించింది. రాజకీయ వాతావర ణాన్ని, గాంధీ మహాత్ముని ఆశయాల్ని, తెలుగువారి జీవన విధానాన్ని ప్రతిబింబించిన నవల మాల పల్లి. ఆ నవలలో సాంఘిక దురాచారాలు, జాతీయ సత్యాగ్రహ ఉద్యమాలు, వర్ణ , వర్గ వ్యత్యాసాలు తదితర ఆ నాటి పరిస్థితులను కల గలిపి, కళ్ళకు కట్టినట్లు ఉన్నవ చిత్రించడం విశేషం. ఆనాడు హరి జనుల కుటుంబ గాథను ఇతివృత్తంగా ఎన్నుకొని నవల వ్రాయడమే సాహసం. 1926 లో మద్రాసు శాసన మండలిలో మాలపల్లి నిషేధంపై చర్చలు జరగడం, 1928 లో కొన్ని మార్పులతో మాలపల్లి ప్రచురణకు తిరిగి అనుమతి లభించడం, మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విశ్వ విద్యాలయం మాలపల్లిని ప్రచురించి, ఆ నవలను పాఠ్య గ్రంథంగా ఎంపిక చేయడం, 1936 లో మద్రాసు ప్రభుత్వం మాలపల్లి నవలపై రెండోసారి నిషేధం తెలిపి ఆ నవలను పాఠ్య గ్రంథంగా తొలగించడం, 1937లో చక్రవర్తుల రాజగోపాలాచారి మద్రాసు ప్రధానిగా ఎన్నికైనప్పుడు తొలి కాంగ్రెసు మంత్రి వర్గంచే మాలపల్లి నవలపై నిషేధపు ఉత్తర్వులను రద్దు చేయించడం క్రమానుగతంగా జరిగి పోయాయి. సామాన్య ప్రజల సంక్షేమం, అభ్యుదయాన్ని కోరే కవిత్వం ప్రజలకు సులభంగా అర్థమయ్యే వాడుక భాషలో ఉండాలన్న లక్ష్యంతో మాలపల్లి నవలలో చరమ గీతం, సమతా ధర్మం అనే రెండు గేయ కవితల్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే నిత్య వాడుక భాషలో జానపద గేయ రీతుల్లో రచించాడు. ఆ నవలకు కాశీనాథుని నాగేశ్వర రావు పీఠిక వ్రాస్తూ, ''ఆంధ్ర సాహిత్య హృదయ పరిణామా న్ని గ్రహించడానికి మాలపల్లి ఉత్తమ కావ్యం అని, తెనుగు మాటలు, తెనుగు దేశము, తెనుగు హృదయము, తెనుగు సంకల్పము, మాలపల్లి నవలకు అనిర్వచనీయ ప్రతిభను సమ కూర్చాయి'' అని కొనియాడాడు. అందుకే తెలుగు సాహిత్యంలో వచ్చిన తొలి విప్లవ నవలగా గుర్తింపు పొందింది. ఆయన సాహిత్యం ద్వారా హరి జనోద్ధరణకు కృషి చేశాడు. గుంటూరులో శ్రీ శారదా నికేతన్ ను స్థాపించి, స్త్రీ విద్యను ప్రోత్సహించాడు. కందుకూరి వీరేశ లింగం పంతులు అధ్యక్షతలో తొలి వితంతు వివాహం జరిపించిన సంస్కర్తగా నిలిచాడు. రష్యాలో 1917లో జరిగిన బోల్షవిక్ విప్లవం వల్ల స్ఫూర్తి పొందిన మొదటి తెలుగు కవి ఉన్నవ. కూలీల పక్షం వహించి కవులు రచనలు చేయడానికి ప్రేరణ నిచ్చింది సదరు రష్యా విప్లవ ప్రభావమే. ఉన్నవ... మాల పల్లి, నాయకురాలు, బుడ బుక్కల జోస్యం, స్వరాజ్య సోది, భావ తరంగాలు తదితర రచనలు చేశాడు. గాంధేయ వాదిగా, సంఘ సంస్కర్తగా, స్వాతంత్ర్య యోధు నిగా తెలుగు నవలా సాహిత్య వైతాళికుడుగా కీర్తి పొందిన ఉన్నవ లక్ష్మీ నారాయణ గుంటూరు జిల్లా అప్పటి సత్తెనపల్లి తాలూకా వేములూ రు పాడు గ్రామంలో 1877 డిసెంబరు 4న జన్మించి, 1958 సెప్టెంబరు 25 న మరణించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494




## భోపాల్' పాఠాలు నేర్చమా?

భారత పారిశ్రామిక చరిత్రలో మరచిపోలేని విషాద ఘటన భోపాల్ దుర్ఘటన. యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యునగరంగా, శవాల దిబ్బగా మారి 41 ఏండ్లు గడిచిపోయాయి. అది డిసెంబర్ 3వ తేదీ, 1984వ సంవత్సరం. ఇంకా తెల్లవారలేదు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ నగరం. అమెరికాకు చెందిన అతి పెద్ద బహుళజాతి కంపెనీ యూనియన్ కార్బైడ్ కంపెనీ (యు.సి.సి) నుండి మిథేల్ ఐసోసైనేట్ (ఎం.ఐ.సి.–మిక్) అనే 41 టన్నుల విషపూరిత రసాయన వాయువు ఒక స్టోరేజ్ ట్యాంకు నుండి నిద్రిస్తున్న నగరమంతటా వ్యాపించింది. 2,500 మంది అప్పటికప్పుడే మరణించగా క్రమంగా మృతుల సంఖ్య 22 వేల మందికి చేరింది. దాదాపు అయిదు లక్షల యాభై వేల మంది ప్రజలు తీవ్రమైన ప్రభావానికి గురయ్యారు. వందలాది మంది శాశ్వతంగా వికలాంగులయ్యారు. గర్భిణులు మృత శిశువులను ప్రసవించారు. పదిహేను వేల పశువులు, ఇంకా వేల సంఖ్యలో పక్షులు కూడా చనిపోయాయి. ఈ విషవాయువు వల్ల సంభవించే దీర్ఘకాలిక ప్రభావాల వల్ల నేటికీ ప్రజలు వైద్యం చేయించుకోవాల్సి వస్తున్నది. ఈ దారుణమైన దుర్ఘటనకు కారకులెవరు? నిందితులను శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందా? బాధ్యులకు శిక్ష పడిందా? భోపాల్ ప్రజలకు తగిన విధంగా నష్టపరిహారం ఇచ్చారా? వారి వైద్య ఖర్చులు చెల్లించారా? ఇలాంటివి జరగకుండా అడ్డుకునేందుకు, జవాబు దారీతనం కల్పించేందుకు భారత ప్రభుత్వం గుణపాఠాలు తీసుకుందా? వీటన్నింటికీ ఒకే ఒక విషాదకరమైన సమాధానం 'లేదు' అని మాత్రమే. అణు ప్రమాదాల చరిత్రలోనే అతి పెద్దదైన ప్రమాదం జపాన్‌లోని ఫుకుషిమా ఘటన. దీనినుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. దీనినుండి కూడా మన పాలకులు ఎటువంటి పాఠం నేర్చుకోలేదు. దీనికి మరో నిదర్శనం మన దేశంలో అణు ప్రమాదాలు సంభవించినప్పుడు అమెరికా కంపెనీలు బాధితులకు పరిహారం చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వటం. భోపాల్ ప్లాంట్‌లో భద్రతా చర్యలు లేవనే సమస్యను ఆ ప్లాంట్‌లోని కార్మిక సంఘాలు పదే పదే లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసేవారికి, బహుళజాతి కంపెనీల అత్యాశకు, ప్రభుత్వంలోని వారి మద్దతుదార్లకు వ్యతిరేకంగా దోపిడీకి గురౌతున్న పేదలు జరిపిన పోరాటమే. ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి.యుపిఏ, ఎన్‌డిఏ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. న్యాయవ్యవస్థలో కూడా ఈ వర్గ పక్షపాతం ప్రతిబింబించింది. ఇక రెండవ సత్యం మరణించిన 22 వేల మంది, గాయపడిన లక్షలాది మంది ప్రజలు పేదవారే. ప్రపంచంలో ఎక్కడా ఎవరూ ఉపయోగించ వీలులేని అధ్వాన్నమైన టెక్నాలజీని భోపాల్‌లో వాడినట్లు గ్యాస్ దుర్ఘటన సంభవించే వరకూ తెలియదు. ఇప్పటికీ భోపాల్ యు.సి.సి. ప్లాంట్‌లో వేలాది టన్నుల విషపూరిత పదార్థాలున్నాయి. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నా యి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి. శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటి తరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏక సూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు. దీనికి కారకులైనవారిని బోనులో నిలబెట్టాలి. యు.సి.సి.ని చేపట్టిన నేటి డోవ్ కెమికల్ లేదా కేంద్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు భోపాల్ ప్లాంట్‌లోని వ్యర్థ పదార్థా లను తొలగించే బాధ్యత చేపట్టాలి. నష్ట పరిహా రం పెంచాలి. బాధితుల కోసం సక్రమ మైన వైద్య వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. లేవనెత్తాయి. వాటిని యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ చివరకు బాధపడిందెవరు? కార్మికులు, భోపాల్‌లోని పేదలు మాత్రమే. ప్లాంట్ చుట్టూ ఉన్న కార్మికుల కాలనీలు, పేదల బస్తీలు, మురికివాడల్లో నివసించేవారే ఎక్కువగా నష్టపోయారు. అందువల్ల న్యాయం కోసం జరిగిన ఈ పోరాటం కూడా దోపిడీ చేసే వారికి, ఈ మొత్తం విషాదగాథ కొన్ని కఠోర సత్యాలను మన ముందుంచాయి. యుపిఏ, ఎన్‌డిఏ కేంద్ర ప్రభుత్వాలు అమెరికా, భారత బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడుతూ వచ్చాయనేది మొదటిది. ఆ విషపూరిత వ్యర్థాలు తీవ్ర పరిణామాలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నా యి. వీటిని సక్రమంగా నిల్వ చేయకపోవడం వల్ల ప్రమాదం కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్, ఎం.ఎన్.సి. శక్తివంత కంపెనీలు తమ చేష్టల వల్ల ప్రస్తుత తరంపైనా, రేపటి తరాలపైనా చూపే ప్రభావాల గురించి పట్టించుకోవు. తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే ఏక సూత్ర కార్యక్రమం వారిది. కాబట్టి మన దేశంలో పరిహారాలకు సంబంధించి కఠినమైన చట్టాలు తేవాలి. భోపాల్ దుర్ఘటనను ఎన్నడూ మరచిపోరాదు. దీనికి కారకులైనవారిని బోనులో నిలబెట్టాలి. యు.సి.సి.ని చేపట్టిన నేటి డోవ్ కెమికల్ లేదా కేంద్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు భోపాల్ ప్లాంట్‌లోని వ్యర్థ పదార్థా లను తొలగించే బాధ్యత చేపట్టాలి. నష్ట పరిహా రం పెంచాలి. బాధితుల కోసం సక్రమ మైన వైద్య వ్యవస్థను ఏర్పాటుచేసి వారికి అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి. ఒక స్వతంత్రమైన, స్వయం పాలక మైన అణుభద్రతా నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయాలి.

భోపాల్ దుర్ఘటన నుండి గుణపాఠం నేర్చుకోకపోతే భవిష్యత్ తరాలు పాలక వర్గాలను క్షమించవు.

# ప్రతిభావంతుడైన దౌత్యవేత్త మాజీ ప్రధాని గుజ్రాల్

ఇందర్ కుమార్ గుజ్రాల్ భారతదేశ రాజకీయ రంగంలో తన శాంతియుత దృక్పథం, దౌత్య చాతుర్యం, పరిసర దేశాలతో సత్సంబంధాలను నెలకొల్పడంలో ప్రత్యేకమైన ఘనత సాధించిన నేత.



1997 నుండి 1998 వరకు భారతదేశ 12వ ప్రధాన మంత్రిగా పనిచేసిన ఆయన, తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక బాధ్యతలు నిర్వహించారు. ''గుజ్రాల్ సిద్ధాంతం'' అనే తన ప్రత్యేక దౌత్య విధానంతో దక్షిణాసియా దేశాల మధ్య శాంతి, సౌభ్రాతృత్వం, మరియు సహకారం పెంపొందించే ప్రయత్నం చేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 1919 డిసెంబర్ 4న, అప్పటి అవిభజిత పంజాబ్ లోని జీలం (ప్రస్తుత పాకిస్తాన్)లో ఒక దేశభక్తుల కుటుంబంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. చిన్ననాటి నుంచే గుజ్రాల్‌లో దేశభక్తి భావం కలిగింది. విద్యాభ్యాసం కోసం లాహోర్ ఫోర్మాన్ క్రిస్టియన్ కాలేజీలో చేరి, ఆ తర్వాత పంజాబ్ యూనివర్శిటీలో పట్టభద్రుడయ్యారు. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి, 1942లో మహాత్మా గాంధీ నేతృత్వంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కారణంగా ఆయన కొన్ని నెలలు జైలు శిక్ష అనుభవించారు. గుజ్రాల్ రాజకీయ జీవితం 1950లలో ప్రారంభమైంది. 1964లో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సమాచార మరియు ప్రసార మంత్రిగా పనిచేసినప్పుడు, ప్రత్యేకించి 1971 పాకిస్తాన్–భారత్ యుద్ధ సమయంలో, దేశానికి మార్గదర్శకత్వం వహించారు.1975 ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీతో విభేదించి, జనతా పార్టీలో చేరారు.

1989లో గుజ్రాల్ విదేశాంగ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. పదవిలో ఉన్నప్పుడు, ఆయన భారతదేశం – సోవియెట్ సంబంధాలను మరింత బలపరిచారు. అలాగే, పాకిస్తాన్‌తోనూ శాంతియుత సంబంధాలు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించారు. 1997లో దేవగౌడ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కూలిపోవడంతో, గుజ్రాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రధానమంత్రి పదవిలో ఉన్న సమయంలో, భారతదేశం ఆర్థిక సమస్యలతో పాటు, రాజకీయ అస్థిరతను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ, ఆయన శాంతి, సహకారంపై దృష్టి సారించి, పొరుగు దేశాలతో సత్సంబంధాలను మెరుగు పరిచేందుకు కృషి చేశారు. గుజ్రాల్ సిద్ధాంతం అనే దౌత్య విధానం గుజ్రాల్ సిద్ధాంతంలో కేంద్రంగా ఉంది. ఇది ముఖ్యంగా భారతదేశం తన పొరుగు దేశాలతో శాంతి మరియు సౌభ్రాతృత్వాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో చూపించే ఆచరణాత్మక దృక్పథం. ఈ సిద్ధాంతం ఐదు ముఖ్య సూత్రాలపై ఆధారపడి ఉంది: 1.భారతదేశం ఎప్పుడూ ఇతర దేశాలకు నష్టపరిచే విధంగా వ్యవహరించరాదు. 2.పొరుగు దేశాల సహకారం కోసం ఇండియా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కొన్ని రాయితీలు ఇవ్వాలి. 3. ఏ సమస్యలైనా శాంతియుతంగా పరిష్కరించుకోవడం ముఖ్యలక్ష్యం. 4. ఏ ఇతర దేశం వ్యతిరేకంగా జట్టు కట్టకుండా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం. 5.దక్షిణాసియా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించేందుకు సహకారం అందించడం గుజ్రాల్ అత్యంత ప్రతిభావంతమైన దౌత్యవేత్త. ఆయన విదేశాంగ శాఖలో చేసిన కృషి అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు పొందింది. గుజ్రాల్ ప్రధాన ఉద్దేశ్యం భారత దేశం పొరుగు దేశాలతో శాంతి పరమైన సంబంధాలు కొనసాగించడం. కాశ్మీర్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేశారు. రాజకీయాలకు ఆపాదమానస్కుడిగా ఉంటూ, సామాజిక సేవలో కూడా తన సంతకం వేశారు. ఇందర్ కుమార్ గుజ్రాల్ 2012లో 92 సంవత్సరాల వయసులో మరణించారు. తన ఆత్మకథ 'వీ***వతీ శీ* ణఱఱమీతీవ*ఱశీఅ' ద్వారా ఆయన జీవితం, అనుభవాలను పంచుకున్నారు.

ఆయన గడిచిన కాలం శాంతి, సౌభ్రాతృత్వం మరియు సహకారం కోసం గుర్తుండి పోతుంది.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు

భారత దేశములో నౌకాదళ దినో త్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 4 వ తేదీన జరుపుతారు. 1971 డిసెంబరు 4న భారత నేవీ, పాకిస్తాన్ అతిపెద్ద నౌకాశ్రయం అయిన కరాచి పోర్టుపై మెరుపు దాడి చేసి మూడు ఓడలను ముంచి వేసింది. రాత్రి సమయంలో భారత్ చేసిన ఈ దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అని అంటారు. దాని జ్ఞాపకార్థం, భారత దేశంలో నౌకాదళ దినోత్సవం ను జరుపుకుంటారు. నౌకా దళాల విజయాలు, దేశ రక్షణలో వారి పాత్రను గుర్తుచేసు కోవటానికి జరుపుకుంటారు.భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది సిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు.1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ – పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ధ్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ – రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి.

భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టింది. నేవి చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం.భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక



ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సెల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం.భారత నావికా దళంలో తూర్పు కమాండ్ – విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ – ముంబాయి దక్షిణ కమాండ్ – కోచి, అండమాన్ నికోబార్ నావల్ – పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి.1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది.

# అజరామరం ఆ గానం

భారతావనిలో ఎందరో గాయకులు ఉద్భవించారు. ఎందరో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. కాని సంగీత ప్రియుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొందిన ఘనత ఘంటసాల మాస్టారుకే దక్కుతుంది. ప్రముఖ గాయకులుగా, తెలుగు సినీ సంగీత దర్శకులుగా, జైలు కెళ్ళిన స్వాతంత్ర్య సమర యోధులుగా ఎనలేని కీర్తినార్జించిన గాన గంధర్వుడు తెలుగువాడు కావడం గర్వకారణం. 1922 డిసెంబర్ 4న గుడివాడ సమీప చౌటపల్లి గ్రామంలో ఘంటసాల సూర్యనారాయణ, రత్నమ్మలకు జన్మించిన వేంకటేశ్వరరావు నామాంకితుడైన ఘంటసాల, బాల్యం నుండే సంగీతం పట్ల మక్కువ కలిగి ఉన్నారు. కచేరీలలో తండ్రి మృదంగం సహకారం అందించడానికి వెళుతూ, కుమారుడిని భుజంపై ఎత్తుకుని పాటలు పాడుకుంటూ తీసుకెళ్ళేవారు. కచేరీలలో నాట్యం చేస్తూ, బాల భరతుడు అనిపించు కున్నారు, తాము గొప్ప సంగీత విద్వాంసుడు కావాలనే తమ 11వ ఏట మరణించిన తండ్రి ఆకాంక్షను సాకారం చేయ దృఢ సంకల్పులై, ఒకసారి ఒక సంగీత కచేరీలో పోటీపడి ఓటమి చెందగా, పట్టుదల మరింత పెరిగి, గురుకులాలలో చేరి, కట్టుబాట్లకు తట్టుకోలేక తిరిగి వచ్చేసారు.

కొందరు విద్వాంసుల ఇళ్ళల్లో బట్టలుతికి, వంటచేసి, సంగీతా భ్యాసం చేసి, తర్వాత తమ దగ్గరున్న నలభై రూపాయల విలువైన బంగారు ఉంగరాన్ని కేవలం ఎనిమిది రూపాయలకే విక్ర యించి, ఆంధ్రరాష్ట్రంలోని ఏకైక సంగీత కళాశాల ఉన్న విజయ నగరానికి చేరుకున్నారు. రోజుకో ఇంటిలో భోజనం చేస్తూ, జోలెకట్టి అడుక్కుంటూ, ఎల్లమ్మ గుడిలో తల దాచుకున్న ఘంటసాలను పట్రాయని సీతారామశాస్త్రి యాదృచ్ఛికంగా చూడడం, తన ఇంట ఉచితంగా శిక్షణ నివ్వడానికి శాస్త్రి అంగీకరించడం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన. పేదవాడైన శాస్త్రి, ఘంటసాలకు మధూకర (ఉంఛ వృత్తి) నేర్పించారు. తర్వాత కళాశాలలో చేరి, 4ఏళ్ళ కోర్సును రెండేళ్లకే పూర్తి చేశారు. కొన్నాళ్ళు విజయ నగరంలో కచేరీలు చేసి స్వగ్రామం చౌటపల్లికి చేరుకుని, ఉత్సవాలలో, వివాహ తదితర సందర్భాలలో గాన కచేరీలు చేసి, పాఠాలు నేర్పారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, రెండేళ్ళు అలీపూర్ జైల్లో కఠిన కారాగార శిక్ష అనుభవించారు. 1944 మార్చి 4న తమ మేనకోడలు సావిత్రిని పరిణయమాడారు. తమ వివాహ సందర్భంలో స్వయంగా సంగీత కచేరీ చేశారు. అత్తవారి ఊరిలో సముద్రాల రాఘవాచారిని కలవగా, ఆయన సూచనపై, రెండు మాసాలు కచేరీలు చేసి, సమకూర్చుకున్న డబ్బుతో, అప్పు చేసి మద్రాసుకు చేరుకున్నారు. రాఘవాచారి ద్వారా నాటి సినీ ప్రముఖులైన చిత్తూరు నాగయ్య, బి.ఎన్.రెడ్డిల సమక్షంలో పాటలు పాడి, ప్రశంసాపాత్రు లైనారు. పానగల్ పార్కులో నిద్రిస్తూ సముద్రాల చొరవతో మద్రాసు రేడియో కేంద్రంలో లలిత సంగీత గాయకునిగా అవకాశం పొందారు. కొన్ని గీతాలు రచించి, స్వరకల్పన చేసి, స్టేషన్ ద్వారా పాడారు. తర్వాత కాలంలో భువన విజయం పేరుతో వాటిని గ్రంథస్థం గావించారు. సినిమాలలో చిన్నచిన్న వేషాలు వేసారు. ''స్వర్గసీమ'' చిత్రంలో తొలిసారి నాగయ్య, బి.ఎన్.రెడ్డిలు అవకాశం ఇవ్వగా, భానుమతితో పాడిన పాటకు 118 రూపాయల పారితోషికం పొందారు. భానుమతి రామకృష్ణలు తీసిన రత్నమాల చిత్ర సహాయ సంగీత దర్శకత్వ అవకాశం పొంది, తర్వాత బాలరాజు, మనదేశం లకు సంగీత దర్శకులైనారు. 1951లో విడుదలైన ''పాతాళ భైరవి'' ఘన విజయం ఘంటసాలకు ఎనలేని పేరు తెచ్చి పెట్టింది. మల్లీశ్వరి తర్వాత 1953లో దేవదాసు, 55లో అనార్కలి, 57లో మాయాబజార్ లాంటి హిట్ సినిమాలు ఘంటసాలను సాటిలేని మేటి గాయకునిగా నిలబెట్టాయి. 1970 వరకూ హీరో లకు, విలన్లకు, కమేడియర్లకు పాడిన ప్రతి పాటా మాస్టరుదే కావడంతో ఆయన సినీ సంగీత సామ్రాజ్యానికి మకుటం లేని మహారాజయ్యారు. 1970లో పద్మశ్రీ పురస్కారం గ్రహించారు. 71లో ఐరోపా, ఆమెరికాలలో ప్రదర్శనలు నిర్వహించారు. ఆరోగ్యం క్రమేపీ క్షీణించి చివరకు 1974 ఫిబ్రవరి 11న యావదాంధ్ర సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచి, స్వర్గస్థులైనారు. కరుణశ్రీ, జాషువా, మల్లాది రామకృష్ణశాస్త్రి వంటి వారి ప్రశంసలకు పాత్రులై, వారి రచనలను వీధి పాటలుగా, నూతన ఒరవడితో శైలితో పద్యాలుగా, సామాన్య జన బాహుళ్యానికి అందుబాటులోకి తెచ్చిన ఘనత మాస్టారుడే.

## తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి):**తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి అని, తెలంగాణ నవ నిర్మాణంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు, బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా శ్రీకాంతాచారి చూపిన చొరవ ఉద్యమ స్ఫూర్తి పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జరుగుతున్న అడ్డంకులను ఉద్యమకారుడిగా గుర్తించిన శ్రీకాంత్ ఆచారి ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు బలిదానం చేసి అమరుడు అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శ్రీకాంతా చారి చిరస్థాయిగా నిలిచిపోతాడు అన్నారు.రాష్ట్ర సాధనలో శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ పోరాటానికి దిశా నిర్దేశంగా మారి ఎందరో ఉద్యమ కారులను ముందుకు తీసుకు వెళ్లే విధంగా వాటర్ పడిందన్నారు. శ్రీకాంతాచారిని పూర్తిగా తీసుకొని యువత ఉద్యమంలో భాగస్వాములు కావడం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులుజెపి చారి, పాండు చారి, మన్యం చారి, ప్రతాప్ చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి శ్రీను, గోపి చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు, అభ్యర్థులు చట్టపరంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనండి

### మీ భద్రత... మా బాధ్యత అండగా ఉంటాం!

### జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



అలంపూర్ ,డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ నుంచి మూడో విడత నామినేషన్ ప్రారంభం వరకు కట్టుదిట్టమైన పర్యవేక్షణలో గద్వాల జిల్లా వున్నదని ఎస్పీ శ్రీనివాస రావు అన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ, మూడో విడత నామినేషన్ ప్రారంభ ప్రక్రియ ఒకేరోజు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు జిల్లా ప్రజలను, అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాంతియుతంగా, నమ్మకంగా, చట్టపరంగా ఎన్నికలలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఇట్టి ప్రక్రియలో మీ భద్రత కు మాదే బాధ్యత ఎక్కడైనా ఎవరైనా ఒత్తిడికి గురి చేస్తే ఫిర్యాదు చేయండి అండగా ఉంటాము అని తెలిపారు.ఇటిక్యాల, ఎర్రవల్లి, అల్లంపూర్, మానవపాడు, ఉండవెల్లి గ్రామాల్లో మూడో విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల వాతావరణం మరింత చురుకుగా మారింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఎర్రవల్లి పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, ఉద్రిక్తత లేమీ లేకుండా కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికలు ప్రజాస్వామ్య పండుగ అని, అభ్యర్థులు భయం లేకుండా – ఒత్తిడి లేకుండా – స్వేచ్ఛగా తమ హక్కులను వినియోగించుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా మొదటి విడత నామినేషన్‌ల ఉపసంహరణకు ఈరోజే చివరి తేదీ కావడంతో, ఎవరి మీదా ఒత్తిడి లేదా బలవంతం చేయరాదని పోలీసులు హెచ్చరించారు. ఎవరు అభ్యర్థులను బెదిరించడం, ఆపడం, ఒత్తిడి చేయడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్రమైన నేరమని స్పష్టంగా చెప్పారు. అభ్యర్థులు లేదా వారి కుటుంబ సభ్యులపై ఎవరైనా ఒత్తిడి చేస్తే, బెదిరిస్తే లేదా ఉపసంహరణకు బలవంతం చేస్తే వారు తక్షణం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.

## 6న అఖిలభారత ఫాసిస్టూ వ్యతిరేక సదస్సు

### –సామాజిక, ప్రజా విద్యార్థి, సంఘాలు



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : దేశం నేడు సంక్లిష్టమైన పరిస్థితుల్లో ఉంది, మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల నయా ఉదార వాద విధానాల కింద నలిగిపోతూ సి ఏ ఏ ఎన్ ఆర్ సి విధానాలను తీసుకువచ్చి ప్రజల మధ్య మత విద్వేష పూరిత కార్యాచరణను తీసు కు వస్తూ కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదు కార్యక్రమం తీసుకువస్తూ ఆర్ఎస్ఎస్ యొక్క సైదానిక మారదుఆర్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక మార్గదర్శకం ప్రవేశపెట్టి మనస్మృతిని మను నియమాలని వారు అనుకున్న ప్రకారం భారతదేశంలో సాగిస్తుంది పేద ప్రజల్ని విభజిస్తూ పాలిస్తుంది కార్పొరేట్ ప్రపంచీకరణ విధానాలను తమకు అనుకూలంగా మనసుకుంటుంది ఇలాంటి సందర్భంలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉంది కావున ఈనెల డిసెంబర్ 6న హైదరాబాద్ ఎల్బీనగర్లో జరిగే అఖిలభారత ఫారెస్ట్ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో చారువాక రాష్ట్ర అధ్యక్షులు సైంటిఫిక్ స్టడీ ఫోరం, మండల కుమారస్వామి టీయూసీఐ అనుమకొండ కన్వీనర్, ప్రవీణ్ కుమార్ భారత్ బచావో నాయకులు, గడ్డం శరత్ సి పి యు ఎస్ ఐ డి బి ఎస్ వి వరంగల్ జిల్లా కార్యదర్శి, సంపత్ కుమార్ పిడిఎస్యు జిల్లా కమిటీ సభ్యులు
, రాచర్ల బాలరాజు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ కార్యదర్శి మరియు,గురుమిళ్ల రాజు సామాజిక కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ: 3 డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ల ప్రక్రియను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం రోజున పరిశీలించారు. హనుమకొండ జిల్లాలో మూడో విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన దామెర క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో దామెర, ల్యాదెళ్ళ గ్రామ పంచాయతీలకు, ఒగ్లాపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఒగ్లాపూర్, దమ్మన్నపేట గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న ఎలక్షన్ నోటీస్, రిజర్వేషన్ల జాబితాలను పరిశీలించారు. ఆర్వోలు, ఏఆర్వోలతో నామినేషన్ల ప్రక్రియ గురించి కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాట్లను, నామినేషన్ల ప్రక్రియను ఎంపీడీవో కల్పన జిల్లా కలెక్టర్ కు వివరించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది, పోలీస్ భద్రత గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగానిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 3: (వుదయం ప్రతినిధి) అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భవిత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డా ప్రియాంక, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్లు చేసుకోవడం ద్వారా కొన్ని అవయవ లోపాలు కలుగుతాయని తెలియజేశారు. దివ్యాంగులు అనేక విషయాలలో అద్భుత ప్రతిభ కలిగి ఉంటారని మండల విద్యాశాఖాధికారి పేర్కొన్నారు. ఎర్రగుంట ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శంకర్ మహదేవన్ మాట్లాడుతూ దివ్యాంగులైన స్టీఫెన్ హాకింగ్స్, నికివిచుస్కి, సీతా రామచంద్రన్ లాంటి వారు ఆయా రంగాలలో రాణించారని గుర్తు చేశారు. రెండు రోజులుగా నిర్వహించిన దివ్యంగా క్రీడల్లో పాల్గొని విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు విద్యాశాఖ అందించిన ప్రత్యేక అభ్యసన కోట్లను కూడా ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డా. కే. కుమారి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వసుంధర, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లకవతు జయరాం, పిల్లల ప్రత్యేక రిసోర్స్ పర్సన్ శ్రావణ్, సి.ఆర్.పి. కె. శిరీష, ఉపాధ్యాయులు, దివ్యంగా పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం లో పాల్గొన్నా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం



దమ్మపేట డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో హరిహరాత్మజ పీఠం (అయ్యప్ప ఆలయం) వద్ద నారపోగు రాఘవులు స్వామి ఆహ్వానం మేరకు యిరుముడి కార్యక్రమం పాల్గొని అయ్యప్ప మాలధారుల నుండి ఆశిస్సులు అంధుకున్న అశ్వరావుపేట నియోజకవర్గ బి, ఆర్, ఎస్, పార్టీ నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పసుమర్తి రామభద్రం ,గురు స్వామి, అయ్యప్ప స్వాములు ,ఎలికే శ్రీను తధితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..? గుంతలో పడిన కారు, బైక్



గద్వాల ,డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రంలోని గద్వాల - అయిజ రహదారి మెలచెర్వు చౌరస్తాలో రోడ్డు పనుల్లో భాగంగా తవ్విన రోడ్డులో పిల్లిగుండ్ల కాలనీకి వెళ్లే ప్రధాన తాగునీటి పైప్ లైన్ పగిలింది. తవ్విన లోతైన గుంతలో నీరంతా చేరి రోడ్డు కనిపించకుండా మారింది. దీంతో వాహనదారులు గమనించకుండా వెళ్లడంతో ఓ కారు, ద్విచక్ర వాహనదారుడు ఆ గుంతలో పడిపోయారు. అక్కడే ఉన్న జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు. మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై రాగా గుంతలో పడిపోయాడు. ద్విచక్ర వాహనాన్ని ఆ వ్యక్తిని బయటకు లాగారు. రోడ్డు పనుల్లో ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ఇలా ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉండడంతో ఈ రహదారి గుండా రాకపోకలు పెరిగిపోయాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ బండి వెంకన్న సస్పెండ్



.ఖానాపురం, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి):మండలంలోని అశోకనగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు బండి వెంకన్నను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలను పాటించని వారు ఎంతటి నాయకుడైనా పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయబడునని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో సర్పంచ్ వార్డు సభ్యులను గెలుపె లక్ష్యంగా ముందుకు వెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలిపారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### అలరించిన దివ్యాంగుల సాంస్కృతిక ప్రదర్శనలు




హనుమకొండ, డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో జిల్లా మహిళా, శిశు,దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దివ్యాంగుల నుండి నేర్చుకోవాల్సిన చాలా విషయాలు మనకెంతో ఉన్నాయని, ఇక్కడ మీరు చేసిన ప్రదర్శనలతో తెలుస్తుందని పేర్కొన్నారు. ఏదో కావాలి అనుకునే మిగతా వారి కంటే ఉన్నంతలోనే మీరంతా ఎంతో సంతోషంగా ఉన్నారని ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తుందన్నారు. మిగతా వారితో దయ, కరుణ, సహానుభూతి, ఆత్మ గౌరవం, ఆత్మవిశ్వాసంతో ఉంటారని అన్నారు. ఇలాంటి లక్షణాలు అందరిలో ఉంటే ఇంకా ఎక్కువగా పరస్పర గౌరవం సమాజంలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. పెన్షన్లు, భవిత కేంద్రాలు, స్కాలర్ షిప్పులు, ప్రత్యేక స్వయం సహాయక సంఘాలు, విద్యా, ఉపాధి, గృహ కల్పనలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మనమున్న ఈ సమాజంలో మీరు కూడా ఎంతో ముఖ్యమైన భాగం అని పేర్కొన్నారు. సమాన గౌరవం ఇస్తే అందరికన్నా చాలా వేగంగా ముందుకు వెళ్తారనే ఉద్దేశంతోనే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలామంది ఎన్నో నైపుణ్యాలు కనబరిచారని, మంచి చిత్రకారులు, డాన్సర్లు సింగర్లు ఉన్నారని చెప్పారు. దివ్యాంగులు కృషి పట్టుదలతో రాణిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం కోసం అంబేద్కర్ భవన్, కలెక్టరేట్ లో ర్యాంపు సౌకర్యం ఏర్పాటు చేయుటకు తక్షణ చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దివ్యాంగ బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు ఉంటుందన్నారు. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలన్నారు. వేడుకలలో భాగంగా బన్ను, వికాస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, స్పందన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో మేన శ్రీను, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఇసంపెల్లి జోనా, డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కె.అనిత రెడ్డి, విద్యా ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ల మహేందర్, దివ్యాంగ సంఘం ప్రతినిధులు రాజు, శ్రీనివాస్, సిడిపివో విశ్వజ, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ తో జరిగిన నష్టానికి కేంద్రం తక్షణ సహాయం అందించాలి

★ అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు విడదల చేయాలి
★ రోడ్లు–డ్రైనేజ్ పునరుద్ధరణకు ప్రత్యేకంగా 100 కోట్లు మంజూరు చేయాలి
★ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

— వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ నగరంలో అక్టోబర్‌లో మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు, తుఫాను వల్ల కలిగిన భారీ నష్టంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో జీరో అవర్‌లో గళమెత్తారు . గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 200 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో శివనగర్, ఎన్ఎన్‌నగర్, డీకేనగర్ సహా 45 కాలనీలు తీవ్రంగా మునిగిపోయాయని ఎంపీ వివరించారు.పోతన రోడ్, భద్రకాళి–పాలిటెక్నిక్ రోడ్, ములుగు రోడ్, బొండివాగు, పోచమ్మమైదాన్ 80 అడుగుల రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయని, కొన్నిచోట్ల రహదారులు నదులుగా మారాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. ఆ సమయంలో ఒక గర్భిణిని ట్రాక్టర్‌లో తరలించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భారీ వర్షాల సమయంలో 1,200 మందిని 12 రిలీఫ్ క్యాంపులకు తరలించాల్సి వచ్చిందని ఎంపీ వెల్లడించారు. అమృత్–స్మార్ట్ సిటీల కింద చేపట్టిన డ్రైనేజీ పనులు 66% మాత్రమే పూర్తికావడంతో ఈ దుర్ఘటన మరింత పెరిగిందన్నారు. ఇది పూర్తిగా ప్రణాళికా వైఫల్యం అని వ్యాఖ్యానించారు. అమృత్ 2.0 కింద ప్రత్యేక నిధులు మార్చి 2026లోగా విడుదల చేయాలని, GWMC మౌలిక వసతులపై ఉన్నత స్థాయి ఆడిట్ ఆదేశించాలని, రహదారి పునర్నిర్మాణానికి 100 కోట్లు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.హెరిటేజ్, స్మార్ట్ సిటీ అయిన వరంగల్ ప్రతి సంవత్సరం వర్షాలతో విధ్వంసం కాకుండా, కేంద్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశగా మౌలిక వసతులు కల్పించాలని ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

## కాసోజు శ్రీకాంతాచారి ఘన నివాళులు అర్పించిన ఉద్యమకారులు

### అమరుల తగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

### తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

పెద్దపల్లి డిసెంబర్ 03–(వుదయం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి గారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి , కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసింది అని అన్నారు... తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా ఈ తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ,తమ ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని కొనియాడారు... గౌరవ ముఖ్యమంత్రి అరి రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తించి , ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన



అమరుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి అని విధాల ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని కోరారుఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు...

## పొనకల్ సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీ



జన్నారం, డిసెంబర్ 3(వుదయం విలేకరి) పొనకల్ సర్పంచ్ బరిలో ముగ్గురు అభ్యర్థులు నిలిచారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి బుధవారం నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు మిగిలారని అధికారులు తెలిపారు.సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన జక్కు సుష్మ భూమేష్, సులువ లక్ష్మీ జనార్ధన్,దర్శనాల అనసూయ బరిలో మిగలగా,పలువురు అభ్యర్థులు వార్డు స్థానాలలో పోటీపడుతున్నారు.దీంతో సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీ జరిగే అవకాశం ఏర్పడింది. కాగా పొనకల్ పీఠంపై కూర్చునే మహారాణి ఎవరో 11వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

## బిజెపిలో చేరిన మాజీ ఎంపీటీసీ కుమారుడు



జన్నారం, డిసెంబర్ 3(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ఇంధనపల్లి మాజీ ఎంపీటీసీ కుమారుడు బిజెపి పార్టీ లో చేరారు.ఆ గ్రామ బిజెపి అధ్యక్షులు బుద్దే రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మాజీ ఎంపీటీసీ కుమారుడు మంతుర్తి హనుమండ్లు కు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధే రాజకుమార్, మెంగాణీ రాజమడ్లు, కొండా మల్లేష్, వంగపల్లి సురేష్,చుంచు వినయ్,వి.శ్రీకాంత్, కంటెమ్ సాయి, కల రాజు, గడ్డం పవన్, మల్యాల తిరుపతి, కాల్వ శివ, వి.అరవిందు,నల్లెపు కృష్ణ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు...




కోరుట్ల డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల మున్సిపాలిటీలో దివ్యాంగుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జి రవీందర్ విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు వికలాంగుల కొత్త సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది బ్యాంకు లోన్ స్ట్రీట్ వెండర్స్ లోన్ ముద్ర లోన్స్ అందజేశారు ఇందుకు వివిధ వార్డుల నుండి దివ్యాంగులు విచ్చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు టిఎంసి సీఈవోలు ఆర్పీలు దివ్యాంగులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సైబర్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) :స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండలో సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి హన్మకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ. సి. పి.) పి. నరసింహ రావు ముఖ్య అతిథి గా విచ్చేసి విద్యార్థినులకు వివిధ రకాల సైబర్ నేరాల ను ఉదహరిస్తూ సెక్యూరిటీ అప్రమత్తత పై చాలా విలువైన సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ టి. మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ టి. సుమన్ , సబ్ ఇన్స్పెక్టర్ డి.వి.ఫణి, సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి పాల్గొని విద్యార్థినులకు రోజువారి జీవితం లో సైబర్ నేరస్థుల వల లో చిక్కుకోకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి మరియు అనుకోని సంఘటనలు సంభవిస్తే పోలీస్ అధికారులను ఎలా సంప్రదించాలి మరియు సైబర్ సెక్యూరిటీ హెల్ప్ లైన్ ఎలా వినియోగించుకోవాలి మొదలైన విషయాల పై విలువైన సమాచారం అందించారు. కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాల విద్యార్థినులు సైబర్ సెక్యూరిటీ కి సంబంధించిన జాగ్రత్తలు తాము తీసుకుంటూ సామాజిక బాధ్యత గా తమ కుటుంబ సభ్యులకు మరియు చుట్టుపక్కల ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే తమ కళాశాల కు వచ్చి విద్యార్థినులకు సైబర్ సెక్యూరిటీ అప్రమత్తత పై అమూల్యమైన అవగాహన కల్పించిన ఏసీపి పి. నరసింహ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సుహాసిని ఎన్ సి సి కేర్ టేకర్ ఆఫీసర్ డా. సువర్ణ, కళాశాల అధ్యాపక బృందం, ఎన్ సి సి క్యాడెట్స్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత



ఖానాపురం, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి) మండలంలోని బుధరావుపేట గ్రామ శివారులోని మోడల్ స్కూల్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమ అనురాగాలతో చేరదీయాలని దివ్యాంగులను చూసి అసహ్యించుకోవద్దని విద్యార్థులకు ప్రజలకు ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపల్ తెలుపుతూ, చదువుకున్న దివ్యాంగులను ఉపాధ్యాయులుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందము విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాలయపల్లి గ్రామంలో పశువుల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



రాయపర్తి డిసెంబర్ 3(వుదయం ప్రతినిధి) :మండలం తీర్మాలయపల్లి గ్రామంలో పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ భాగస్వామ్యంతో తీర్మాలయపల్లిలో నిర్వహించిన బృహత్తర ఉచిత పశువైద్య చికిత్స శిబిరం రైతులకు చేయూతగా నిలిచింది. పశుసంవర్ధక శాఖ వరంగల్, కారస్, సంస్థలు ఈ కార్యక్రమానికి కీలక సహకారం అందించాయి.ఈ శిబిరంలో మొత్తం 240 పశువులకు ప్రత్యేక వైద్య సేవలు అందించబడ్డాయి.40 ఆవులు, 75 గేదెలు, 105 మేకలు మరియు గొర్రెలు మరియు 20 కోళ్లకు శిబిరంలో చికిత్స మరియు నట్టల నివారణ మందులు , గర్భ నిర్ధారణ పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగానిర్వహించారు.అనిస్ట్రస్, రిపీట్ బ్రీడింగ్, జనన సంబంధిత సమస్యలు, గాయాలు, సంక్రామక వ్యాధుల వంటి అనేక సమస్యలకు నిపుణులు సమర్థవంతమైన సేవలు అందించారు.ఈ శిబిరంలో గేదెల్లో రిల్లా ఆపరేషన్లు నిర్వహించబడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ శస్త్రచికిత్సల ద్వారా గేదెల ఆరోగ్య సమస్యలకు తక్షణ మరియు సమర్థవంతమైన పరిష్కారం అందింది., అధిక పాల దిగుబడి కోసం రైతులు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులపై నిపుణులు విలువైన సూచనలు అందించారు.శిబిరంలో మామునూరు పశువైద్య కళాశాల నుండి మొత్తం 31 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొని, పశువైద్య సేవలలో విలువైన ప్రాక్టికల్ అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. ఎం. శ్రీనివాస్ రెడ్డి . మండల పశువు వైద్యాధికారి డాక్టర్ శృతి . సాగి రాజు. జ్యోతి. అనిల్ కుమార్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ఆఫీసర్లు. ఎస్. వంశీ కృష్ణ, .రాజశ్రీ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పశు వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# ధర్నా కు తరలిన జర్నలిస్టు నాయకులు




హనుమకొండ, (వుదయం జిల్లా ప్రతినిధి) : జర్నలిస్టుల సమస్యల సాధనకు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) ఆద్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన మహా ధర్నాకు బుధవారం హనుమకొండ జిల్లా నుండి భారీగా జర్నలిస్టులు తరలి వెళ్లారు. ఉదయం 7 గంటలకు హనుమకొండ హరిత కాకతీయ హోటల్ నుండి బయలుదేరి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల కార్యాలయంకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. హనుమకొండ జిల్లా నుండి తరలి వెళ్లిన వారిలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర హౌసింగ్,వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వేణుమాధవ్,కంకనాల సంతోష్, జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య,కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు నల్లాల బుచ్చిరెడ్డి,నార్లగిరి యాదగిరి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్,సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్ర ప్రసాద్, సాయిరాం,వలిశెట్టి సుధాకర్,కె.దుర్గా ప్రసాద్, ఎండి నయీం పాషా,శ్రీహరి రాజు, బి. విజయ్ రాజ్,యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనందొరికిన సొమ్మును అప్పగించిన విద్యార్థులు



హనుమకొండ, డిసెంబర్ 03 (వుదయం ప్రతినిధి) : హనుమకొండనగరంలోని పెగడపల్లి డబ్బాలు జంక్షన్ లో నిజాయితీకి ప్రతీకగా ఇద్దరు విద్యార్థులు నిలిచారు. ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూజిత, లిథివిక్ అనే బాలబాలికలు తాము బడికి వెళ్లే ప్రాంతములోని రహదారిపై రూ. 400 నగదును గుర్తించారు. ఆ మొత్తాన్ని ఏమాత్రం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్ గంగాధర్ కు అప్పగించారు. డబ్బు చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీగా ఉండడమే ముఖ్యమని గుర్తించిన విద్యార్థుల ధర్మాన్ని కానిస్టేబుల్ అభినందించారు. విద్యార్థులు అప్పగించిన సొమ్మును పోలీసు స్టేషన్లో జమ చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులు పూజిత, లిథివిక్ల నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు.

# ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):మహాదేవపూర్ మండల కేంద్రంలోని భావిత కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి బాల్య ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ వైకల్యం శరీరానికి కానీ మనసుకు కాదని అన్నారు. శారీర వైకల్యం కలిగిన ప్రోత్సహిస్తే అందరిలా ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని వారిలో నినైపర్ణాలను గుర్తించి మెరుగుపరచడం మన బాధ్యతగా భావించాలని అన్నారు. అనంతరం ఐ ఈ ఆర్ పి నరేష్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ వైకల్యం అభివృద్ధికి అడ్డు కాదని పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నతంగా ఎదగవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి మహేష్ తిరుపతి కళ్యాణి సుధారాణి తదితరులు పాల్గొన్నారు

# బాలునాయక్ తండ గ్రామ సర్పంచ్ గా భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్



రాయపర్తి డిసెంబర్ 3: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని బాలు నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భూక్య లక్ష్మణ్ పార్టీ నుండి విత్ డ్రా చేసుకోగా ప్రత్యర్థి నీ గ్రామస్తులంతా కలిసి గ్రామ సర్పంచ్ గా భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న భూక్య శ్రీదేవి సమ్మయ్య నాయక్ గా సేవ కార్యక్రమాలు చేపడుతుండగా గ్రామస్తులంతా ఏకమై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని విత్ డ్రా చేయించి గ్రామాభివృద్ధికి తండావాసులందరూ సర్పంచ్ శ్రీదేవి సమ్మయ్య నాయక్ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీదేవి సమ్మయ్య నాయక్ మాట్లాడుతూ తండాలో మంచినీటి సౌకర్యం రోడ్లు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ మండలంలో ఆదర్శ తండాగా నిర్మాణం చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఓటర్కి ప్రజలకి నాయకులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# పోలీస్ చెక్ పోస్ట్ ను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ మాయాదేవి



ఖానాపురం, డిసెంబర్ 3 వుదయం ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భం గా మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను ఎన్నికల అబ్జర్వర్ బాల మాయదేవి సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎన్నికల అధికారి ఆర్డీవో ఉమారాణి, మండల ఎన్నికల అసిస్టెంట్ అధికారి ఎంపీడీవో వనపర్తి అద్వైత, మండల ఎన్నికల నోడల్ ఆఫీసర్ తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎస్ఐ రఘుపతి, ఎంపీఓ సునీల్ కుమార్ తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండూరులో కాంగ్రెస్ పార్టీ కి షాక్..



రాయపర్తి డిసెంబర్ 3( వుదయం ప్రతినిధి): మండలం కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ చిర్ర. ఉపేంద్ర, ప్యాక్స్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కర్ర ప్రవీణ్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకుడు రాపోలు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి,ఉపేందర్ మండల, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీసీ చే పింగళి కళాశాలకు చెందిన అంతర్జాతీయ పరిశోధన గ్రంథావిష్కరణ



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : పింగళి కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన పరిశోధన పత్రాలను అంతర్జాతీయ పీర్–రివ్యూడు జర్నల్లో ప్రచురించిన ప్రత్యేక గ్రంథాన్ని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పింగళి ప్రభుత్వ కళాశాలను ఆయన అభినందించారు.మొదటి వాల్యూమ్ను 65 పరిశోధన పత్రాలతో సెప్టెంబర్ నెలలో ఆవిష్కరించగా, రెండవ వాల్యూమ్ను 55 పరిశోధన పత్రాలతో అంతర్జాతీయ పీర్–రివ్యూడు జర్నల్లో తాజాగా విడుదల చేసినట్లు చీఫ్ ఎడిటర్ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి తెలిపారు.వాణిజ్యం మరియు నిర్వహణ రంగాల్లో రూపురేఖలను పునర్నిర్మించడంలో కృత్రిమ మేధస్సు పోషించే పాత్రను అర్థం చేసుకోవడంలో ఈ పరిశోధన పత్రాల సంకలనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు వినియోగం వాణిజ్యం–నిర్వహణ రంగాల్లో సృష్టించే అవకాశాలు, సవాళ్లు, అలాగే విధాన పరమైన నిర్ణయాల రూపకల్పనలో దాని ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ ప్రచురణల ప్రధాన లక్ష్యమని చీఫ్ ఎడిటర్ డాక్టర్ పెండ్యాల రాజిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, IQAC కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు బుధవారం వుదయం పత్రికలో ధాన్యం కొనుగోలులో దళారులదే హవా అనే కథనం ప్రచురణ కావడంతో స్పందించిన మహాదేవపూర్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి వుదయం ప్రతినిధితో మాట్లాడుతూ మహాదేవపూర్, పలిమెల మండలాల రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలంగాణ ప్రభుత్వం వరిధాన్యంకు మద్దతు ధర సన్న రకానికి : రూ 2389/– దొడ్డు రకానికి : రూ 2369 చెల్లిస్తుందని సన్న రకం వరి ధాన్యమునకు రూ 500 బోనస్ కూడా చెల్లిస్తుందని అన్నారు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రములలో మాత్రమే ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధర పొందాలని అన్నారు ఈ ప్రాంతంలో దళారుల ఆగడాలు అరికట్టేందుకు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ చేపడతామని అన్నారు.

# గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా సేవలందించాలి



హనుమకొండ, డిసెంబరు 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించాలని హనుమకొండ డీఎంహెచ్ఓ ఏ అప్పయ్య అన్నారు.ప్రతి బుధవారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలలో గర్భిణీస్త్రీలు ,పిల్లలకు టీకాలు ఇప్పించడంతోపాటు గర్భిణీ స్త్రీలు పిల్లలకు సంబంధించి పోషకాహారం ఇతర జాగ్రత్తలు వివరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ,హనుమకొండ డాక్టర్ ఏ అప్పయ్య సూచించారు.ఈ రోజు లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎనిమిది సెంటర్లకు గాను గాంధీనగర్ అంగన్వాడి సెంటర్,గోపాలపూర్ వార్డ్ ఆఫీస్ , గణేష్ నగర్ అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తున్నటువంటివ్యాధి నిరోదక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ప్రతి సెంటర్లో వ్యాక్సినేషన్ కోసం ఉన్నటువంటివద్యూ లిస్టును, అలాగే అందులో ఎంత మందికి వ్యాక్సినేషన్ చేశారు , వారికి తెలియజేయవలసిన ఫోర్ కీ మెసేజెస్, ఏ ఈ ఎఫ్ ఐ కిట్ లను , కోల్డ్ చైన్ మెయింటైన్ చేస్తున్నారా పరిశీలించడం జరిగింది. ఈ సెంటర్లలో 26 మందికి గాను 35 జోకులు ఇవ్వడం జరిగింది. గర్భిణిగా నమోదు అయినప్పటి నుంచి వారికి అన్ని జాగ్రత్తలు వివరించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా గర్భిణీ స్త్రీలకు నమ్మకం కలిగించేలా వారికి సేవలందించడంతోపాటు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా తమకు కొత్త హబ్ కట్టర్లు మరియు వ్యర్థాల నియంత్రణ కోసం రెడ్, బ్లాక్ బ్యాగులను అందజేయాలని డి ఎం హెచ్ ఓ కు విజ్ఞప్తి చేయగా త్వరలోనే అందిచేలా చూస్తానన్నారు. గోపాల్పూర్ లో ప్రైవేట్ క్లినిక్ తనిఖీ గోపాల్పూర్ లోని మహి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైదర్ తో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రికి ఉన్నటువంటి అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. అలాగే కంట్రోల్ అథారిటీ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు మెడికల్ షాపులలో ఎంటీపి కిట్లను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మకూడదని, వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

# సర్పంచ్ అభ్యర్థిగా తెర పైకి వచ్చిన చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు.?



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 03(వుదయం జిల్లా ప్రతినిధి):చాలాకాలం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మూడో విడతలో ఎన్నికలు జరిగే విధంగా అభ్యర్థుల వద్ద నుండి అధికారులు నామినేషన్ దరఖాస్తులను బుధవారం స్వీకరించే కార్యక్రమం చేపట్టారు ఇదిలా ఉంటే మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ గా జనరల్ మహిళ రిజర్వేషన్ కావడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ జెడ్పిటిసి లు హసీనా భాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాస్, మహాదేవపూర్ సర్పంచ్ గా పోటీ చేసేందుకు గత వారం రోజుల నుండి ముమ్మరంగా ప్రచారం చేసుకుంటూ ప్రజలను కుల సంఘ నాయకులను పార్టీ పార్టీ కార్యకర్తలతో సర్పంచ్ గా పోటీ చేసేందుకు బరిలో ఉన్నానని సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రచారంలో నిమగ్నమయ్యారు ఇదిలా ఉంటే హసీనాబాను అక్బర్ ఖాన్, గుడాల అరుణ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ని ఆశిస్తూ ఉండడంతో స్థానిక ప్రజలతో పాటు పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికో అనే చర్చలు జరుగుతున్నాయి. మాజీ ఎంపిటిసి చల్ల రమణ తిరుపతి రెడ్డి పేరు తెరపైకి రావడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులు ఎవరికి వరించునో నని స్థానికంగా చర్చలు జరుగుతున్నాయి మహాదేవపూర్ సర్పంచ్ టికెట్ కోసం ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ఎవరికి వారే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండే చల్ల రమణ తిరుపతి రెడ్డి కు ఆదేశాలు రావడంతోనే తన అనుచరులు కార్యకర్తలతో చర్చించి అభిప్రాయాలు స్వీకరించి గ్రామంలో మహాదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు.

# హిందువులకు బేషరతుగా సీఎం క్షమాపణ చెప్పాలి.. బిజెపి నేత కొయ్యల ఏమాజి డిమాండ్



వుదయం, డిసెంబర్3 (బెల్లంపల్లి ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ హిందువులను హిందు దేవుళ్లను అవమానించే కార్యాచరణగా పెట్టుకొన్నట్లుందని బీజేపీ నేత కొయ్యాల ఏమాజి విమర్శించారు. హిందూ దేవుళ్ళను కించ పరుస్తూ ఎగతాళి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ హైందవ జాతికి క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం బెల్లంపల్లిలో ఆయన వ్యాఖ్యలకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. తాండూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ.. పెళ్లి కాని వారికి ఒకరు, తాగే వారికి ఒకరు, పప్పు అన్నం తినే వారికి ఒకరు ఇలా ఎంత మంది దేవతలు ఉంటారని అవమాన పరుస్తూ ఎగతాళి చేయడం తన స్థాయిని మరిచి మాట్లాడారని అన్నారు. హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విమర్శించారు. గతంలో హిందుగాల్లు బొందుగాళ్లు అని నోరు జారిన కేసిఆర్ ను ప్రజలు బొంద పెట్టారని, నీకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి, తాండూరు మండల అధ్యక్షులు భరత్ కుమార్, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, శేషగిరి, కృష్ణదేవరాయలు, జిల్లా కౌన్సిల్ శ్రవణ్ కుమార్, పుట్ట కుమార్, నర్సింగ్, సంగీత, కళావతి, సుమ, నవీన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అదనపు కలెక్టర్



పెద్దపల్లి , డిసెంబర్ -03(వుదయం ప్రతినిధి) అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. అదనపు రెవిన్యూ కలెక్టర్ డి.వేణుమాట్లాడుతూ దివ్యాంగులు మనో ధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పని చేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మానసికంగా దివ్యాంగులు అనే భావన నుంచి దూరంగా ఉండాలని, సామాన్యులతో పాటు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, ప్రపంచ అందుల క్రికెట్ కప్ పోటీలలో విజయం సాధించి భారతదేశానికి ప్రపంచ క్రికెట్ కప్ అందించారని, పారాలింపిక్ ఒలంపిక్స్ క్రీడలలో కూడా రాణిస్తున్నారని అన్నారు.దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,డి.ఎం హెచ్. ఓ. డాక్టర్ వాణిశ్రీ, అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరిండెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు, బాలింతలకు వరంగా అమ్మఒడి 102 వాహనాలు



జగిత్యాల డిసెంబర్ 03(వుదయం విలేఖరి):గర్భిణులకు, బాలింత మహిళలకు వరంగా అమ్మఒడి వాహనాలు పనిచేస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 6 వాహనాల ద్వారా సేవలు అందిస్తున్నాయి.గర్భిణులు ఇంటి నుండి ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు,చికిత్స అనంతరం వారి గమ్య స్థానాలకు చేర్చడం ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగానే జిల్లాకు 6 అమ్మఒడి వాహనాలను ప్రభుత్వం కేటాయిం చింది.ఈ వాహనాలు జిల్లాలోని మాతా శిశు ఆసుపత్రి,సహా వివిధ కమ్యూనిటీ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అనుసంధానంగా నిర్వహి స్తున్నారు. 102 ద్వారా అందించే సేవలుమహిళలు గర్భం దాల్చిన నుండి ప్రసవం అయ్యే వరకు ప్రతి నెల వారి ఇంటి నుండి దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లడం, వైద్య పరీక్షల అనంతరం వారి ఇంటి వద్ద దిగబెట్టడం,అలాగే ప్రసవం అయ్యాక తల్లి,బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చడం,పుట్టిన పిల్లలకు వివిధ నెలలలో టీకాల కోసం ఆసుపత్రి కి తీసుకెళ్లడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. 102 సేవలపై మరింత దృష్టి జిల్లా వ్యాప్తంగా అమ్మఒడి పథకం ద్వారా 102వాహనాల సేవలను గర్భిణులు, బాలింతలను సురక్షి తంగా ఇంటి వద్ద నుండి ఆసుప త్రికి తీసుకెళ్లి ఇంటి వద్ద దిగపెట్ట డం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. డా.ప్రమోద్ కుమార్ జిల్లా వైద్యాధికారిజిల్లా వ్యాప్తంగా 6 వాహనాల ద్వారా ఎంతో మంది గర్భిణులను, బాలింతలకు వారి గమ్య స్థానాలకు చేర్చడం జరిగింది. ప్రజలు అమ్మఒడి ఉచిత 102వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి. ఎన్ జనార్ధన్ 102 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి, గర్భిణులు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా అమ్మఒడి 102 ఉచిత రవాణా సేవలనుఅందిస్తున్నాయి.తద్వారా మాత శిశు మరణాల రేటును తగ్గించడం ఈ సేవ ముఖ్య ఉద్దేశం ఆశోద ఐలయ్య 102 జిల్లా మేనేజర్జగిత్యాల జిల్లాలో అమ్మఒడి వాహన సిబ్బంది ఫోన్ చేసిన వెంటనే అంబులెన్స్ వాహనం తో వచ్చి గర్భిణీలను జాగ్రత్తగా పరీక్షలకు ఆసుపత్రికి తీసుకెళ్లి సురక్షి తంగా ఇంటివద్ద వదిలి వస్తున్నారని సిబ్బంది పనితీరుపై సుముఖత వ్యక్తం చేశారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తి మృతి

ధర్మపురి డిసెంబర్ 03(వుదయం విలేకరి): రెండు ద్విచక్ర వాహనాలు ఢీ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలం లోని తిమ్మాపూర్ గ్రామ శివార్లలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామానికి చెందిన కుసనపల్లి మురళి(48) అను వ్యక్తి జగిత్యాలలో సుతారి పని చేసుకుంటూ జీవిస్తాడు. డిసెంబర్ 1 న సుతారీ మీటింగ్ నిమిత్తము రెబ్బనపల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోకి రాగానే పొలాల నుండి ఒక వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో అతివేగంగా జాగ్రత్తగా వచ్చి మురళి వాహనమైన బజాజ్ డిస్కవరీ బండికి ఢీకొన్నాడు. వెంటనే మురళిని హుటాహుటిగా చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలించారు. అక్కడనుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ డిసెంబర్ 3 న మృతి చెందాడు. మురళి భార్య కుసున పల్లి గంగ ఫిర్యాదు మేరకు ధర్మ పురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైజి మహేష్ తెలిపారు.

# ఎన్నికల భద్రతపై జిల్లా పోలీసుల సిద్ధతను పరిశీలించిన డి.ఐ.జి. చౌహాన్



గద్వాల డిసెంబర్ 3 (వు దయం ప్రతినిధి)రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షిస్తూ, జోగులాంబ జోన్ డి.ఐ.జి. ఎల్.ఎస్. చౌహాన్ బుధవారం గద్వాల్ జిల్లాను విసిట్ చేశారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులు ఇచ్చిన వివరాలను విశ్లేషించి, పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకూడదనే దృక్పథంతో స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎన్నికల సమయం ప్రజాస్వామ్యంలో అత్యంత కీలక దశ. ప్రతి ఓటరు భయపడకుండా, స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణం కల్పించడం పోలీసుల ప్రాధాన్య భాద్యత."అని చెప్పారు. జిల్లాలోని సున్నితమైన, అతి సున్నిత బూత్‌ల పరిస్థితిని అధ్యయనం చేసిన డి.ఐ.జి. ప్రత్యేక పహారా బృందాలు, రాత్రి నిఘా, ఇంటెలిజెన్స్ సేకరణపై మరింత దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు లేదా ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే కార్యకలాపాలను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా పెండింగ్ వారెంట్లు, బైండోవర్ కేసులు, దుర్మార్గుల కదలికలపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, చట్టవిరుద్ధ చర్యలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన బందోబస్తు ప్రణాళికలను డి.ఐ.జి. కి వివరించిన జిల్లా ఎస్పీ, శాంతి భద్రతలను విషయంలోను అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు.సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, అదనం ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ ఎసిబి.. ఆధ్వర్యంలో వారోత్సవాలు



మహబూబ్ నగర్, 3డిసెంబర్ (వుదయం ప్రతినిధి)ఆంటి-కరప్షన్ వీక్–2025 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.వారాంతం పాటు జరగనున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా సిద్ధం చేసిన ఆంటి-కరప్షన్ అవగాహన పోస్టర్ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలందరి మధ్య అవినీతిని నిర్మూలించేందుకు అవసరమైన అవగాహన, బాధ్యత పారదర్శకతను పెంపొందించడానికి ఇటువంటి కార్య క్రమాలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నిరంతర అవగాహన, నైతిక విలువలు, ప్రజల భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ వ్యవస్థల్లో నిజాయితీ, సమగ్రత మరింత బలపడుతుందని తెలిపారు.ఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ ఈ వారంలో అనేక కార్యక్రమాలు చేపట్టింది. అవగాహన డ్రైవ్ లు,పోస్టర్ల పంపిణీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌రీచ్ కార్యక్రమాలు, సిబ్బంది ప్రజలకు అవగాహన సెషన్లు నిర్వహించడం వంటివి ఇందులో భాగం. అవినీతి చర్యలను అరికట్టడం, ప్రజల్లో అప్రమత్తతను పెంచడం, అవినీతి రహిత పరిపాలన సమాజ ఆర్థికాభివృద్ధికి కీలకమని తెలియజేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.కలెక్టరేట్‌కు చెందిన పలువురు అధికారులు,బాలకృష్ణ, Dy.SPఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ అలాగే ACB ఇన్స్పెక్టర్లు ఎస్.ఎ. ఖాదర్ జిలాని, పి. లింగస్వామి మరియు ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



వుదయం, డిసెంబర్ 3, (బెల్లంపల్లి ప్రతినిధి)రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని బూదకుర్ద్, చాకేపల్లి గ్రామాలకు బూదకుర్ద్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అంతకు ముందు బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి



వుదయం, డిసెంబర్ 3, (బెల్లంపల్లి ప్రతినిధి)రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.

అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్వెస్టర్ ఢీకొని వ్యక్తి మృతి



లక్షెట్టిపేట, డిసెంబర్ 3 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి శివారులోని ముత్తే బుచ్చయ్య పల్లె గ్రామ సమీపం వద్ద నిన్న సాయంత్రం హార్వెస్టర్ ఢీకొని బలరావుపేట గ్రామానికి చెందిన దుర్గం మల్లేష్ (55) అనే వ్యక్తి మృతి చెందగా మధుకర్ అనే వ్యక్తికి గాయాలయ్యాయని ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు మల్లేష్ మధుకర్ ను బైక్ పై ఎక్కించుకొని కొరివి చల్మా గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా ముత్తె బుచ్చయ్య పల్లె గ్రామ సమీపంలో హార్వెస్టర్ వెనుక వైపు నుంచి బైక్ ను ఢీ కొట్టిందన్నారు. తలకు తీవ్ర గాయాలైన మల్లేష్ అక్కడికక్కడే చనిపోయాడన్నారు. మృతుని కొడుకు దుర్గం సాయికిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన హరికృష్ణ చారిట్రబుల్ ట్రస్ట్



వుదయం, డిసెంబర్3 (బెల్లంపల్లి ప్రతినిధి) మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గాడ్పుర్ గ్రామానికి కంబాల రాజేష్ గత నెలలో యాక్షడెంట్ కావడంతో చికిత్సపొందుతూ మృతి చెందారు. వీరిది నిరుపేద కుంటుంభం కావడం వల్ల బాధిత కుటుంబానికి హరికృష్ణ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ కంబాల నర్సయ్య మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి యాభై కిలోల బియ్యం అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహంకాళి త్రివేణి, లింగంపల్లి రాజేష్, కంబాల చందు, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలో గుండేటి ఐలయ్య యాదవ్



పెద్దపల్లి డిసెంబర్ 03(వుదయం ప్రతినిధి) తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు . పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గడ్డం లక్షి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల క్షేత్రం..రక్షణ ఛత్రం..



ధర్మపురి డిసెంబర్ 03(వుదయం విలేకరి):స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వాహనేలక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని సీఐ రాం నరసింహా రెడ్డి అన్నారు. 2025 పంచాయతీ ఎన్నికలలో భాగంగా ధర్మపురి మండలంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో పోలీసులపటిష్ట నిఘా ఉంటుందని, నామి నేషన్ కేంద్రాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా కొరడా వేశారని,దీనిలో భాగంగా నెరేళ్ల గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సీఐ రాం నరసింహా రెడ్డి, ఎస్సై మహేష్ సందర్శించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల నామినేషన్లలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ విభాగం పర్యవేక్షణను మరింత బలోపేతం చేసిందన్నారు. నామినేషన్ ప్రక్రియలో శాంతి భద్రతల కు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.సోషల్ మీడియా గ్రూపుల లో ఉద్రిక్తతలకుదారి తీసే,ప్రజలను రెచ్చగొట్టి,మనోభావాలను దెబ్బతినే విధమైన పోస్టులు పెట్టరాదని హెచ్చరించారు. ఎన్నికలనియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఉల్లంఘన జరిగినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా,పారద ర్శకంగా సాగేందుకు ప్రజలు, అభ్యర్థులు, కార్యకర్తలు పోలీసులకు సహకరించాలని కోరారు.




# బిజినెస్



## భారత రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు రూ. 5,780 కోట్ల రుణాన్ని ఆమోదించిన ఏడీబీ



భారత ప్రభుత్వం రూఫ్‌టాప్ సోలార్ అడాప్షన్‌ను వేగవంతం చేసేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) 650 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 5,780 కోట్లు) పాలసీ ఆధారిత రుణాన్ని ఆమోదించింది. ఈ రుణం ద్వారా 2027 నాటికి దేశంలోని కోటి ఇళ్లకు క్లీన్, సరసమైన విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడానికి వీలవుతుంది. యాక్సిలరేటింగ్ అఫర్డబుల్ అండ్ ఇన్‌క్లూజివ్ రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఫైనాన్సింగ్ ద్వారా ప్రభుత్వ ప్రధాన పథకం ప్రధాన్ మంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన (పీఎమెస్‌జీఎంబీవై)కు సహకారం అందిస్తుందని ఏడీబీ వెల్లడించింది. ఈ పథకం రూఫ్‌టాప్ సౌర వ్యవస్థలను దేశవ్యాప్తంగా విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభించారు. పరిమిత నిధులు, నియంత్రణ సవాళ్లతో సహా రూఫ్‌టాప్ సోలార్ విస్తరణకు దీర్ఘకాలంగా ఉన్న అడ్డంకులను తొలగించడం ద్వారా దేశ క్లీన్ ఎనర్జీ పరివర్తనను ఈ కార్యక్రమం వేగవంతం చేస్తుందని ఏడీబీ ఇండియా కంట్రీ డైరెక్టర్ మియో ఓకా అన్నారు. ఈ రుణ సౌకర్యం గ్రీన్ ఉద్యోగాలను సృష్టించడం, మహిళలకు సాధికారత కల్పించడం, విద్యుత్ రంగం ఆర్థిక ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తూ లక్షలాది గృహాలకు రూఫ్‌టాప్ సోలార్‌ను సరసమైన, అందుబాటులో ధరలో లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

## పీఎస్‌యూ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని పెంచే ప్రతిపాదన లేదు



ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని ప్రస్తుత 20 శాతం నుంచి 49 శాతానికి పెంచే ప్రతిపాదనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం తెలిపారు.ప్రస్తుతం ఎఫ్‌డీఐ వాటా పరిమితి పీఎస్‌బీల్లో 20 శాతం, ప్రైవేట్ రంగ బ్యాంకులలో 74 శాతంగా ఉంది. ప్రైవేట్ రంగ బ్యాంకుల విషయంలో ఎఫ్‌డీఐ 49 శాతం వరకు ఆటోమేటిక్ రూట్ ద్వారా, 49 శాతం దాటి 74 శాతం వరకు ప్రభుత్వ అనుమతితో వర్తిస్తుంది. పీఎస్‌బీలలో ఎఫ్‌డీఐ పరిమితిని 49 శాతానికి పెంచాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా లేదా అనే దానిపై రాజ్యసభలో అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానంగా, పంకజ్ చౌదరి అలాంటి ఆలోచన లేదని సమాధానం ఇచ్చారు. మరో ప్రశ్నకు సమాధానమిస్తూ, 2020 నుంచి 12 ప్రభుత్వ రంగ బ్యాంకులలో (పీఎస్‌బీ) కేంద్ర ప్రభుత్వ వాటా తగ్గలేదని అన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వ వాటాల సంఖ్య తగ్గకపోయినా, బ్యాంకులు కొత్త షేర్లను జారీ చేయడం ద్వారా మూలధనాన్ని సేకరించడం కోసం ఈ బ్యాంకుల్లోని కొన్నింటిలో కేంద్ర ప్రభుత్వ వాటాల శాతం తగ్గిందని ఆయన తెలిపారు. వ్యాపార వృద్ధికి, నియంత్రణ అవసరాలను నిర్వహించడానికి బ్యాంకులు కొత్త నిధులను సేకరిస్తాయి. ఆ మూలధన నిధులు ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తాయి, బ్యాంకుల బ్యాలెన్స్ షీట్‌నూ బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

## దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న కారు



నవంబరులోనూ కార్ల విక్రయాలు పెరిగాయి. జీఎస్టీ తగ్గింపు జోష్ సహా పండగ ఆఫర్లు కలిసొచ్చాయి. కార్ల విక్రయాల్లో ఈ నెలకు సంబంధించి.. మారుతీ సుజుకీ ఇండియా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఎగుమతులతో కలిపి నవంబర్ నెలలో ఏకంగా 2,29,021 యూనిట్లను విక్రయించడం విశేషం. అంతకుముందు ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 26 శాతం వృద్ధి కనబరిచింది. స్మాల్ కార్ పోర్ట్‌ఫోలియోలో ప్రధానంగా ఉన్న ఎస్ ప్రెస్సో, ఆల్టో కే10, సెలెరియో, వ్యాగన్– ఆర్ వంటివి 37 శాతం వృద్ధి నమోదు చేశాయి. తర్వాత టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్.. 57,436 కార్ల విక్రయాలతో రెండో స్థానంలో నిలిచింది. ఇక్కడ కూడా 22 శాతం వృద్ధి కనిపించింది. మహీంద్రా అండ్ మహీంద్రా.. 56,336 కార్ల విక్రయాలు జరిపి మూడో స్థానంలో నిలిచింది. అయితే వీటన్నింటిలో అసలు ఏ కారు ఎక్కువగా అమ్ముడుపోయిందో మీకు తెలుసా.. అసలు జనం ఎక్కువగా ఏ కారు కొంటున్నారు.. ఏ కారు కోసం చూస్తున్నారు.. ఇలాంటిది తెలుసుకోవాలని మీకు ఆసక్తిగా ఉందా..? సాధారణంగా మారుతీ సుజుకీ నుంచి ఎక్కువ మోడల్స్, వేరియంట్స్ ఉంటాయి.. దేశంలో ఎక్కువ సేల్స్ ఆ కంపెనీ నుంచే ఉన్నాయని.. బెస్ట్ సెల్లర్ అదే కంపెనీ నుంచి ఉంటుందని అనుకుంటే మీరు పొరబడ్డట్లే. అవును.. టాప్ సెల్లర్ కారు టాటా గ్రూప్‌కు చెందిన టాటా మోటార్స్ నుంచి ఉంది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్‌కు చెందిన టాటా నెక్సాన్ కాంపాక్ట్ ***.. దేశవ్యాప్తంగా నవంబర్ నెలలో అత్యధికంగా అమ్ముడుపోయిన కారుగా నిలిచింది. ఈ క్రమంలోనే మారుతీ సుజుకీ ఇండియా, హ్యుందాయ్ మోటార్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా.. ఇలా దిగ్గజ ప్రత్యర్థుల్ని తట్టుకొని ఈ ఘనత సాధించింది. ఓవరాల్‌గా ఇప్పటివరకు చూస్తే మారుతీ సుజుకీ ఆల్టో కారు అత్యధికంగా అమ్ముడుబోయింది. నవంబర్ నెలలో టాటా మోటార్స్.. ఏకంగా 22,434 యూనిట్ల టాటా నెక్సాన్ కార్లను విక్రయించింది. ఇక్కడే మరో విశేషం ఏంటంటే.. ఒక్క నెల కాదు.. వరుసగా మూడో నెలా ఇండియాలో ఇదే టాప్‌లో నిలిచింది. అక్టోబర్‌లో 22,083 యూనిట్లు.. సెప్టెంబర్ నెలలో 22,573 యూనిట్లను విక్రయించింది. ఇలా వరుసగా 3 నెలల్లో 22 వేల మార్కును దాటింది. ఈ కారు విషయానికి వస్తే.. వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల్లోనూ దేశంలో ఇదే టాప్‌లో ఉంది. 2021–22లో 1.24 లక్షల టాటా నెక్సాన్ కార్లను సేల్ చేసింది. 2022–23లో 1.72 లక్షలు, 2023–24లో 1.71 లక్షలు, 2024–25లో 1.63 లక్షల యూనిట్లను విక్రయించగా.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 1.30 లక్షల కార్లను సేల్ చేసింది. టాటా నెక్సాన్ ఆన్ రోడ్ ప్రైస్ కనీసం రూ. 9 లక్షల నుంచి (బేస్ మోడల్).. గరిష్టంగా రూ. 18 లక్షల వరకు (టాప్ మోడల్) ఉంది.

## చరిత్రలోనే తొలిసారిగా కుప్పకూలిన రూపాయి..


మంగళవారం ముగింపు 89.96తో పోలిస్తే.. ఈరోజు భారత రూపాయి విలువ అమెరికా డాలర్‌తో పోలిస్తే 90.16కి పడిపోయింది. రూపాయి తొలిసారిగా 90 స్థాయిని దాటడం మార్కెట్‌లో ఆందోళన కలిగించడమే కాకుండా.. రాబోయే నెలల్లో ఆర్థిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉందనే సంకేతాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ పతనం భారత కరెన్సీపై కొత్త ఒత్తిడిని సూచిస్తుండగా.. దిగుమతి ఖర్చులు, ఇంధన ధరలు, విదేశీ విద్య, ప్రయాణాల వంటి అనేక రంగాల్లో ప్రభావం తక్షణమే కనిపించనుంది. ఈ సంవత్సరం భారత రూపాయి అమెరికా డాలర్‌తో పోలిస్తే దాదాపు ఐదు శాతం క్షీణించింది. ఆసియాలో అత్యంత దారుణంగా మారిన కరెన్సీలలో ఒకటిగా రూపాయి నిలవడానికి ప్రధాన కారణాలు ఏంటంటే.. రికార్డు స్థాయికి పెరిగిన వాణిజ్య లోటు, విదేశీ పోర్ఫోల◌ియో పెట్టుబడుల ఉపసంహరణ, అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందం ముగియడంలో జాప్యంతో పాటుగా బలమైన అమెరికా డాలర్. భారత విదేశీ వాణిజ్యంలో దిగుమతులు, ముఖ్యంగా బంగారం, వెండి, భారీగా పెరుగుతుండగా, ఎగుమతి పనితీరు తగ్గుముఖం పట్టడం వలన వాణిజ్య లోటు 41.68 బిలియన్ డాలర్లకు విస్తరించింది. ఈ లోటును సమకూర్చడానికి మరిన్ని డాలర్లు అవసరం



కావడం =బజూవవ విలువపై మరింత ఒత్తిడిని పెంచుతోంది. విదేశీ పెట్టుబడిదారులు ఈ ఏడాది ఇప్పటివరకు భారత ఈక్విటీ మార్కెట్ల నుండి దాదాపు 17 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకోవడంతో కరెన్సీపై అదనపు భారం పడింది. రూపాయి పడిపోతుందనే అంచనాల కారణంగా ఎగుమతిదారులు తమ డాలర్ ఆదాయాలను అమ్మడానికి ఉత్సాహం చూపకపోవడం, మరోవైపు దిగుమతిదారులు అత్యవసరంగా డాలర్లను కొనుగోలు చేయడం కూడా డాలర్ డిమాండ్‌ను పెంచి రూపాయిని మరింత బలహీనపర్చింది. మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నట్టుగా.. డాలర్ ప్రవాహాలు ప్రస్తుతం చాలా మందగించిన దశలో ఉన్నాయని, ఇది కరెన్సీ స్థిరత్వాన్ని కష్టతరం చేస్తోందని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో రూపాయి విలువ ఇంకా పడిపోతుందా అనే ప్రశ్నపై ఆర్థిక వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతోంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. స్వల్పకాలంలో అయితే రూపాయి పతనం కొనసాగవచ్చు. వాణిజ్య లోటు విస్తరణ, విదేశీ పెట్టుబడి అవుట్‌ఫ్లోలు అమెరికా–భారత్ వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న అనిశ్చితి రూపాయి పతన దిశను నిర్ణయించే కీలక అంశాలు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ స్థిరీకరణ కోసం చురుకుగా జోక్యం చేసుకుంటున్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా బలపడుతున్న డాలర్ ప్రభావంతో %=దీ×% చర్యల ఫలితం పరిమితమే అయ్యే ప్రమాదం ఉంది.

## బంగారం-వెండి ధరల్లో భారీ ఉధృతి

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్ బలహీనత, భూస్థిర రాజకీయ ఒత్తిళ్లతో కలిసి ఈ ధరల పెరుగుదలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా వెండి ధర గత కొన్ని రోజులుగా అనూహ్యంగా ఎగసి, ఇప్పుడు చారిత్రాత్మక స్థాయికి చేరింది. ఇది పెట్టుబడిదారులను, నగల ప్రియులను ఆలోచనలో పడేస్తోంది. వెండి మార్కెట్‌లో అతి పెద్ద షాక్ నమోదైంది. ఒక్క కిలో సిల్వర్ ధర ఒక్క రోజులోనే రూ.5,000 పెరిగి రూ.2,01,000కు చేరింది. చాలా రోజుల తర్వాత వెండి కిలో రూ.2 లక్షల మార్కును దాటడం గమనార్హం. ఈ పెరుగుదలతో పారిశ్రామిక వినియోగం, పెట్టుబడి డిమాండ్ మరింత బలపడుతున్నట్టు కనిపిస్తోంది. బంగారం విషయంలోనూ పరిస్థితి భిన్నంగా లేదు. 24 క్యారెట్ ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ.710 పెరిగి రూ.1,30,580కు చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ బంగారం ధర రూ.650 ఎగసి



10 గ్రాముల రూ.1,19,700గా నమోదైంది. ఈ ధరలు పెళ్లిళ్ల సీజన్‌లో నగల కొనుగోళ్లను ప్రభావితం చేయబోతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ దాదాపు ఇదే ధరలు అమలవుతున్నాయి. రాష్ట్రంలోని పలుచోట్ల బంగారం–వెండి షాపుల్లో కస్టమర్ల సందడి కొనసాగుతూనే ఉన్నా, ఈ భారీ పెరుగుదలతో కొందరు వేచి చూడాలని నిర్ణయించుకుంటున్నారు. రానున్న రోజుల్లో ధరలు మరింత ఎగసాయేదా లేక స్థిరపడతాయా అన్నది మార్కెట్ నిపుణులు గమనిస్తున్న ముఖ్య అంశం.

## విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్న విరాట్ కోహ్లీ

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత దేశవాళీ క్రికెట్‌లో అడుగుపెట్టనున్నాడు. త్వరలో ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో అతను ఢిల్లీ జట్టు తరపున బరిలోకి దిగనున్నాడు. ఈ విషయాన్ని ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రోహన్ జైట్లీ ధృవీకరించారు.''విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు విరాట్ కోహ్లీ తన అంగీకారాన్ని మాకు తెలియజేశాడు'' అని రోహన్ జైట్లీ ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఈ టోర్నమెంట్ డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు జరగనుంది. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ సెంచరీతో రాణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతని రాక, దేశవాళీ టోర్నీలలో పేలవ ప్రదర్శనతో సతమతమవుతున్న ఢిల్లీ జట్టుకు పెద్ద ఊరటనివ్వనుంది.విరాట్ కోహ్లీ దశాబ్దానికి పైగా విరామం తర్వాత విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతుండటం విశేషం.చివరిసారిగా 2008–2010 మధ్య కాలంలో అతను ఈ టోర్నీలో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహించాడు. ఆ సమయంలో 13 మ్యాచ్‌లలో 68.25 సగటుతో 4 సెంచరీలు, 3 అర్ధసెంచరీలతో కలిపి 819 పరుగులు సాధించాడు.జమ్మూ కశ్మీర్, త్రిపుర వంటి జట్ల చేతిలో కూడా ఓటమి పాలైన ఢిల్లీకి కోహ్లీ అనుభవం, నాయకత్వ పటిమ ఎంతో మేలు చేయనుంది. ప్రస్తుతం కోహ్లీ టెస్టు, టీ20 ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించి, కేవలం వన్డేల్లోనే జాతీయ జట్టుకు అందుబాటులో ఉన్నాడు. అతని చేరిక ఢిల్లీ యువ ఆటగాళ్లలో స్ఫూర్తి [illegible] సన్నద్ధత అవసరం లేదని, తాను ఫిట్‌గానే ఉన్నానని కోహ్లీ ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు నిరాకరించినట్టు వార్తలు వచ్చాయి.



## ఐపీఎల్ నుంచి వైదొలగిన మ్యాక్స్‌వెల్

ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ వచ్చే ఐపీఎల్ వేలం నుంచి వైదొలిగాడు. 37 ఏళ్ల మ్యాక్స్‌వెల్ 2019లో తప్ప 2012 నుంచి ప్రతి ఐపీఎల్‌లోనూ ఆడాడు. పేరుకు స్టార్ బ్యాటరే అయినా అతడు పెద్దగా రాణించలేకపోయాడు. మ్యాక్స్‌వెల్ 141 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 24 లోపు సగటు, 155 స్ట్రైక్‌రేట్‌తో 2819 పరుగులు మాత్రమే చేశాడు. 41 వికెట్లు పడగొట్టాడు. ''ఎన్నో మరిచిపోలేని సీజన్ల అనంతరం ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో నా పేరును ఉంచకూడదని నిర్ణయించుకున్నా. ఇది చాలా పెద్ద నిర్ణయం. ఐపీఎల్ నాకెంతో ఇచ్చింది. క్రికెటర్‌గా, వ్యక్తిగా ఎదగడానికి ఉపయోగపడింది. మేటి ఆటగాళ్లతో కలిసి ఆడడం, గొప్ప ఫ్రాంచైజీలకు ప్రాతినిధ్యం వహించడం నా అదృష్టం'' అని తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో మ్యాక్స్‌వెల్ పేర్కొన్నాడు. తన నిర్ణయానికి మ్యాక్స్‌వెల్ కారణాలు చెప్పలేదు. కానీ తన వైఫల్యాల నేపథ్యంలో తనపై ఐపీఎల్ ఫ్రాంచైజీలు ఆసక్తిగా లేవని గ్రహించే మ్యాక్స్‌వెల్ ఈ నిర్ణయం తీసుకున్నాడని భావిస్తున్నారు. 13 ఐపీఎల్ సీజన్లు ఆడిన మ్యాక్స్‌వెల్.. ఒక్కసారి (2021) మాత్రమే 500 పరుగులు దాటాడు. గత రెండు (2024, 2025) సీజన్లలో కలిపి 17 మ్యాచ్‌ల్లో 100 (52, 48) పరుగులు మాత్రమే చేశాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు డుప్లెసిస్, ఇంగ్లాండ్ క్రికెటర్ మొయిన్ అలీ కూడా ఐపీఎల్‌కు దూరమైన సంగతి తెలిసిందే. వేలంలో అతడే ఆకర్షణ: ఈ నెల 16న అబుదాబిలో జరిగే ఐపీఎల్ 2026 మినీ వేలంలో 1355 మంది ఆటగాళ్లు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ.. సోమవారం ఫ్రాంచైజీలతో అధికారికంగా పంచుకోనుంది. వేలం ద్వారా గరిష్ఠంగా 77 మంది ఆటగాళ్లను ఫ్రాంచైజీలు కొనడానికి వీలుంది. ఈసారి వేలంలో భారత్ నుంచి స్టార్ ఆటగాళ్లు పెద్దగా లేరు. వేలంలో ప్రధాన ఆకర్షణ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరూన్ గ్రీనే. చేతిలో అత్యధిక డబ్బున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ (రూ.64.3 కోట్లు), చెన్నై సూపర్‌కింగ్స్ (రూ.43.4 కోట్లు) అతడి కోసం గట్టిగా పోటీపడతాయని అంచనా వేస్తున్నారు. పతిరన, లివింగ్‌స్టన్‌లకు కూడా మంచి ధర పలికే అవకాశముంది. భారత్ నుంచి వెంకటేశ్ అయ్యర్, రవి బిష్ణోయ్ మాత్రమే కనీస ధర రూ.2 కోట్లుగా ఉన్న ఆటగాళ్ల జాబితాలో ఉన్నారు. కిందటి వేలంలో రూ.23.75 కోట్లు పొందిన వెంకటేశ్ ఈసారి ఎంత పలుకుతాడన్నది ఆసక్తికరం.




## మరో మైలురాయికి చేరువలో హిట్ మ్యాన్..

[illegible] శర్మ మరో మైలురాయికి చేరువయ్యాడు. ఇవాళ సౌతాఫ్రికాతో జరగబోయే రెండో వన్డేలో మరో 41 పరుగులు చేస్తే.. 20,000 అంతర్జాతీయ రన్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో నాల్గవ ఆటగాడిగా చరిత్ర పుటల్లోకి ఎక్కనున్నాడు. తన ఇంటర్నేషనల్ కెరీర్‌లో 503 మ్యాచ్‌లు ఆడిన హిట్‌మ్యాన్ కెరీర్ మొత్తంలో 19,959 పరుగులు చేశాడు. టెస్టులలో 67 మ్యాచ్‌లు ఆడి 4,301 పరుగులు, వన్డేల్లో 11,427, టీ20ల్లో 4,231 పరుగులు చేశాడు. అందులో 50 సెంచరీలు, 110 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2025లో 12 వన్డేలు ఆడిన రోహిత్ 51 సగటుతో 561 పరుగులు చేశాడు. అందులో 2 సెంచరీలు, 3 అర్ధ శతకాలు ఉన్నాయి. కాగా, రోహిత్ ఈ మైలురాయిని ఈరోజు సౌతాఫ్రికాతో రాయ్‌పూర్ వేదికగా జరగబోయే రెండో వన్డేలోనే అందుకునే అవకాశం ఉంది. ఇప్పటికే మొదటి వన్డేలో హిట్‌మ్యాన్ 51 బంతుల్లో 57 పరుగులు చేసిన విషయం తెలిసిందే. 20 వేల ఇంటర్నేషనల్ రన్స్ క్లబ్‌లో 34,357 పరుగులతో సచిన్ టెండూల్కర్ ఫస్ట్ ప్లేస్‌లో ఉండగా.. రెండో స్థానంలో 27,808 పరుగులతో విరాట్ కోహ్లీ, 24,064 పరుగులతో మూడో స్థానంలో రాహుల్ ద్రావిడ్ ఉన్నారు.



## ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఆకస్మికంగా మృతి చెందిన స్మిత్

ఇంగ్లండ్ క్రికెట్ జట్టు మాజీ దిగ్గజ బ్యాటర్ రాబిన్ స్మిత్ కన్నుమూశాడు. ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఉన్న తన అపార్ట్‌మెంట్‌లో సోమవారం ఆయన ఆకస్మికంగా మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఫాస్ట్ బౌలింగ్‌ను అత్యంత సమర్థంగా ఎదుర్కొనే కొద్దిమంది ఇంగ్లండ్ ఆటగాళ్లలో ఒకరిగా రాబిన్ స్మిత్ కు పేరుంది. అభిమానులు అతడిని ముద్దుగా 'ది జడ్జ్' అని పిలుచుకుంటారు.దక్షిణాఫ్రికాలో జన్మించిన రాబిన్ స్మిత్, ఇంగ్లండ్ తరపున 62 టెస్టులు, 71 వన్డే మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్టుల్లో 43.67 సగటుతో 9 సెంచరీలు సహా 4,236 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 6,500కు పైగా పరుగులు సాధించాడు. 1992 ప్రపంచకప్ ఫైనల్ చేరిన ఇంగ్లండ్ జట్టులో స్మిత్ కీలక సభ్యుడు. దేశవాళీ క్రికెట్‌లో సుదీర్ఘకాలం హాంప్‌షైర్ కౌంటీకి ఆడి, 30,000కు పైగా పరుగులు సాధించాడు.రాబిన్ స్మిత్ మరణ వార్తను ఆయన కుటుంబం ఒక ప్రకటనలో ధృవీకరించింది. ఇది తమకు అత్యంత బాధాకరమైన సమయమని, తమ ప్రైవసీకి భంగం కలిగించవద్దని కోరింది. గతంలో రాబిన్ స్మిత్ మానసిక రుగ్మతలు, మద్యపానం వంటి సమస్యలతో పోరాడినప్పటికీ, వాటి ఆధారంగా మరణానికి గల కారణాలపై ఊహాగానాలు చేయవద్దని విజ్ఞప్తి చేసింది. పోస్ట్‌మార్టం తర్వాతే మరణానికి కారణం తెలుస్తుందని స్పష్టం చేసింది.స్మిత్ మృతి పట్ల ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు , హాంప్‌షైర్ కౌంటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లను చిరునవ్వుతో ఎదుర్కొన్న ధైర్యశాలి రాబిన్ స్మిత్ అని ఈసీబీ ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని పలువురు మాజీ క్రికెటర్లు సంతాపం తెలుపుతున్నారు



## సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పంజాబ్‌పై హార్దిక్ పాండ్యా మెరుపు ఇన్నింగ్స్



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం నుంచి కోలుకుని ఘనంగా పునరాగమనం చేశాడు. సుమారు మూడు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసక ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా మంగళవారం పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో బరోడా తరపున ఆడిన హార్దిక్.. కేవలం 42 బంతుల్లోనే 77 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ కారణంగా 223 పరుగుల భారీ లక్ష్యాన్ని బరోడా సునాయాసంగా ఛేదించింది. అంతకుముందు హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో ఏమంతగా ఆకట్టుకోలేకపోయాడు. 4 ఓవర్లలో 52 పరుగులిచ్చి కేవలం ఒక వికెట్ తీశాడు.ఆసియా కప్ సూపర్ ఫోర్స్ మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడినప్పుడు హార్దిక్ గాయపడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న అతను, ఆస్ట్రేలియాతో వన్డే, టీ20 సిరీస్‌లతో పాటు ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కూడా అందుబాటులో లేకుండా పోయాడు. ఇటీవల బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకున్న పాండ్యా, బోర్డు నుంచి 'రిటర్న్ టు ప్లే' క్లియరెన్స్ పొందిన తర్వాత తన సోదరుడు కృనాల్ పాండ్యా కెప్టెన్సీలోని బరోడా జట్టుతో కలిశాడు.ఇక మ్యాచ్ విషయానికొస్తే, మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో హార్దిక్ పాండ్యా 7 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగి మరో ఐదు బంతులు మిగిలి ఉండగానే జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను హార్దిక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. త్వరలో దక్షిణాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌కు భారత జట్టును ప్రకటించనున్న నేపథ్యంలో ఈ ఇన్నింగ్స్ అతని పునరాగమన అవకాశాలను మరింత బలోపేతం చేసింది.

# చక్కని ఆరోగ్యం

## చలికాలంలో ముఖంపై నిమ్మరసం అప్లై చెయ్యొచ్చా ?

నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది . ఇది కొల్లాజెన్‌ను పెంచుతుందనేది నిజమే. అయితే, ఇందులో ఆమ్లత్వం కూడా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తి కోసం మీరు నిమ్మకాయ తీసుకుంటుంటే, మీరు దానిని మీ ఆహారంలో తీసుకోవాలి. అయితే ముఖంపై నేరుగా అప్లై చేయవచ్చా.? నిమ్మకాయ చర్మానికి రాయవచ్చా?: ఈ ప్రశ్న మన మనసులో తలెత్తినా, మనం దానిని వాడుతూనే ఉంటాము. మనం అలా చేయకూడదు. కొంతమంది దీనిని చాలా సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నామని, తమకు ఏమీ జరగలేదని చెప్పవచ్చు. కానీ దాని వల్ల చర్మంపై కలిగే సమస్యలు వారికి తెలియదు. మరి కొందరు నిమ్మకాయను సగానికి కోసి దాని రసాన్ని నేరుగా ముఖంపై రుద్దుతారు. ఇది అస్సలు చేయకూడదు. దీన్ని నేరుగా అప్లై చేయడం వల్ల నీరు, పాలు లేదా మీ ఫేస్ ప్యాక్‌తో కలిపిన దానికంటే ఎక్కువ ప్రభావాలు ఉంటాయి. నిమ్మరసం లేకుండా చర్మాన్ని ఎలా కాపాడుకోవాలి?: మీ చర్మం ఆరోగ్యంగా, మెరుస్తూ ఉండాలని మీరు కోరుకుంటే, మీరు మీ చర్మ సంరక్షణ దినచర్యను క్రమబద్ధీకరించుకోవాలి. ముఖ్యంగా, మీరు చర్మ సమస్యలను నివారించాలనుకుంటే, సూర్యకాంతి, అతినీలలోహిత కిరణాల వల్ల దెబ్బతినకుండా ఉండటానికి ప్రతిరోజూ సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడం మర్చిపోకూడదు . ఇది పిగ్మెంటేషన్, డార్క్ స్పాట్స్, సన్‌బర్న్ మొదలైన వాటిని నివారిస్తుంది. నిమ్మరసానికి బదులుగా ఏమి అప్లై చేసుకోవచ్చు?: చర్మ సమస్యలకు చికిత్స చేయడానికి, చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి విటమిన్ సి అధికంగా ఉండే నిమ్మరసాన్ని ఉపయోగిస్తారు. కానీ బదులుగా, మీరు అదే ప్రయోజనాలను, మరిన్ని పొందాలనుకుంటే, విటమిన్ సి సీరం వేయడం ప్రారంభించండి. విటమిన్ సి సీరం యాంటీఆక్సిడెంట్లతో రూపొందించబడింది. నిమ్మరసం మొటిమలను తొలగిస్తుందా?: నిమ్మరసం చర్మానికి పూసుకుంటే మొటిమలు తొలగిపోతాయి. ఇది నయం అవుతుందని ప్రజలు చాలా కాలంగా నమ్ముతారు. కానీ నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్, ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్ ఉంటాయి. ఈ రెండూ నేరుగా పూసినప్పుడు చర్మానికి హానికరం.నిమ్మరసాన్ని నేరుగా పూయడం వల్ల చర్మం ఉత్పత్తి చేసే సహజ నూనె తగ్గుతుంది. ఇది తేమను తగ్గిస్తుంది. చర్మాన్ని పొడిగా చేస్తుంది. మీకు ఇప్పటికే మొటిమలు ఉంటే, అది వాటిని మరింత తీవ్రతరం చేస్తుంది. బొబ్బలు, పూతలకి కూడా కారణమవుతుంది. స్కిన్ ఎక్స్‌పెర్ట్ సలహా తీసుకోండి: మీ ముఖం మీద నిమ్మరసం రాసుకుని సమస్యను మరింత తీవ్రతరం చేయకండి. మొటిమలు వస్తూనే ఉంటాయి. చర్మంపై దురద సమస్య ఉంటుంది. పిగ్మెంటేషన్ సమస్య ఉంటే, మీరు చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించడం మంచిది. బదులుగా, నిమ్మరసం, టమోటా రసం, పెరుగు వంటి ఆమ్ల ఉత్పత్తులను మీరు మీ సొంతంగా ఇంటి నివారణలుగా అనుసరిస్తే, అది చర్మ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.



## అరటి పండును అలుసుగా చూడొద్దు..!

అరటి పండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండు తినడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉండటంతో బరువు పెరగదు. పొటాషియం అధికంగా ఉండి గుండె ఆరోగ్యానికి మంచిది. మనసు హాయిగా ఉండేలా సిరోటోనిన్ పెరుగుతుంది. కండరాలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. రోజూ అరటిపండు తినడం పూర్తిగా ఆరోగ్యానికి మంచిది. అనేక పోషకాలతో నిండిన అరటిపండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో మీకు తెలుసా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో ఒక అరటిపండు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటిపండులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అరటిపండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె సమస్యలను తగ్గిస్తుంది. అరటిపండులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. కాబట్టి దీనిని తినడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, అరటిపండులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అరటిపండులోని ఫైబర్, చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అరటిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం అనే రెండు ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.



## మెంతులు.. ఆరోగ్యానికి అద్భుతం కానీ!

మెంతులు తెలుగు ఇంటి వంటల్లో దాదాపు తప్పనిసరి పదార్థం. జీర్ణక్రియ మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం, జుట్టు ఆరోగ్యం, చర్మ సౌందర్యం – ఇలా అనేక ఆయుర్వేద గుణాలకు ప్రసిద్ధి చెందిన ఈ చిన్న గింజలు రోజువారీ ఆహారంలో భాగమే. కానీ ఇటీవలి అధ్యయనాలు, నిపుణుల హెచ్చరికలు ఈ మెంతుల వాడకం గురించి కొత్త కోణాన్ని చూపుతున్నాయి. గర్భిణీ స్త్రీలు మెంతులను అధికంగా తీసుకుంటే గర్భస్థ శిశువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మొదటి త్రైమాసంలో మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు గర్భాశయ సంకోచాలను ప్రేరేపించి అకాల గర్భస్రావం రిస్క్‌ను పెంచుతాయని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాదు, అతి తక్కువ సందర్భాలలో అరుదైన జన్యు వ్యాధి అయిన మాపుల్ సిరప్ యూరిన్ డిసీజ్ బిడ్డకు వచ్చే ప్రమాదం కూడా లేదని అనిపించదు. ఇక రొమ్ము క్యాన్సర్ ఉన్న లేదా రిస్క్‌లో ఉన్న మహిళల విషయంలో మెంతులు మరింత జాగ్రత్త అవసరం చేస్తాయి. మెంతుల్లో ఫైటోఈస్ట్రోజెన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను అనుకరిస్తాయి. ఈస్ట్రోజెన్ రిసెప్టర్ పాజిటివ్ రొమ్ము క్యాన్సర్ ఉన్నవారిలో ఈ గింజలు కణితుల పెరుగుదలను వేగవంతం చేసే అవకాశం ఉందని ఆంకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి మెంతులను 'సూపర్ ఫుడ్'గా భావించి అనుమానం లేకుండా ఎక్కువ మోతాదులో తీసుకోవడం సురక్షితం కాదు. ముఖ్యంగా గర్భిణీలు, స్తన క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, హార్మోన్ సంబంధిత సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుడి సలహా తీసుకుని, మోతాదును నిర్ణయించుకోవాలి. ఆరోగ్యం కోసం అని తీసుకున్న మందు హాని చేయకూడదు కదా!



## చలికాలం స్నానం మానేస్తే ఏం జరుగుతుంది..?



చలికాలంలో స్నానం మానేయాలా? చల్లని వాతావరణం వల్ల చాలామంది స్నానం చేయలేక పోతున్నారు. స్నానం చేయకపోతే అలర్జీలు, దుర్వాసన వస్తాయని కొందరు, అతిగా చేస్తే సహజ నూనెలు పోయి చర్మం పొడిబారుతుందని నిపుణులు చెబుతున్నారు. స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందనే వాదన జంతువులపై చేసిన పరిశోధనలే కానీ, మానవులకు వర్తించదని స్పష్టం చేశారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్యం. చలికాలం స్నానం చేయడానికి చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. చల్లటి గాలులు, శీతల వాతావరణం కారణంగా నీళ్లు ముట్టుకోవాలంటేనే వణుకు పుడుతుంది. అందుకే స్నానం చేయాలంటే చాలా మందికి భయం. వేడి నీటితో స్నానం చేసినా చలి ఎక్కువ అవుతుంది. అయితే, స్నానం చేయకపోతే ఏం జరుగుతుంది..? చెమట శరీరంపై అలాగే పేరుకుంటుంది. ఇది రానురాను అలర్జీలకు దారితీస్తుంది. శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. అందుకే తప్పనిసరిగా స్నానం చేయడమే మంచిది. అయితే, ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ స్నానం చేయడం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుందని మరికొందరు నిపుణులు చెబుతున్నారు. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుందని అంటున్నారు. అయితే.. చలికాలంలో స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుందని చెబుతూ ఓ పరిశోధన వార్త గతంలో సోషల్ మీడియాలో వైరల్ మారింది. దీని ప్రకారం శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుందని, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుందని చెబుతున్నారు. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు. మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. అయితే అతిగా స్నానం చేయడం వల్ల చర్మంలోని సూక్ష్మజీవులు దెబ్బతింటాయని సహజ రక్షణ, కానీ పూర్తిగా స్నానం చేయకపోవడం పరిశుభ్రత సమస్యలు ఇన్ఫెక్షన్లకు కారణమవుతుందని తెలిపారు.

## పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు, కాలేయం దెబ్బతింటాయా?



భారతీయ వంటకాలు, ఆయుర్వేద వైద్యంలో పసుపును ఒక ముఖ్యమైన మసాలా దినుసు. అలాగే ఔషధంగా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం ఈ సుగంధ ద్రవ్యం అనేక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పసుపులో అత్యంత శక్తివంతమైనది. ఇది రోగనిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలకు కూడా ప్రసిద్ధి చెందింది. అందుకే గాయం తర్వాత పసుపు పాలు తాగడం మంచిది. అయితే, అధికంగా తీసుకుంటే, పసుపు కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. పసుపులో ఆక్సలేట్లు ఉంటాయి. వీటిని అధిక మొత్తంలో తీసుకుంటే మూత్రంలో ఆక్సలేట్ పరిమాణం పెరుగుతుంది. ఇది కాల్షియం ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. గతంలో మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. మరొక నివేదిక ప్రకారం.. ఇతర మందులు లేదా అనారోగ్యాలతో పాటు పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను అధిక మోతాదులో తీసుకోవడం వల్ల కూడా కొంతమందిలో ఆక్సలేట్ నెఫ్రోపతి (మూత్రపిండాల నష్టం) కేసులు వస్తున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం.. సాధారణ ఆహారంలో పసుపు సాధారణంగా సురక్షితమైనదని, కొన్నిసార్లు కాలేయ వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని గుర్తించింది. అయితే ఇటీవలి సంవత్సరాలలో ప్రజలు అధిక మోతాదులో పసుపు లేదా కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం ప్రారంభించారు. తీవ్రమైన ఔషధ–ప్రేరిత కాలేయ గాయం, కాలేయ వైఫల్యం, కొన్నిసార్లు హెపాటో–మూత్రపిండ సిండ్రోమ్ 1–4 నెలల్లో గమనించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. పసుపులో పైపెరిన్ (నల్ల మిరియాలు సారం) ఉన్నప్పుడు ఈ సమస్యలు తీవ్రమవుతాయి. ఇది శోషణను గణనీయంగా పెంచుతుంది. తీవ్రమైన మూత్రపిండ/కాలేయ వ్యాధి లేకపోతే వంటలో రోజుకు సగం లేదా ఒక టీస్పూన్ పసుపు (సుమారు 2–3 గ్రా) తీసుకోవడం సాధారణంగా సురక్షితమేనంటోంది. ఇప్పటికే మూత్రపిండాల వ్యాధి, మూత్రపిండాల్లో రాళ్లు, కాలేయ వ్యాధి (కొవ్వు కాలేయం, హెపటైటిస్, మొదలైనవి), పిత్తాశయ రాళ్లు ఉన్నవారు లేదా రక్తాన్ని పలుచబరిచే మందులు, రోగనిరోధక శక్తిని తగ్గించే మందులు, టాక్రోలిమస్ మొదలైనవి తీసుకుంటున్నవారు వైద్యుడిని సంప్రదించకుండా సూచించిన మోతాదుకు మించి పసుపు తీసుకోకూడదని చెబుతోంది. పసుపు/కర్కుమిన్ సప్లిమెంట్లను తీసుకున్న తర్వాత కామెర్లు, ముదురు రంగు మూత్రం, తీవ్రమైన అలసట, కుడి పొత్తికడుపు పైభాగంలో నొప్పి లేదా ఆకస్మిక మూత్రపిండాల సమస్యలు వంటి లక్షణాలను మీరు ఎదుర్కొంటే మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తోంది.

## ఒక్కో రోజు పళ్లు తోముకోకపోతే ఇంత డేంజరా..

పళ్లు తోముకోకపోవడం కేవలం దంత సమస్యలే కాదు..ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. నోటిలోని బ్యాక్టీరియా గుండె జబ్బులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, నోటి క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణమవుతుంది. రోజుకు ఒక్కసారి పళ్లు తోముకోకపోవడం కూడా ప్రమాదకరం. మీ మొత్తం శరీర ఆరోగ్యం కోసం రోజూ రెండుసార్లు బ్రష్ చేయడం తప్పనిసరి. చలికాలంలో చల్లటి నీళ్లకు భయపడి చాలా మంది పళ్లు తోముకోవడానికి బద్ధకిస్తారు. ఒక రోజు తోముకోకపోతే ఏమవుతుందిలే అని అనుకుంటారు. కానీ ఈ చిన్న అలవాటు ప్రాణాపాయానికి కూడా దారితీసే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు, అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రకారం.. మీరు తిన్న 20 నిమిషాల్లోనే నోటిలోని బ్యాక్టీరియా చక్కెర, స్టార్చ్‌ను ఆమ్లంగా మారుస్తుంది. ఈ ఆమ్లం దంతాల బయటి పొర అయిన ఎనామిల్‌ను దెబ్బతీయడం ప్రారంభిస్తుంది. తిన్న 4–6 గంటల తర్వాత దంతాలపై ప్లేక్ అనే జిగట పొర ఏర్పడటం మొదలవుతుంది. 12 గంటల తర్వాత ఈ ప్లేక్ గట్టిపడి టార్టార్‌గా మారుతుంది. 24 గంటల తర్వాత చిగుళ్ళు ఉబ్బడం, రక్తస్రావం కావడం, నోటి నుండి దుర్వాసన రావడం ప్రారంభమవుతుంది. ఎయిమ్స్‌కి చెందిన దంతవైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీరు ఒక రోజు పళ్లు తోముకోకపోతే మీ నోటిలో ఒక మిలియన్ బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంది. పళ్లు తోముకోకుండా ఈ అలవాటును కొనసాగించడం అనేది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు, చివరికి మరణానికి కూడా దారితీయవచ్చు. మరణ ప్రమాదం పెరుగుదల: లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం.. రోజూ పళ్లు తోముకోని వ్యక్తులకు మరణ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. గుండె జబ్బుల ముప్పు: మీరు ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే మీ గుండె జబ్బుల ప్రమాదం మూడు రెట్లు పెరుగుతుంది. నోటిలోని బ్యాక్టీరియా రక్తప్రవాహంలోకి ప్రవేశించి ధమనులలో వాపును కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలకు దారితీస్తుంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు: ఇదే బ్యాక్టీరియా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, న్యుమోనియాకు కూడా కారణమవుతుంది. నోటి క్యాన్సర్: పొగాకు వాడకపోయినా, పళ్లు తోముకోని వారికి నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత క్షయం: ఒక సంవత్సరం పాటు పళ్లు తోముకోకపోతే దంతాలు పూర్తిగా కుళ్ళిపోయి, కుహరాలు, చీము, విపరీతమైన నొప్పికి దారితీస్తాయి. ఇది చిగుళ్ల వ్యాధికి కారణమై, దంతాలు వదులై ఊడిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఒక రోజు పళ్లు తోముకోకపోవడం చిన్న విషయమేమీ కాదు. మీ మొత్తం శరీర ఆరోగ్యాన్ని రక్షించడానికి రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడం తప్పనిసరి.





# సినిమా



## టెన్షన్ పెడుతున్న దృశ్యం 3 స్పీడు



ఫ్యామిలి థ్రిల్లర్ అనే కొత్త జానర్ సృష్టించిన దృశ్యం నుంచి మూడో భాగం కోసం అభిమానులు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. దర్శకుడు జీతూ జోసెఫ్ మలయాళ వెర్షన్ పూర్తి చేసే పనిలో ఉన్నారు. నిన్నటితో మోహన్ లాల్ టాకీ పార్ట్ ఫినిష్ కావడం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. ఇంత వేగంగా అవుతుందని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడీ పరిణామం ఇద్దరు హీరోల నిర్మాణ సంస్థలను, ఫ్యాన్స్ ని టెన్షన్ పెడుతోంది. హిందీలో అజయ్ దేవగన్ ఎప్పుడెప్పుడు దీన్ని తీద్దామని వెయిట్ చేస్తున్నాడు. కానీ జీతూ జోసెఫ్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వెళ్ళలేదు. దీంతో కొత్త కథని కూడా రిజర్వ్ లో పెట్టి ఉంచారట. అయితే అదే పేరుతో తీస్తే లీగల్ గా సమస్యలు వస్తాయి కాబట్టి ఏం చేయాలనే దాని మీద అజయ్ బృందం తర్జన భర్జన పడుతోందని ముంబై టాక్. ఇక వెంకటేష్ తో తీయాల్సిన తెలుగు రీమేక్ పనులు ఇంకా మొదలవ్వలేదు. మన శంకర వరప్రసాద్ గారు కోసం డిసెంబర్ దాకా డేట్లు ఇచ్చిన వెంకీ నెక్స్ట్ త్రివిక్రమ్ శ్రీనివాస్ సెట్స్ లోకి అడుగు పెట్టేస్తారు. ఇది వేసవిలో రిలీజ్ చేసేలా ప్లానింగ్ జరుగుతోంది. అప్పటి దాకా ఈయన అందుబాటులోకి రావడం అనుమానమే. దృశ్యం 3ని దీంతో సమాంతరంగా తీద్దామంటే లుక్స్ సమస్య రావొచ్చని ఆ ప్రతిపాదన పెండింగ్ పెట్టారట. సో కొంచెం ఎక్కువ టైం పట్టేలా ఉంది. ఇదంతా ఎలా ఉన్నా మోహన్ లాల్ దృశ్యం 3 ముందు రిలీజైపోవడం ఖాయం. మూవీ లవర్స్ ఉండబట్టలేక ఏదోలా దాన్ని చూసేస్తారు. ట్విస్టులు స్పాయిలర్స్ రూపంలో సోషల్ మీడియాలో వచ్చేస్తాయి. వీటిని కంట్రోల్ చేయడం అసాధ్యం. పైగా ఓటిటి డీల్ కూడా నూటా ముప్పై కోట్లకు జరిగిందని మల్లువుడ్ టాక్.

## సుధీర్‌ను నమ్మాను ఇలా చేస్తాడనుకోలేదు

సుడిగాలి సుధీర్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'గోట్'. ఇందులో దివ్య భారతి హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. జైశ్నవ్ ప్రొడక్షన్ , మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాతగా వ్యవహిరిస్తున్నారు. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, అడుకులం నరైన్, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మూవీ వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా, టీజర్ విడుదల చేయగా.. ఇక ఈ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాత చంద్రశేఖర్ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఒఒక హీరో నా రెండు మూవీస్‌లో వేలు పెట్టాడు... వాడి పని తర్వాత చెబుతాను. అతన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నా ఫస్ట్ మూవీ ఫిల్మ్ ఛాంబర్ దాకా వెళ్లింది. కానీ నేను మాత్రం వెళ్లలేదు. నా సినిమాకు రూ.1.6కోట్ల బడ్జెట్ అని చెప్పి.. రూ.4.8 అయ్యేలా చేశారు. మాకు ఈ విషయం చెప్పకుండానే హీరోయిన్‌ని ఎడిటింగ్‌లో 15 నిమిషాలు లేపేశారు. హీరోను డామినేట్ చేసేలా సలు సీన్స్ పెట్టారు. ఈ చిత్రంలో జీవిత రాజశేఖర్ కూతురు శివానీ హీరోయిన్‌గా నటించింది. ఆ తర్వాత సినిమా నుంచి డైరెక్టర్ తప్పుకున్నారు. ఇదంతా చూసిన జీవిత రాజశేఖర్ గారు ఊరుకుంటారా..?'' అని చెప్పుకొచ్చారు. కానీ ఆ హీరో పేరును మాత్రం రివీల్ చేయలేదు. అయితే అతను తెలుగు హీరోని అని తెలుస్తోంది. ప్రస్తుతం చంద్రశేఖర్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. అలాగే ఆ టాలీవుడ్ హీరో ఎవరా? అనే ఆలోచనలో పడ్డారు. కాగా.. 'గోట్' సినిమా రిలీజ్ డేట్ ఇంకా ఫిక్స్ కాలేదు. త్వరలోనే ప్రకటించనున్నట్లు టాక్. అయితే ఈ టీజర్ లాంచ్‌కు డైరెక్టర్‌తో పాటు సుడిగాలి సుధీర్ డుమ్మా కొట్టారు. ఎందుకంటే గతంలో.. డైరెక్టర్ 'గోట్' హీరోయిన్ దివ్య భారతిని చిలుక అని సంభోధించడంతో అది కాస్త వివాదాస్పద మైంది. ఇక ఈ విషయంపై హీరోయిన్ ట్వీట్ చేయడంలో అంతా చర్చకు దారితీసింది. అంత జరుగుతున్నప్పటికీ ఈ విషయంపై సుధీర్ స్పందించకపోవడం గమనార్హం. టీజర్ లాంచ్‌కి వస్తే.. మీడియా పలు ప్రశ్నలు అడుగుతుందని భావించి రాలేదు కావచ్చని నెటిజన్లు గుసుగుసలాడుకుంటున్నారు. ఇక సుధీర్ గురించి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సుధీర్ చాలా రెస్పాన్సిబుల్ పర్సన్ అనే ఈ సినిమా చేశాను. కింది నుంచి కష్టపడి పైకి వచ్చాడు. ఎప్పుడూ లేనంత బడ్జెట్ పెడుతున్నాం కాబట్టి, సినిమాకి న్యాయం చేస్తాడని హీరోగా సెలెక్ట్ చేశాం.




## యూత్‌కి బాగా కనెక్ట్ అయ్యే సినిమా

హీరో శ్రీ నందు నటిస్తున్న నూతన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ సినిమాకి బ్యాకింగ్. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందు నెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్ష్మి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్‌ని లాంచ్ చేశారు. హీరో శ్రీ నందు మాట్లాడుతూ' ఈ సినిమాకి మీలాంటి యువకుడి కథ అనే ట్యాగ్లెన్ పెట్టాం. ఈ కథ కూడా ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలాగా యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు, డైరెక్టర్ సాయి రాజేష్, అనుదీప్ ఈ సినిమా చూసి చాలా అ భిన ందించారు. సురేష్ బాబు చూసి వెంటనే సైన్ చేశారు. నిర్మాతగా నేను ప్రాఫిట్‌లో ఉన్నాను. ఈ సినిమాని తీసుకున్న సురేష్ బాబు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. ఇది టేబుల్ ప్రాఫిట్ ఫిలిం. ఇప్పుడు చాలా కాన్ఫిడెంట్‌గా చెప్తున్నా. ఈసారి విజయం మనదే. సినిమా చూడండి. ఫస్ట్ ఆఫ్ కొందరికి నచ్చుతుంది. సెకండాఫ్ అందరికీ నచ్చుతుంది. సినిమా మీకు నచ్చకపోతే ప్రెస్ మీట్ పెట్టి మరి మీకు క్షమాపణలు చెప్తాను. ఇది పొగరుగా చెప్పడం లేదు చాలా వినయంగా చెప్తున్నాను. ఒకవేళ ఫెయిల్ అయినా ఇక్కడే ఉంటా, సినిమాలు చేస్తాను. గెలిచే వరకు ప్రయత్నిస్తూనే ఉంటాను. అందరూ థియేటర్స్‌కి వచ్చి సినిమా చూడండి' అని తెలిపారు. 'ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. నందు కసితో వర్క్ చేయడం వల్లనే ఇంత అద్భుతంగా వచ్చింది' అని డైరెక్టర్ వరుణ్ రెడ్డి చెప్పారు.



## అలా చేస్తే ఫస్ట్ బిగ్గెస్ట్ మూవీగా అఖండ -2

నిర్మాతలకు సేఫ్ సైడ్ గా మారిన ఓటీటీలు గత నెలలో షాకిచ్చాయి. సినిమా హిట్, ఫ్లాప్ ఆధారంగా ఓటీటీలు సినిమాను కొనుక్కోవడం స్టార్ట్ చేశాయి. గతంలో అయితే హిట్టా , ఫట్టా అన్నది సంబంధం లేకుండా అగ్రిమెంట్ చేసుకున్న అమౌంట్ కు సినిమా కొనేవాళ్లు. కానీ.. ఇప్పుడు ఆ రూల్ మారింది. థియేటర్లలో సినిమా బాగా ఆడితేనే అగ్రిమెంట్ అమౌంట్ పై 25 శాతం అదనంగా చెల్లించనున్నాయి ఓటీటీలు. ఒకవేళ బాగా ఆడకపోతే అగ్రిమెంట్ అమౌంట్ నుంచి 25 శాతం తగ్గించనున్నాయి. అయితే ఈ కొత్త నెట్ ఫ్లిక్స్ మోడల్ ను ఫాలో కానున్న తొలి భారీ చిత్రంగా అఖండ – 2



తాండవం నిలవనుంది. రిలీజుకు రెడీ అయిన ఈ బిగ్గెస్ట్ మూవీ.. కొత్త ఓటీటీ రూల్స్ ను పాటించనుంది. కాగా.. చిన్న సినిమాలైతే 2–3 వారాలకు, కంటెంట్ ఉన్న సినిమాలు, పెద్దసినిమాలైతే గరిష్టంగా నాలుగు వారాలకు ఓటీటీల్లో రిలీజవుతున్నాయి. దీంతో థియేటర్లలో సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు. కారణం ఏంటో అందరికీ తెలుసు. సినిమాల టికెట్ల రేట్లతో పాటు వాటర్ బాటిల్, పాప్ కార్న్, ఇతర స్నాక్స్ రేట్లు భారీగా ఉండటమే. నలుగురు ఫ్యామిలీ మెంబర్స్ కలిసి సినిమా చూడాలంటే కనీసం రూ.2000 ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇక అఖండ –2 సినిమా విషయానికొస్తే.. బోయపాటి శ్రీను – బాలయ్యల క్రేజీ కాంబినేషన్లో తెరకెక్కిన సినిమ. మరో రెండ్రోజుల్లా సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ తో భారీ హైప్ క్రియేట్ అయింది. థియేటర్లలో అఖండగా బాలకృష్ణ రుద్రతాండవం కన్ఫర్మ్ అంటూ.. ఫ్యాన్స్ నెట్టింట పోస్టులు పెడుతున్నారు.


## దీపికాకు అర్చన స్ట్రాంగ్ కౌంటర్

ణె గత కొద్ది కాలంగా నిత్యం వార్తల్లో నిలుస్తోంది. చాలా రోజులు గ్యాప్ తీసుకున్న ఆమె ఇటీవల మళ్లీ ఇండస్ట్రీకి రీఎంట్రీ ఇచ్చింది. ఈక్రమంలోనే దీపికాకు పలు భారీ ప్రాజెక్టస్‌లో నటించే అవకాశం వచ్చింది. కానీ ఆమె 8 గంటల పని దినాలు ఉండాలని దర్శకనిర్మాతలకే కండిషన్స్ పెట్టడంతో సెలెక్ట్ చేసిన ప్రాజెక్టస్ నుంచి తొలగించడంతో వివాదం కాస్త మరింత ముదిరింది. ఇక 'స్పిరిట్, కల్కి వంటి సినిమాల్లో దీపికాను సెలెక్ట్ చేసి తొలగించేశారు. కేవలం 8 గంటలు మాత్రమే పని చేస్తానని చెప్పడమే దీనికి కారణం అనే ప్రచారం జరుగుతోంది. ఇక కొందరు ఆమెకు సపోర్ట్‌గా నిలుస్తుండగా.. మరికొందరు మాత్రం వ్యతిరేకంగా ఉన్నారు. తాజాగా, ప్రొడ్యూసర్ అర్చన ఓ ఇంటర్వ్యూలో భాగంగా పని గంటల ఇష్యూపై స్పందించి అసలు నిజాలు బయటపెట్టింది. ఉ9నుంచి 5 గంటల వరకు షూటింగ్ అనేది జరగని పని. ఎందుకంటే డిఫరెంట్ టైమ్స్ ఆఫ్ కాల్ షీట్స్ ఉంటాయి. కొన్ని సందర్భాల్లో సన్‌రైజ్ కాల్ షీట్ ఉంటే.. ఇంకొన్ని సార్లు సన్సెట్ కాల్ షీట్ ఉంటుంది. ఒకవేళ ఆధివారం షూటింగ్ చేశామంటే.. కాల్ షీట్స్ కాస్ట్ డబుల్ అవుతుంది. ఒక సినిమాకు సంబంధించిన ఒక టైం ఫ్రేమ్ పెట్టుకున్నప్పుడు దానిలో కచ్చితంగా ఫినిష్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అలా ఫినిష్ చేయకుంటే.. చాలా ప్రాజెక్టస్‌పై ఇంట్రెస్టులు పెరిగిపోతాయి. మేము ప్రొడక్షన్ హౌస్ పరంగా కరెక్ట్ సమయానికి శాలరీస్ ఇవ్వాలి. అలా చేయాలంటే టైమ్ పాటిస్తే సరిపోదు.. పని కూడా ముఖ్యమే. నేను నిజంగా చాలా సంతోషంగా ఉన్నాను. ఎందుకంటే ఇటీవల ఓటీటీల వలన.. అవే రిలీజ్ డేట్ కరెక్ట్‌గా పెట్టడం వల్ల షూటింగ్స్ కూడా పూర్తవుతున్నాయి. కొన్న మాత్రం విడుదల వాయిదా పడుతున్నాయి'' అని చెప్పింది. ఇక ఇందుకు సంబంధించిన వీడియో చూసిన వారంతా అర్చన చెప్పింది నిజమని అంటున్నారు. దీపికాలాగా ఉంటే.. చాలా ఇబ్బందులు వస్తాయని అంతా అభిప్రాయపడుతున్నారు.



## నా కెరీర్‌లో దీ బెస్ట్ చాన్స్ ఇది

ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే హీరో, హీరోయిన్‌గా నటించిన మూవీ 'ఆంధ్ర కింగ్‌తాలూకా'. మహేష్ బాబు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా విడుదలకు ముందే నుంచి భారీ బజ్ క్రియేట్ అయింది. నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ఆంధ్రకింగ్ తాలూకా' పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. బాక్సాఫీసు వద్ద సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఈక్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఇక ఇందులో హీరోయిన్‌గా చేసి భాగ్యశ్రీ.. తన నటనకు మంచి రెస్పాన్స్ దక్కినందుకు సంతోషంగా ఉన్నట్లు తెలిపింది. అలాగే మహాలక్ష్మి పాత్ర చేయడం గర్వంగా ఫీల్ అవుతున్నట్లు వెల్లడించింది. సక్సెస్ మీట్‌లో భాగశ్రీ ఈ సినిమా తనకు ఎంత ముఖ్యమో మాట్లాడుతూ.. ఉనిజం చెప్పాలంటే నేను ఈ సినిమాలో నటించకపోయి ఉంటే చాలా బాధపడేదాన్ని. నా కెరీర్‌లోనే నాకు దొరికిన మంచి చాన్స్ ఇది. ఇంత మంచి పాత్రను వదులుకుని ఉంటే కచ్చితంగా ఫీల్ అయ్యేదాన్ని. ఇందులో నా పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. నేను అలాంటి పాత్రలో కనిపించినందుకు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. నేను నిజజీవితంలో మహాలక్ష్మిగా లేనని రిగ్రెట్‌గా ఫీల్ అవుతున్నా. 'ఆంధ్ర కింగ్ తాలూకా' టీమ్ లేకపోతే.. నేను లేను. ఈ బ్యూటిఫుల్ స్టోరీలో నన్ను భాగం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను'' అని చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక ఆమె పాత్రపై సినీ ప్రముఖులు, ప్రశంసలు కురిపిస్తున్నారు. క్రిటిక్స్ కూడా ఆమె నటనను మెచ్చుకుంటున్నారు. హిట్స్ సొంతం చేసుకోలేకపోయినా భాగ్యశ్రీ ప్రేక్షకుల మనసులు కొల్లగొడుతోంది.



## 'మోగ్లీ' ట్రైలర్ రిలీజ్

హీరో రోషన్ కనకాల తన రెండవ చిత్రంగా 'మోగ్లీ 2025'లో నటిస్తున్నారు. సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. మంగళవారం కథానాయిక రష్మిక మందన్న ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ విలన్ పాత్రను పోషించిన బండి సరోజ్ కుమార్ పరిచయంతో ప్రారంభమవుతుంది. కథనం మోగ్లీ ప్రశాంతమైన ప్రపంచానికి మారుతుంది. అతని గర్ల్ ఫ్రెండ్, చెవిటి–మూగ డ్యాన్సర్, అడవిలో షూటింగ్ చేస్తున్న ఫిల్మ్ యూనిట్‌లో భాగం. దర్శకుడు ఆమెతో ఫ్లిర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, మోగ్లీ వార్నింగ్ ఇస్తాడు. సరోజ్ కుమార్ ఆ ప్రాంతంలో పోస్టింగ్ కావడం, ఆ అమ్మాయి పట్ల అతనికి ఉన్న ఆసక్తితో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. ఆమెను రక్షించాలని నిశ్చయించుకున్న మోగ్లీ యుద్ధానికి సిద్ధమవుతాడు. ఈనెల 12న విడుదల కానున్న ఈ చిత్రంపై ట్రైలర్ అంచనాలని భారీగా పెంచింది అని చిత్ర యూనిట్ తెలిపింది.





గ్రామపంచాయతీ

# ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**మహబూబ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

మహబూబ్ నగర్ జిల్లా లో మూడవ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది.బుధ వారం భూత్పూర్ మండలం అన్నా సాగర్ 1 క్లస్టర్,మూసాపేట మండలం జానం పేట క్లస్టర్ గ్రామ పంచాయతీ లను తనిఖీ చేసి సర్పంచ్,వార్డ్ సభ్యుల,స్థానాలకు నామినేషన్ స్వీకరణ ప్రక్రియను గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్ పరిశీలించారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్దేశ గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులను సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చుల వివరాలపై పూర్తి అవగాహన కలిపించాలన్నారు. వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జానం పేట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రం లో పోలింగ్ కు కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సబ్ ఇన్స్పెక్టర్,ఎం.పి.డి.ఓ ,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.మహమ్మదాబాద్ మండలంలో ఎం.పి.డి.ఓ కార్యాలయం లో పోలింగ్ సామగ్రి పరిశీలించి ఎన్నికల సజావుగా నిర్వహించేలా పోలింగ్ సామాగ్రి పరిశీలించి చూసుకోవాలని సూచించారు.

# చైతన్యం కోసం గద్వాల పోలీసుల ప్రత్యేక కార్యక్రమం

**గద్వాల (వు దయం ప్రతినిధి)**



సైబర్ ప్రపంచం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ప్రజల భద్రతను కాపాడే కర్తవ్యాన్ని మరింత బలపరిచే లక్ష్యంతో, రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది.
ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి సైబర్ మోసాలు, వాటిని నివారించే మార్గాలపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశించారు.ఆయన పర్యవేక్షణలో డి–4–సి సిబ్బంది నిర్వహిస్తున్న నెలవారీ "సైబర్ జాగృత్ దివాస్" లో భాగంగా బుధవారం చెనుగోనిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలోని పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
నేటి డిజిటల్ వాతావరణంలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద నష్టానికి దారితీస్తుందని వారు స్పష్టంచేశారు. ఆన్లైన్ లావాదేవీలు పెరగడం, సోషల్ మీడియా వినియోగం విస్తరించడం వంటివి సైబర్ నేరగాళ్లకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టాయని, లోన్ అప్ ఫ్రాడ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, ఫేక్ ట్రేడింగ్ మొదలగున్న రకాల మోసాలు ప్రస్తుతం జరుగుతున్నట్లు తెలిపారు. అందుకే ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండటం తప్పనిసరని అధికారులు పేర్కొన్నారు. పోలీసులు ముఖ్యంగా "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను వివరించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే మొదటి గంటలో 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేస్తే కోల్పోయిన డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ సమాచారం విద్యార్థులు, ప్రజల్లో మంచి స్పందన కలిగించింది. డిజిటల్ అరెస్ట్ పేరిట మోసం చేసే కొత్త తరహా నేరాలకు కూడా అధికారులు ప్రత్యేకంగా దృష్టి ఆకర్షించారు. పోలీసు శాఖ ఎటువంటి సందర్భంలోనూ ఆన్లైన్ లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయదని, అలాంటి విధానాలు పూర్తిగా మోసపూరితమని హెచ్చరించారు.
భయపెట్టి డబ్బు దోచుకునే ప్రయత్నాలను ప్రజలు నిర్లక్ష్యంగా తీసుకోవాలని, ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.
డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు కొనసాగనున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" ప్రచారం ద్వారా ప్రతి ఇంటికి సైబర్ భద్రత సందేశాన్ని చేరవేయడం లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. గ్రామాలు, పాఠశాలలు, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు చేపడుతున్నారు. సైబర్ నేరాలపై పోరాటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, అప్రమత్తతే ప్రధాన ఆయుధమని డి 4 సి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డి–4–సి సిబ్బంది రమేష్ చారి, గద్వాల్ టౌన్ సైబర్ వారియర్ రాజు, పాఠశాల హెడ్మాస్టర్ జి ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సురేందర్, అబ్దుల్ అయుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగు నీటి కోసం ఎగబడుతున్న విద్యార్థులు

**గద్వాల (వుదయం ప్రతినిధి)**



1గద్వాల నియోజకవర్గం కేటి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తామనీ, ప్రైవేటుకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు ప్రగల్భాలు పలకడం తప్ప. క్షేత్రస్థాయిలో అమలుకాలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు కనీసం తాగు నీటి కష్టాలు తీరలేదం లేదు. కేటిదొడ్డి మండలం నందిన్నె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగేందుకు మంచినీటి సౌకర్యం లేదు. మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు నీటి కోసం విద్యార్థులు ఎగబడే పరిస్థితి నెలకొంది. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ప్లేట్లు, చేతులు కడుక్కునే నీళ్లనే తాగుతున్నారు. అంతేకాకుండా విద్యార్థులకు అందనంతా ఎత్తులో వాటర్ కనెక్షన్లు ఉండటంతో ప్లేట్లు కడుక్కునేందుకు విద్యార్థులు ఎగబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పలువురు కోరుతున్నారు.



# నామినేషన్ల స్క్రూటీని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ (వు దయం ప్రతినిధి)**

రెండోవ దశ నామినేషన్ల స్క్రూటిని బుధవారం కోయిలకొండ మండలంలో కోయిలకొండ క్లస్టర్–5 నందు కోయిలకొండ, ఆచార్య పూర్, ఇబ్రహీం నగర్, వీరంపల్లి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటిని కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులను స్క్రూటిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.
తర్వాత నామినేషన్ల స్క్రూటిని ఆన్లైన్ పద్ధతిలో చేసే విధానాన్ని పరిశీలించారు అప్లోడింగ్ ఎలా చేస్తారు? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని పరిశీలించి అధికారులతో పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ ఎలా జరుపుతారు అని ఎక్కడ జరుపుతారని అడిగింది పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కు పక్కాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. తర్వాత పోస్టల్ బ్యాలెట్ గురించి ఆరా తీశారు.ఎన్నికల విధుల లో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని తెలిపారు



# ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి

**వెల్దండ (వు దయం ప్రతినిధి)**

మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు అన్నదానం కృష్ణయ్య చారి పాండురంగ చారి జంగా చారి రామాచారి రామకృష్ణ చారి శోభన్ బాబు పురుషోత్తం చారి జగన్ చారి శ్రీశైలం చారి రమేష్ చారి తోపాటు న్నారు

# అందరూ దేశభక్తి సేవ భావాన్ని.. పెంపొందించుకోవాలి

**కల్నల్ ప్రశాంత్ కుమార్**

**మహబూబ్‌నగర్ (వు దయం ప్రతి నిధి)**




8వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి వార్షిక శిక్షణ శిబిరం జె పి ఎన్ సి ఇ లో విజయవంతంగా ముగింపు8వ తెలంగాణ బెటాలియన్ ఎన్ సి సి ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరం ATC – X1 (అన్యూవల్ ట్రైనింగ్ క్యాంప్–XI) జె పి ఎన్ సి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు విజయవంతంగా ముగిసింది. నవంబర్ 25 నుంచి ప్రారంభమైన ఈ పది రోజుల శిబిరంలో మొత్తం 519 మంది కేడెట్లు వివిధ పాఠశాలలు, కళాశాలల నుండి పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొన్న కేడెట్లకు మ్యాప్ రీడింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, ఫీల్డ్ క్రాఫ్ట్, ఫైర్ ఫైటింగ్, ఫైరింగ్ తదితర విభాగాల్లో ప్రత్యేక శిక్షణను అందించారు. క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాక, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం లో అనేక మంది కేడెట్లు రక్తదానం చేసి సేవాభావాన్ని ప్రదర్శించారు. శిబిరాన్ని 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. సింగ్ పర్యవేక్షించారు. అలాగే హైదరాబాద్ గ్రూప్ ఎన్ సి సి కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్ శిబిరాన్ని సందర్శించి శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. కేడెట్లతో ముచ్చటించిన ఆయన దేశసేవలో NCC పాత్రను వివరించి, నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.ఈ శిబిరం ద్వారా కేడెట్లు శారీరక దృఢత్వంతో పాటు సేవాభావం, నాయకత్వ నైపుణ్యాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాలను అలవర్చుకున్నారని నిర్వాహకులు తెలిపారు.



# కలెక్టర్ సమక్షంలో జిపి ఎన్నికల పోలింగ్

**నారాయణపేట (వుదయం ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, సాధారణ పరిశీలకురాలు (ఎన్నికలు) సీతా లక్ష్మీ సమక్షంలో బుధవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 67 గ్రామ పంచాయతీల సర్పంచ్, 572వార్డుల స్థానాలకు, 572 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డీపీ ఆర్ ఓ రషీద్ పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్ప స్వామి తెప్పోత్సవం

**గద్వాల, (వు దయం ప్రతినిధి):**

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం సాయంత్రం స్వామివారి తెప్పోత్సవం కోనేరులో అంగరంగ వైభవంగా జరిగింది. వందలాదిమంది భక్తులు రాగా కోనేరులో హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని తెప్పోత్సవాన్ని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, సత్య చంద్రారెడ్డి, అర్చకులు వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.
అనంతరం శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, అనిల్, సీతారాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర రావు, రామచంద్రారెడ్డి, ఆర్యవైశ్య నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ ప్రైజ్‌మనీతో హైదరాబాద్‌లో

# 'ఏకాగ్రా ఇంటర్నేషనల్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్'

*డిసెంబర్ 20–21 తేదీల్లో ప్రారంభం*

*విజేతలకు ₹22,22,222 బహుమతి*

**హైదరాబాద్,(వుదయం ప్రతినిధి):**




తెలంగాణలో మొట్టమొదటిసారిగా రూ. 22,22,222 నగదు బహుమతులతో కూడిన అతిపెద్ద ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్‌ను ఏకాగ్రా చెస్ అకాడమీ నిర్వహిస్తోంది. డిసెంబర్ 20, 21వ తేదీల్లో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఈ రెండు రోజుల టోర్నమెంట్ జరగనుంది.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏకాగ్రా ఇంటర్‌నేషనల్ చెస్ టోర్నమెంట్ వైస్ చైర్మన్, ప్రముఖ పాత్రికేయుడు, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ – "తెలంగాణలో ఇంత పెద్ద ఓపెన్ రాపిడ్ టోర్నమెంట్ ఇదే తొలిసారి. మొత్తం రూ. 22,22,222 నగదు బహుమతులను విజేతలకు పంచుతాం" అని ప్రకటించారు.సాధారణ ఆటగాళ్లకు ఎంట్రీ ఫీజు : రూ. 5,000 ఉంటుంది. గ్రాండ్ మాస్టర్లు, ఇంటర్నేషనల్ మాస్టర్లు, మహిళా GM & WIMలకు – ఉచిత ఎంట్రీ ఏర్పాటు చేశారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ రూ. 5,000తో డిసెంబర్ 15 వరకు ఉండగా, ఆలస్య రుసుము రూ. 6,000తో – డిసెంబర్ 18 వరకు గడువు ఉంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో www.ekagrachessacademy.com లో చేసుకోవచ్చని, +91 79813 58105, +91 62646 46422, +91 78428 43999 నంబర్‌లలో సంప్రదించవచ్చని నిర్వహకులు తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రముఖ గ్రాండ్ మాస్టర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో ట్విల్ కోవు సెరిజ్ (నెదర్లాండ్స్), సావ్‌చెంకో బోరిస్ (రష్యా), పెట్రోవ్ మారియన్ (బల్గేరియా), రాయ్ చౌదరి సప్తర్షి (ఇండియా) తదితరులు ఉన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ గిరీష్ రెడ్డి మాట్లాడుతూ – "2020లో ఏకాగ్రా చెస్ అకాడమీ ప్రారంభించినప్పటి నుంచి వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చాం. 2022లో నిర్వహించిన మా ఫిడే రేటెడ్ టోర్నమెంట్‌లో 1,300కు పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. ఈసారి మరింత ఘనంగా నిర్వహిస్తున్నాం" అని తెలిపారు.గిరీష్ మాట్లాడుతూ – "ఈ టోర్నమెంట్‌లో బాగా రాణించిన విద్యార్థులను ఏకాగ్రా చెస్ స్కాలర్‌షిప్ కార్యక్రమంలో ఎంపిక చేస్తాం అని చెప్పారు.ఆర్గనైజయింగ్ కార్యదర్శి సౌమ్య జానూ మాట్లాడుతూ చెస్ ఆడటం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి బాగా పెరుగుతాయి" అని పేర్కొన్నారు.ప్రైమ్9 న్యూస్ ఛానెల్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆసక్తి కనబరుస్తోంది. తెలంగాణ చెస్ ఆటగాళ్లకు ఇది అరుదైన అవకాశమని నిర్వాహకులు తెలిపారు.



# డివైడర్‌ను ఢీకొట్టిన కారు..

*.ముగ్గురు యువకులు మృతి*

*.గాయపడిన వారిని సత్తుపల్లి*

*హాస్పిటల్ కు తరలించిన పోలీసులు.*

**సత్తుపల్లి,(వు దయం ప్రతినిధి):**

బుధవారం తెల్లవారుజామున టీజీ 04 ఏ 4744 టాటా ఆల్ట్రోజ్ కారులో వియం.బంజర్ వైపు నుండి సతుపల్లి వెళ్తు కిష్టారం గ్రామం, అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ (18సం) మార్సకట్ల శశి, (11సం) చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ (25 సం)అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు యువకులు తలారి అజయ్, ఇమ్రాన్ లకు తీవ్ర గాయాలు కావడంతో సమాచారం తెలుసుకున్న స్థానిక సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి, పోలీసులు ఘటన ప్రాంతానికి చేరుకొని క్షతగాత్రులను సత్తుపల్లి హాస్పిటల్ కు తరలించి బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు.
ప్రమాదానికి సంబంధించివిచారణ జరుపుతున్నట్టు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు.



# ఏకగ్రీవ సర్పంచి సుంకిరెడ్డి కృష్ణారెడ్డికి ఘన సన్మానం

**వెల్దండ, (వు దయం ప్రతినిధి) :**

మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేయగా ముగ్గురు అభ్యర్థులు విత్ డ్రా చేసుకోగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సుంకి రెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు గ్రామస్తులు అందరూ కృష్ణారెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాల్లో నకిలీ ఎలక్ట్రానిక్ కాటాల ముఠా అరెస్ట్

**సత్తుపల్లి ,(వుదయం ప్రతినిధి)**




పత్తి కొనుగోలు కేంద్రాల్లో నకిలీ చిప్‌లు అమర్చిన కాటాలను ఉపయోగించి రైతులను భారీగా మోసం చేస్తున్న ముఠాను సత్తుపల్లి ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు తల్లడ పోలీసులు పట్టుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ కాటాలను సరఫరా చేస్తున్న ఈ గ్యాంగ్‌పై కొంతకాలంగా పోలీసులు నిఘా పెట్టి చివరకు వీరిని అదుపులోకి తీసుకున్నారు.హైదరాబాద్ ఆధారంగా నడుస్తున్న మోసపూరిత నెట్‌వర్క్ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలకు నకిలీ కాటాలను తయారు చేసి సరఫరా చేస్తున్న ఆర్గనైజర్‌లుఓగిలి శెట్టి శంకర్ హైదరాబాద్జంపాల కోటేశ్వరరావుఅని పోలీసులు గుర్తించారు. వీరు పత్తి బరువును తప్పుడు రీడింగ్ వచ్చేలా ప్రత్యేకంగా ఫోర్జరీ చేసిన చిప్‌లు, మదర్‌బోర్డులు ఏర్పాటు చేసి రైతులను పెద్దఎత్తున మోసం చేస్తున్నట్లు విచారణలో వెల్లడైందని . దింతో ఎలక్ట్రానిక్ కాటాల పరికరాలు సీజ్ చేసిన తల్లడ పోలీసులు నిర్వహించిన రైడ్‌లో నిందితుల వద్ద నుండి మదర్ బోర్డులు పీసీబీ, నకిలీ చిప్‌లుకాటాలు పరికరాలు,ఎక్విప్మెంట్సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.మార్కెట్లోకి నకిలీ కాటాల ప్రవేశం అడ్డుగోడఈ అరెస్టులతో మార్కెట్లోకి కొత్తగా నకిలీ కాటాలు చేరే అవకాశాలు పూర్తిగా తగ్గాయని, ఇకపై రైతులను మోసం చేసే వ్యవహారాలు కట్టడి అవుతాయని అధికారులు వెల్లడించారు. కేసు నమోదు చేసి నిందితులను కోర్టుకు రిమాండ్‌కు తరలించారు



రామ్‌రెడ్డి పల్లి గ్రామంలో

# బిజెపి అభ్యర్థిగా ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక

**ఊర్కొండ న్యూస్ వుదయం ప్రతినిధి:**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రామ్ రెడ్డి పల్లి గ్రామం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగాజడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని ఊర్కొండ మండలం రామ్‌రెడ్డి పల్లి గ్రామం లోబిజెపి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నిక.బిజెపి శక్తిని, ప్రజల్లో పెరిగిన విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.
ఈ విజయంతోస్థానిక సంస్థల ఎన్నికల్లో రామ్ రెడ్డి పల్లి బిజెపి సర్పంచ్ ఆంజనేయులు అలివేల ఖాత ఓపెన్ కావడం గర్వకారణం బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ ముచ్చర్ల రెడ్డిల జనార్దన్ రెడ్డి మీడియా ద్వారా తెలిపారు.ఇది గ్రామీణ స్థాయిలో బిజెపి బలపడుతున్నదానికి నిదర్శనం.
ప్రజలఆశీర్వాదాలతో వచ్చిన ఈ విజయానికి రామ్‌రెడ్డి పల్లి గ్రామ ప్రజలకు,పార్టీ శ్రేణులకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.గ్రామాభివృద్ధేమాలక్ష్యంబిజెపియే ప్రజలవిశ్వాసం

# హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ

**హైదరాబాద్, (వు దయం ప్రతినిధి):**




సీఎస్ఈ విభాగం ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో విశిష్ట వక్తగా పాల్గొని, తన నైపుణ్యాలను ఇతరులతో పంచుకుంటున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.
భువనేశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 1–2 తేదీలలో డేటా ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ టెక్నాలజీపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఆమె విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. అందులో ఆమె ఐవోటీ, సెన్సార్ టెక్నాలజీలపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేయడమే గాక, అత్యాధునిక దృక్పథాలు, వాస్తవ ప్రపంచ వినియోగాలను పరిచయం చేసినట్టు పేర్కొన్నారు.
ఇది ఆయా ప్రతినిధుల ప్రశంసలను అందుకోవడమే గాక, విశిష్ట అతిథులు కేఐటీ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ గణపతి పాండా, బీసీయూటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఎ.రత్, ఎస్ఓఏ విశ్వవిద్యాలయ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ పి.కె.పాత్ర, ఐఎంఐటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ దేబీ ప్రసాద్ దాస్ వంటి ప్రముఖులు ఆమెను సత్కరించినట్టు తెలియజేశారు.దీనికి ముందు, ఇండోర్ లోని శ్రీ వైష్ణవి విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ సహకారంతో భారతీయ విశ్వవిద్యాలయాల సంఘం (ఏఐయూ)లోని విద్యా, పరిపాలనాభివృద్ధి కేంద్రం (ఏఏడీసీ) నిర్వహించిన అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్‌డీపీ)లో కూడా ప్రొఫెసర్ పర్వేకర్ విశిష్ట వక్తగా పాల్గొన్నట్టు తెలిపారు. పరిశోధనను సాధికారపరచడం: ప్రభావవంతమైన పరిశోధన అభివృద్ధికి సాధనాలు, సాంకేతికలు అనే ఇతివృత్తంతో ఈ ఎఫ్‌డీపీ సాగిందన్నారు. పరిశోధన నీతి, కాపీరైట్ సాధనాలు, ఉత్తమ పద్ధతులపై ప్రభావవంతమైన సెషన్ ను పర్వేకర్ నిర్వహించి, విద్యా పరిశోధనలో సమగ్రత, నాణ్యత యొక్క ప్రాముఖ్యతను వివరించినట్టు తెలియజేశారు.
విశ్వవిద్యాలయం తరపున పలు వేదికలలో ప్రొఫెసర్ పర్వేకర్ ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు పలువురు గీతం ఉన్నతాధికారులు హర్షం వెలిబుచ్చారు.



# ఏషియన్ పెయింట్స్ ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లు ప్రారంభం

*ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 28 కొత్త స్టోర్లు*

**హైదరాబాద్, (వు దయం ప్రతినిధి):**

ఇంటికి అందం మనం వేసే రంగులే, ఆ రంగులు మన అభిరుచి, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఆ అభిరుచులను మరింత దగ్గరగా అర్థం చేసుకోవడానికి, తమ కలల ఇంటిని స్పష్టంగా ఊహించుకునేందుకు ఏషియన్ పెయింట్స్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో డిజైన్ ఆధారిత ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లతో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఈ రెండు రాష్ట్రాలలో ఐదు కలర్ ఐడియాస్ షోరూమ్లు, 23 కలర్ క్యూబ్ షాప్–ఇన్–షాప్ కాన్సెప్టులతో మొత్తం 28 నూతన ఎక్స్‌పీరియన్షియల్ స్టోర్లను ప్రారంభించింది. ఇంటి అలంకరణ, పెయింటింగ్ అవసరాలన్ని ఒకేచోట అందించేందుకు ఇవి రూపొందించబడ్డాయి. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ ఎండీ, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ ఇది ఈ ప్రాంతంలో పెయింట్ & డెకర్ బ్రాండ్ ఏర్పాటు చేసిన అతి పెద్ద రిటైల్ నెట్‌వర్క్‌గా నిలుస్తోందన్నారు. వినియోగదారులకు ప్రపంచ స్థాయి డెకర్ అనుభవాలను మరింత చేరువ చేయాలన్న ఏషియన్ పెయింట్స్ లక్ష్యాన్ని మరోసారి రుజువు చేస్తోందన్నారు. ఈ విస్తరణతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో మొదటిసారిగా ఆర్గనైజ్డ్, డిజైన్ డెకర్ స్టోర్లను అందిస్తున్న బ్రాండ్‌గా నిలిచిందన్నారు. ఇంటి యజమానులు, ప్రొఫెషనల్ పెయింటర్లు ఇద్దరికీ రంగులు, టెక్స్చర్లు, వాల్‌పేపర్లు, ఉడ్ ఫినిష్‌వంటి వాటిని ప్రత్యక్షంగా చూసి ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తోందన్నారు.
ఈ స్టోర్లలో ప్రీమియం, లగ్జరీ పెయింట్ ఫినిష్‌లు, డిజైనర్ వాల్‌పేపర్లు, టెక్స్చర్డ్ వాల్స్, హై–డిమాండ్ ఉడ్ ఫినిష్‌లు అన్నీ టచ్–అండ్–ఫీల్ అనుభవంతో ప్రదర్శించనున్నామని తెలిపారు.

వుదయం
గురువారం, డిసెంబర్ 04, 2025

# ఇమ్రాన్ ఖాన్ బతికే ఉన్నారు!


పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం, ఉనికిపై నెలకొన్న తీవ్ర ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. ఇమ్రాన్‌తో రావల్పిండిలోని అదియాలా జైల్లో భేటీ అయ్యేందుకు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖాన్‌తో అనుమతి లభించింది. దీంతో ఆయన జైల్లోనే మరణించారంటూ గత కొన్ని రోజులుగా సాగుతున్న ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. గత 25 రోజులుగా ఇమ్రాన్ ఖాన్ బయటి ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఆయన జైల్లోనే మరణించి ఉండొచ్చని, ఈ వార్త బయటకు వస్తే తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతాయనే భయంతో ప్రభుత్వం ఈ విషయాన్ని దాచిపెడుతోందని సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిగింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన సోషల్ మీడియా ఖాతాల నుంచి ఈ వదంతులు మొదలయ్యాయి. ఇమ్రాన్ ఖాన్



జనాదరణకు పాక్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే ఆయన్ను ఏకాకిని చేసి, దేశం విడిచి వెళ్లేలా ఒత్తిడి తెస్తోందని ఆయన పార్టీకి చెందిన సెనేటర్ ఖుర్రం జీషాన్ ఆరోపించారు. అందుకే ఆయన ఫొటోలు గానీ, వీడియోలు గానీ విడుదల చేయడం లేదని అన్నారు. ఇంతకుముందు ఇమ్రాన్‌ను కలిసేందుకు వెళ్లిన ఆయన సోదరీమణులపై దాడి జరగడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఈ నేపథ్యంలో ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయం చేయాలని కోరుతూ ఆయన పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ (పీటీఐ) కార్యకర్తలు ఇస్లామాబాద్ హైకోర్టు వద్ద నిరసనలు చేపట్టారు. ప్రభుత్వం పెద్ద సభలపై నిషేధం విధించినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో పెరిగిన ఒత్తిడితో ప్రభుత్వం దిగివచ్చి, ఆయన సోదరిని కలిసేందుకు అనుమతి ఇచ్చింది. 72 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్.. 2022లో అవిశ్వాస తీర్మానంలో అధికారం కోల్పోయిన తర్వాత నమోదైన అవినీతి కేసుల కింద 2023 ఆగస్టు నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులన్నీ రాజకీయ ప్రేరేపితమైనవని ఆయన కొట్టిపారేస్తున్నారు.

# హమాస్ తరహాలో దాడికి ప్రయత్నం
# విచారణలో విస్తుపోయే నిజాలు

**శ్రీనగర్ :** దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై దర్యాప్తులో విస్మయానికి గురిచేసే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా, సహ- నిందితుడు ఫోన్‌లోని డ్రోన్ ఫోటోలు.. హమాస్ తరహా ఆయుధాల ఆధారాలను బయటపెట్టాయి. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాకు చెందిన జాసిర్ బిలాల్ వనీ అలియాస్ డానిష్.. తన ఫోన్‌లోని హమాస్ తరహా ఆయుధ డ్రోన్ల వాడకానికి సంబంధించిన ఆధారాలను డిలీట్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఔఎం) డానిష్ ఫోన్ నుంచి డ్రోన్ ఫోటోలను స్వాధీనం చేసుకుంది. ఈ ఫోటోలు హమాస్ వాడే డ్రోన్ల తరహాలోనే ఉన్నాయని ఎన్ఐఏ గుర్తించింది. ఈ డ్రోన్ల ద్వారా పేలుళ్లకు పాల్పడేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. డానిష్ ఫోన్ నుంచి తొలగించిన ఫోల్డర్‌లో డ్రోన్లు, రాకెట్ లాంచర్లకు సంబంధించిన అనేక ఫోటోలు, వీడియోలు ఉన్నాయని అధికారులు తెలిపారు. డ్రోన్లలో పేలుడు పదార్థాలను ఎలా అమర్చాలో తెలిపే వీడియోలు కూడా లభించాయి. వీటిని ఒక యాప్ ద్వారా తన సహచరులకు డానిష్ పంపినట్లు సమాచారం. ఈ యాప్‌లో కొన్ని విదేశీ నంబర్లు కూడా ఉన్నట్టు దర్యాప్తులో తేలింది. 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించగల అధునాతన డ్రోన్ల తయారీకి ఉగ్రవాదులు ప్రయత్నించినట్లు గుర్తించింది. హమాస్ ఉపయోగించే గ్లైడింగ్ రాకెట్ల తరహా రాకెట్లను కూడా వీరు అధ్యయనం చేసినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన



సంగతి తెలిసిందే. ఇండొవింగ్స్ సీఈఓ పరాస్ జైన్ ప్రకారం.. ఈ రాకెట్లను ఉపరితలం నుంచి లేదా చేతితోనూ ప్రయోగించవచ్చు. ఇవి గైడెడ్ మిస్సైల్స్‌కు తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రత్యామ్నాయాలు. 20 సెకన్లకు ఒకటి చొప్పున నిమిషంలో మూడు రాకెట్లను ప్రయోగించవచ్చని ఆయన తెలిపారు. హమాస్ వీటిని పెద్ద సంఖ్యలో ఉపయోగిస్తుందని, ఎందుకంటే ఇవి విస్తృత ప్రాంతాన్ని ప్రభావితం చేసి, వేగంగా నష్టాన్ని కలిగిస్తాయని ఆయన చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా ఖాజీగండ్‌కు చెందిన డానిష్ అసలు పేరు జాసిర్ బిలాల్ వనీ. ఢిల్లీ పేలుడు వెనుక చురుకుగా వ్యవహరించి, ఉగ్రవాది డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి వ్యూహరచన చేసినట్టు ఎన్ఐఏ ప్రకటించింది. డ్రోన్ల మార్పిడిలో డానిష్ నిపుణుడు. ఉగ్రదాడులకు సాంకేతిక సహాయం అందించేలా డ్రోన్లను మార్పులు చేయడం, రాకెట్లను తయారు చేయడానికి ప్రయత్నించడం వంటివి చేశాడని ఎన్ఐఏ తెలిపింది. భారీ బ్యాటరీలతో శక్తివంతమైన డ్రోన్లను తయారు చేయడానికి ప్రయత్నించాడని, కెమెరాలతో పాటు ఎక్కువ బరువున్న బాంబులను వాటి ద్వారా తీసుకెళ్లొచ్చని సమాచారం. చిన్న, ఆయుధాలు అమర్చిన డ్రోన్లను తయారు చేయడంలో అతడికి అనుభవం ఉందని తెలిసింది. డానిష్‌ను నవంబర్ 17న శ్రీనగర్‌లో ఎన్ఐఏ బృందం అరెస్టు చేసింది.

# పార్లమెంట్‌ను కుదిపేసిన సంచార్ సాథీ


**న్యూఢిల్లీ :** భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో 'సంచార్ సాథీ' యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్రం వెలువరించిన ఉత్తర్వులపై దుమారం రేగుతోంది. పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు ఈ ఉత్తర్వులపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. తప్పనసరిగా ఫోన్‌లో ఉండాలనే ఆదేశాలు రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ, వినియోగదారుల కదలికలపై నిఘా పెడుతుందని విమర్శించాయి. అయితే, అవసరం లేదనుకుంటే యాప్‌ను తొలగించుకోవచ్చని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు.' సంచార్ సాథీ ' అంశం పార్లమెంట్‌ను కుదిపేస్తోంది. భారత్‌లో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. ఇది రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత గోప్యత హక్కును ఉల్లంఘించడమేనని ఆరోపిస్తున్నాయి. దీనిపై పార్లమెంట్‌లో మంగళవారం తీవ్ర చర్చ జరిగింది. ప్రతిపక్ష ఇండియా కూటమి పార్టీలు సభా కార్యక్రమాలను అడ్డుకోవడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకుంది. ఈ అంశంపై వాయిదా తీర్మానం పెట్టిన కాంగ్రెస్.. సంచార్ సాథీపై విస్తృత చర్చ జరపాలని డిమాండ్ చేసింది. ఫోన్ యూజర్ల కదలికలు, సందేశాలు, కాల్స్‌పై నిఘా పెడుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇదొక డిస్టోపియన్ టూల్ అని దుయ్యబట్టారు. ప్రతి భారతీయుడిపైనా నిఘా పెట్టడమే కాకుండా వారి ఆర్థిక హక్కులపై దాడిగా వేణుగోపాల్




అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ అంశంపై రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి వాయిదా తీర్మానం ఇచ్చారు. ఇది దారుణమైన పరిణామని, భవిష్యత్తుల్లో నియంతతృత్వానికి దారితీస్తుందని శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేది ధ్వజమెత్తారు. ప్రజల గోప్యతను హరిస్తుందని దుయ్యబట్టారు. అలాగే, టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ కూడా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టతనిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అవసరం లేదనుకుంటే యూజర్లు సంచార్ సాథీ యాప్‌ను తొలగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 'దాన్ని యాక్టివేట్ చేయకండి (సంచార్ సాథీ). యాప్‌ను మీ ఫోన్‌లో ఉంచడం.. తొలగించడం అంతా మీ ఇష్టం. ఉదాహరణకు మీరు ఫోన్ కొన్నప్పుడు, చాలా యాప్ లు ముందే ఇన్‌స్టాల్ అయి ఉంటాయి.. గూగుల్ మ్యాప్స్ కూడా వస్తుంది.. గూగుల్ మ్యాప్స్‌ను వాడకూడదు అనుకుంటే దాన్ని తొలగించుకోవచ్చు' అని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ల నుంచి గూగుల్ మ్యాప్‌లను డిలీట్ చేయడం సాధ్యం కాదు. కానీ, దాన్ని డిసేబుల్ చేయవచ్చు. ఐఫోన్లలో మాత్రం గూగుల్ మ్యాప్స్‌ను పూర్తిగా డిలీట్ చేయొచ్చు. మంత్రి మాత్రం సంచార్ సాథీకి సంబంధించిన అపోహలను తొలగించడానికి తాను ప్రయత్నిస్తున్నానని చెప్పారు. "ఇది వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశం. ఇందులో ఏది తప్పనిసరి కాదు. ఇష్టం లేకుంటే మీరు రిజిస్టర్ చేసుకోవద్దు.. అది అలా డార్మెంట్‌గా ఉంటుంది. మీకు డిలీట్ చేయాలనిపిస్తే, డిలీట్ చేయండి. కానీ దేశంలోని ప్రతి వ్యక్తికి మోసాల నుంచి తమను రక్షించడానికి ఒక యాప్ ఉందని తెలియదు. అందుకే ఈ సమాచారాన్ని విస్తృతంగా తెలియజేయడం మా బాధ్యత' అని ఆయన కేంద్రం మార్గదర్శకాలపై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు.

## పుతిన్‌కు ఫుడ్, వాటర్, టాయ్ లెట్స్ అన్నీ రష్యా నుంచే

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన భద్రత కోసం ఏర్పాటు చేస్తున్న ఏర్పాట్లు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఆయన తాగే నీరు, తినే ఆహారం మాత్రమే కాదు.. ఉపయోగించే టాయిలెట్‌ను కూడా రష్యా నుంచే ప్రత్యేకంగా తీసుకురానుండటం ఆయన భద్రతా ప్రమాణాల తీవ్రతను తెలియజేస్తోంది. విదేశీ పర్యటనల్లో పుతిన్ భద్రతను ప్రెసిడెన్షియల్ సెక్యూరిటీ సర్వీస్ పర్యవేక్షిస్తుంది. అధ్యక్షుడి రాకకు నెల రోజుల ముందే ఒక బృందం ఆతిథ్య దేశానికి చేరుకొని, ఆయన బస చేసే హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తుంది. ఆయన వాడే సబ్బులు, షాంపూల నుంచి టూత్‌పేస్ట్ వరకు అన్నీ రష్యా నుంచే తెచ్చి హోటల్ గదిలో అమర్చుతారు. భద్రతా కారణాల దృష్ట్యా పుతిన్ మొబైల్ ఫోన్ ఉపయోగించరు. అత్యంత సురక్షితమైన కమ్యూనికేషన్ లైన్ ద్వారానే సంభాషణలు జరుపుతారు. ఇందుకోసం ఆయన గదిలోనే ప్రత్యేక టెలిఫోన్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. పుతిన్ ప్రయాణించే ఇల్యూషిన్ ఐఎల్-96-300పీయూ విమానాన్ని 'ఎగిరే క్రెమ్లిన్' అని పిలుస్తారు. ఇందులో సమావేశ గదులు, జిమ్, మెడికల్ రూమ్‌తో పాటు అణుదాడికి



ఆదేశాలు జారీ చేసే 'న్యూక్లియర్ కమాండ్ బటన్' కూడా ఉంటుంది. ఆయన విమానానికి యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా ఉంటాయి. సాంకేతిక సమస్యలు ఎదురైతే, ప్రత్యామ్నాయంగా మరో విమానాన్ని కూడా వెంట తీసుకువస్తారు. పర్యటనలో పుతిన్ ప్రయాణించే 'ఆరస్ సెనెట్' కారును కూడా రష్యా నుంచే తీసుకొస్తారు. ఈ కారు బుల్లెట్లు, గ్రెనేడ్లు, రసాయన దాడులను సైతం తట్టుకోగలదు. నాలుగు టైర్లు పంక్చర్ అయినా ఆగకుండా ప్రయాణించగలదు. ఇక ఆహారం విషయానికొస్తే, రష్యా నుంచి తెచ్చిన పదార్థాలను ప్రత్యేక చెఫ్‌లు వండుతారు. వండిన ఆహారాన్ని పుతిన్ తినే ముందు పరీక్షించడానికి ఒక మొబైల్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. బహిరంగ కార్యక్రమాల్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ ధరించే పుతిన్ చుట్టూ ఎల్లప్పుడూ నాలుగంచెల భద్రతా వలయం ఉంటుంది.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్



**ఢిల్లీ:** దేశంలో వలసవాద గుర్తులను చెరిపేసే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'లుగా మార్చిన కేంద్రం, తాజాగా ప్రధానమంత్రి కార్యాలయ (పీఎంవో) నూతన కాంప్లెక్స్‌కు కూడా కొత్త పేరును ఖరారు చేసింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న ఈ భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని నామకరణం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అనుసరించే 'ప్రజలే ప్రథమం' అనే విధానానికి, నిస్వార్థ సేవకు ప్రతీకగా ఈ పేరును ఎంపిక చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్న ఈ కాంప్లెక్స్‌లో పీఎంవోతో పాటు కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి కార్యాలయం ఉంటాయి. ప్రపంచ నేతలతో ఉన్నత స్థాయి సమావేశాల కోసం 'ఇండియా హౌస్' కూడా దీనిలో భాగంగా ఉంటుంది. గత కొద్ది రోజులుగా ఉత్తరాఖండ్, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లోని రాజ్‌భవన్ల పేర్లను 'లోక్ భవన్'గా మార్చిన విషయం తెలిసిందే. ఈ పరంపరలోనే పీఎంవోకు కూడా కొత్త పేరు పెట్టారు. గతంలో ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రధాని నివాసం ఉండే రేస్ కోర్స్ రోడ్డును 'లోక్ కల్యాణ్ మార్గ్'గా, చారిత్రక రాజ్‌పథ్‌ను 'కర్తవ్య పథ్'గా, సెంట్రల్ సెక్రటేరియట్‌ను 'కర్తవ్య భవన్'గా మార్చింది. 'రాజ్' (పాలన) స్థానంలో 'సేవ', 'కర్తవ్యం', 'లోక్' (ప్రజలు) వంటి భావనలకు ప్రాధాన్యమిస్తూ పాలనా కేంద్రాలకు కొత్త పేర్లు పెడుతున్నారు. అధికారం కాకుండా బాధ్యత, సేవకే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సందేశాన్ని ఈ మార్పుల ద్వారా స్పష్టం చేస్తున్నారు.

## ఇక హైవేలపై జర్నీ సేఫ్..!



దేశంలోని హైవే నెట్‌వర్క్‌లో ప్రయాణం సురక్షితంగా మార్చే లక్ష్యంతో కొత్త మొబైల్ ఆధారిత భద్రతా హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రిలయన్స్ జియోతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఎంవోయూ ప్రకారం.. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలు, పొగమంచు, రోడ్లపైకి పశువులు, సడెన్ డైవర్షన్స్ వంటి ప్రమాదకర ప్రాంతాల సమాచారం ఇకపై నేరుగా మొబైల్‌కు పంపనున్నారు. ఈ వ్యవస్థతో కొత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. మొత్తం వ్యవస్థ జియో ప్రస్తుత 4జీ, 5జీ టెలికాం ఫెసిలిటీపై ఆధారపడి నడుస్తుంది. ప్రయాణికులు ఎస్ఎంఎస్, వాట్సాప్, హై ప్రయారిటీ కాల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు స్వీకరిస్తారు. దాంతో ప్రయాణికులు తమ వాహనాల వేగాన్ని తగ్గించడంతో పాటు ప్రమాదకరమైన ప్రాంతాల్లో జాగ్రత్తగా నడిపేందుకు అవకాశం ఉంటుంది. ఈ సర్వీస్‌ని క్రమంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్, హైవేయాత్ర యాప్, నేషనల్ హైవే ఎమర్జెన్సీ నంబర్ 1033తో అనుసంధానిస్తారు. ఈ ఆటోమేటిక్ అలర్ట్ సిస్టమ్ తొలి దశ ఎంపిక చేసిన ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ కార్యాలయాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కానున్నది. ఈ ట్రయల్స్ ప్రమాద ప్రదేశాలను గుర్తించడంతో పాటు వారికి ఎలాంటి హెచ్చరికలు పంపాలో నిర్ణయిస్తారు. ఆ తర్వాత జాతీయ రహదారి నెట్‌వర్క్‌కు విస్తరిస్తారు. ఇప్పటికే ఉన్న అన్ని నిబంధనలు, డేటా ప్రొటెక్షన్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా ఉంటుందని హైవేస్ అథారిటీ స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఇతర టెలికాం కంపెనీలు కూడా ఈ వ్యవస్థలో చేర్చనున్నారు. ఎన్‌హెచ్ఏఐ, జియో మధ్య ఈ ఎంవోయూ జాతీయ రహదారులపై ప్రయాణాన్ని సురక్షితంగా మార్చే దిశగా కీలకమైన ముందడుగని.. ఇకపై ఎలాంటి అదనపు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేకుండానే ఆయా రోడ్లపై డ్రైవర్లు రియల్ టైమ్ ద్వారా హెచ్చరికలను అందుకోనున్నారు. దాంతో ప్రమాదాలు తగ్గుతాయని భావిస్తున్నారు.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం



**ఢిల్లీ:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది. రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.